
NEET - 2025
తెలుగురాష్ట్రాల్లో బెస్ట్ ర్యాంక్ నారాయణదే!
1 2 3 3 4 4 7 10
నారాయణ విద్యాసంస్థలు
www.narayanagroup.com

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
రాజమహేంద్రవరం
epaper.vaartha.com WWW.VAARTHA.COM
: fb.com/vaartha Digital

NEET - 2025
అన్ని కేటగిరీలలో
10 లోపు 8 ర్యాంకులు
100 లోపు 64 ర్యాంకులు
1000 లోపు 229 ర్యాంకులు
నారాయణ విద్యాసంస్థలు
www.narayanagroup.com

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

15-6-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 134 పేజీలు: 12 వెల: 8.00



# TOP RANKS IN ALL CAT.

| Rank | Name | Appl. No. |
|---|---|---|
| 112 | MUSKAN ANAND | 250411010560 |
| 114 | KVISHWAK AGARWAL | 250411487853 |
| 116 | DEEPIKA T M | 250411200081 |
| 124 | CHITTANOOR Y | 250410596732 |
| 126 | DASARI SRI SAI P | 250410051488 |
| 147 | R SREESHANTH | 250410777199 |
| 151 | SANSKAR SHARMA | 250410080886 |
| 160 | KATARIYA SAGAR | 250411435232 |
| 161 | KAVIN S E | 250411175470 |
| 163 | ADITYA CHAUDHARY | 250410011241 |
| 166 | BORELLI SUJITH | 250411043806 |
| 171 | HARSHIT GINOTRA | 250410492183 |
| 172 | YV VARAPRASAD | 250410382944 |
| 184 | KRISSHANK B A | 250410010799 |
| 190 | V R MATHURITHA | 250410175253 |
| 193 | ADITYA KUMAR | 250410601966 |
| 196 | ADITYA V PARMAR | 250410002804 |
| 196 | V SINDHUSRI | 250410079578 |
| 212 | HEET KUNDARIYA | 250410170682 |
| 212 | M MANVITHA REDDY | 250411304104 |
| 220 | Daksh Kumar | 250410263563 |
| 224 | RAAGHAVI BYALAL | 250410309285 |
| 231 | J P ABHIINAVA | 250411068998 |
| 237 | SIDHARTH JARUPLA | 250410809255 |
| 253 | POGULA SRIRAM | 250410171769 |
| 256 | HARISHRAJ D V | 250410005477 |
| 263 | K PRAJWAL SINGH | 250410356967 |
| 282 | ANVESHA | 250411045314 |
| 299 | PRISHA ARORA | 250411659433 |
| 301 | SABAVAT RAMU NAIK | 250410815256 |
| 320 | KEDARI GANESH | 250410737643 |
| 320 | NIRANJAN G H | 250410844974 |
| 320 | SHASHWAT MOHAN B | 250410836215 |
| 321 | SUPREETH S | 250410822890 |
| 323 | N YOGESH KARTHIK | 250410237224 |
| 327 | JATIN KUMAR | 250410003431 |
| 331 | Dishita | 250410587781 |
| 332 | RISHIK MADAN JAI | 250410001721 |
| 335 | PAGIDALA DEEPIKA | 250410200308 |
| 337 | MANDAVA JAI SIMHA | 250410265072 |
| 343 | M HANSIKA REDDY | 250410813599 |
| 344 | BHUMI SINHA | 250410829059 |
| 344 | DESHGAURAV YADAV | 250410266896 |
| 346 | RUCHITHA B S | 250410023361 |
| 350 | KAJAL DHAKARIYA | 250410287308 |
| 352 | VEMPATI LAKSHITA | 250410067812 |
| 353 | B PRASANDEEP | 250410172445 |
| 365 | NAVNEET V | 250410065265 |
| 367 | P ROHITHA REDDY | 250410331459 |
| 374 | TARPIT SHAH | 250410228799 |
| 377 | PUJARI HASINI | 250410476646 |
| 379 | ANKITA KABIRAJ | 250410585664 |
| 379 | D AKSHAY KEERTHAN | 250411055503 |
| 395 | MOODU PAVANI | 250410108100 |
| 401 | CHILAMKURI NITYA SRI | 250410101459 |
| 405 | ADYASHA ANURADHA J | 250410552241 |
| 412 | KOLLURU SRI LAKSHMI | 250411047476 |
| 413 | KARNIK KAKADIA | 250410225643 |
| 419 | V GURU PARDHIV | 250410069343 |
| 425 | HIMNISH BABARIYA | 250410970205 |
| 430 | TVSS AKSHAY KUMAR | 250411150530 |
| 431 | R GOVARDHAN | 250410303415 |
| 435 | YUVRAJ GHAI | 250410306777 |
| 447 | ANISH KHANDELWAL | 250410109642 |
| 458 | SANJHANA J KUMAR | 250410020136 |
| 459 | JAYASRI A S | 250410176371 |
| 480 | JEEVAN RAJ G | 250410025855 |
| 484 | MEKALA RENUKA | 250410045458 |
| 486 | J M RUTHVIK | 250411336062 |
| 502 | K TRIDAL VARDHAN | 250410485484 |
| 515 | BULA NAIMESHA | 250410789137 |
| 515 | M VENKATA SRINIVAS | 250410800960 |
| 517 | S SHANMUGHA | 250410000922 |
| 520 | M GERARD JOSEPH | 250411600772 |
| 532 | TERLI VISHWAK | 250411113497 |
| 534 | D NITHIN KUMAR | 250410177978 |
| 536 | K SRIRAM YADAV | 250410754927 |
| 546 | S VAISHNAV KUMAR | 250410089403 |
| 562 | M SESHA SAI CHARAN | 250410000481 |
| 563 | P LALIT SHRIHAS | 250410136773 |
| 585 | G SRUTHI HASINI | 250410300425 |
| 605 | KAKARALA NIKITA | 250411177058 |
| 607 | DHRUTI BHADUKIYA | 250410110196 |
| 609 | BOYAPATI DURGA Y | 250410071416 |
| 628 | MAYANK SAHU | 250410068044 |
| 632 | BATHULA MOUNIKA | 250410518647 |
| 638 | BK AKSHITHA | 250410576714 |
| 645 | VARSHITH H | 250410893266 |
| 646 | N YASHASWINI | 250411046815 |
| 646 | T NIKHILA | 250410428518 |
| 649 | DEON JINS | 250410008751 |
| 657 | BHAVANASI ESHANTH | 250410510738 |
| 666 | A NIKHIL KUMAR REDDY | 250410624079 |
| 670 | JATIN | 250410000624 |
| 684 | SHAIK MOHAMMAD A | 250410203250 |
| 687 | SHIVAM | 250411076678 |
| 692 | D HANUMANTHU NAIK | 250411103959 |
| 698 | ADITI VIPULKUMAR P | 250410054436 |

Due to space constraints, only a few achievers are shown.



Scan QR For Admissions

## NARAYANA

## N-VAIDYA-2026
NEET LONG TERM BATCH

**ADMISSIONS OPEN**

ATTRACTIVE FEE CONCESSIONS FOR MERITORIOUS STUDENTS

### Programme's Features
- Special focus on the critical concepts of Physics & Chemistry.
- Multiple Conceptual Tests for improvement in numerical solving abilities in Physics & Chemistry.
- A thorough and effective academic follow up on the specific grey areas of every student.
- Special motivational classes as per students' requirement.
- Regular analysis and error rectification.

### Merit concessions based on NEET-2025 Marks

| MARKS in NEET-2025 | % OF CONCESSIONS IN TUITION FEE | MARKS in NEET-2025 | % OF CONCESSIONS IN TUITION FEE |
|---|---|---|---|
| › 370 | 90% | 330-339 | 40% |
| 360-369 | 75% | 320-329 | 30% |
| 350-359 | 60% | 300-319 | 20% |
| 340-349 | 50% | | |

## NEET LONG TERM BATCH STARTS FROM 18th JUNE 2025

Trust Narayana to fulfil your NEET dreams, as #YourDreamsAreOurDreams

### 2024 లాంగ్ టర్మ్ కోచింగ్ లో నారాయణ ని నమ్మారు. 2025 NEET లో నారాయణ తో గెలిచారు

| STUDENT NAME | NEET-2024 MARKS | NEET-2025 MARKS | INCREASED MARKS | STUDENT NAME | NEET-2024 MARKS | NEET-2025 MARKS | INCREASED MARKS |
|---|---|---|---|---|---|---|---|
| SAFA SAIF QURAISHI | 277 | 585 | + 308 | PAVAN KATTAMANCHI | 168 | 422 | + 254 |
| KOTHA KAMALA RAO | 242 | 562 | + 320 | AKANKSHYA SWAIN | 155 | 415 | + 260 |
| P V SAI JITHENDRA NAATH | 258 | 543 | + 285 | SREEJA EDURU | 206 | 414 | + 208 |
| MOKATI SRINADH | 143 | 474 | + 331 | GANTA BHOOMIKA | 158 | 407 | + 249 |
| ABHILASH CHILUVERU | 267 | 469 | + 202 | RAM KARAN SINGH | 199 | 403 | + 204 |
| K V M SRI HARSHA | 183 | 461 | + 278 | KONDRATHI ARUNTEJ | 170 | 400 | + 230 |
| S NANDINI | 146 | 433 | + 287 | SIRISHA SANAPATHI | 133 | 399 | + 266 |
| GADDAM CHARAN TEJA | 122 | 431 | + 309 | WALTHATI PAWANKUMAR | 172 | 379 | + 207 |
| RENUKA MADIKI | 221 | 430 | + 209 | MARRI HIMABINDU | 171 | 373 | + 202 |

NARAYANA® EDUCATIONAL INSTITUTIONS

NEET LONG TERM BRANCHES: ANANTHAPUR • Khaja Nagar - Day Boys & Girls - Ph: 9912342560, 8328156819. • Vadiyampeta, Girls Hos Ph: 8179880115, 9502887777. CUDDAPAH • NGO Colony Day Boys & Girls - Ph: 8179880585, 9912341791. EAST GODAVARI - KAKINADA Santhinagar Day - Boys & Girls - Ph: 8179880688, 9866602346. GUNTUR • Guntur Day - Boys & Girls - Ph: 9912342207,8179880548. • Guntur - Hos - Boys & Girls - Ph: 9912342207, 8179880633. KURNOOL • Lakshmi Nagar - Day (Boys & Girls), Hos Girls - Ph: 7337336357, 8179880438. NELLORE • Kakupalli Boys Resi. Ph: 8179880607, 8317558265. • Haranatha Puram Day- Boys & Girls - Ph: 8179880611, 9441523160. • Dhanalakshmi Puram Girls Resi. - Ph: 9912343878, 8179881289. ONGOLE Day Boys & Girls - Ph: 8179880042, 7337336421. TIRUPATI New Balaji Colony, Boys Hos & Day - Ph: 7337337069, 7337336092. • Korla Gunta, Girls Hos & Day - Ph: 8179969006, 8179973073. VIJAYAWADA • Kanuru, Boys Hostel - Ph: 8179880552, 7799638899. • Moghalrajapuram, Day Scholars - Boys & Girls - Ph: 9912317888, 8179917389. • Kanuru Girls Hostel - Ph: 7337335699, 8179880552. VISAKHAPATNAM Day - Boys & Girls • CBM Compound - Ph: 9966234159, 8555828868, 9912340781. Hostel - Boys Paradesipalem, Ph: 8179880701, 9963905426, 9912340781. Hos - Girls- Boyapalem, Ph: 8179880713, 9963905426, 9912340781.

Disclaimer: Any inadvertent error published in this advertisement could be brought to our notice

Toll Free: 1800 102 3344 | www.narayanagroup.com

Sri Chaitanya NEET 2025లో
ఆలిండియా ఆల్ కేటగిరీల్లో 100 లోపు 57 ర్యాంకులు శ్రీచైతన్య విద్యార్థులవే

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

Sri Chaitanya
NEET-LONG TERM
VAIDYAH 2026
ADMISSIONS OPEN

epaper.vaartha.com WWW.VAARTHA.COM రాజమహేంద్రవరం : fb.com/vaartha Digital

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

15-6-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 134 పేజీలు: 12 వెల: 8.00

## NEET ను గెలవడం అనివార్యంగా మార్చే శ్రీచైతన్య శిక్షణ

ఫిజిక్స్, కెమిస్ట్రీని మేధస్సుతో ఎదుర్కొనేలా చేసే శిక్షణతో NEET 2025 లో
క్లాస్ రూమ్ కోచింగ్ ద్వారా మరో అద్భుత విజయాన్ని లిఖించిన శ్రీచైతన్య

ALL-INDIA 1 RANK
రాజస్థాన్ విద్యార్థి
CLASSROOM PROGRAMME
KAVISH
APPL.NO. 250411147966 (GEN-EWS)

ఆలిండియా టాప్ 11 లోపు 6 ర్యాంకులు

ఛండీఘడ్ విద్యార్థి ALL-INDIA 5 RANK
CLASSROOM PROGRAMME
DIVYA
APPL. NO. 250410401431 (ST)

పంజాబ్ విద్యార్థి ALL-INDIA 6 RANK
CLASSROOM PROGRAMME
MD SAMEER
APPL. NO. 250410822821 (OBC)

విజయవాడ విద్యార్థి ALL-INDIA 8 RANK
CLASSROOM PROGRAMME
B DHEERAJ KUMAR
APPL. NO. 250410546302 (ST)

హైదరాబాద్ విద్యార్థి ALL-INDIA 10 RANK
CLASSROOM PROGRAMME
MANGARI VARUN
APPL. NO. 250410102078 (OBC)

హైదరాబాద్ విద్యార్థి ALL-INDIA 11 RANK
CLASSROOM PROGRAMME
YANDRAPATI SHANMUKH
APPL. NO. 250410025239 (OBC)

తెలుగు రాష్ట్రాల నుండి
ఆలిండియా ఓపెన్ కేటగిరిలో 100లోపు
అత్యధిక ర్యాంకులు సాధించినది శ్రీచైతన్య విద్యార్థులు అయినందుకు గర్వపడుతున్నాం

## ఆలిండియా ఓపెన్ కేటగిరిలో టాప్ 100 లోపు 19 ర్యాంకులు

RANK 12 AASHI SINGH APPL. NO. 250410681718*
RANK 15 M SINGH RAJPUROHITH APPL. NO. 250410788527*
RANK 16 R SINHA CHAUDHURI APPL. NO. 250410018626*
RANK 20 RUPAYAN PAL APPL. NO. 250410013768*
RANK 33 MOHAMMAD SAMEER APPL. NO. 250410822821
RANK 35 KAVISH APPL. NO. 250411147966
RANK 37 A SHANMUKHA NISHANTH APPL. NO. 250410046613
RANK 38 TEJAS GHOTGALKAR APPL. NO. 250410005029
RANK 46 MANGARI VARUN APPL. NO. 250410102078
RANK 48 Y SHANMUKH APPL. NO. 250410025239
RANK 50 ABHINEET NAGARAJ APPL. NO. 250410397164
RANK 60 SNEHASIS DAS APPL. NO. 250410826940*
RANK 63 H VIJAYA RAJA K S APPL. NO. 250410262075
RANK 64 PODILAPU AVINASH APPL. NO. 250410036374
RANK 78 RAKESH A J APPL. NO. 250410146769*
RANK 87 RAGHAV APPL. NO. 250411402080
RANK 92 T SIVA MANIDEEP APPL. NO. 250410682794
RANK 94 SHAH TEJAS APPL. NO. 250410552620*
RANK 100 MUSKAN APPL. NO. 250410005688*

ఆలిండియా ఓపెన్ కేటగిరి 100లోపు 19 ర్యాంకులు
ఆలిండియా ఓపెన్ కేటగిరి 1000లోపు 98 ర్యాంకులు
ఆలిండియా ఆల్ కేటగిరి 100లోపు 57 ర్యాంకులు

మన విజయవాడ గాయత్రి నగర్ క్యాంపస్‌లో
NEET-2026 లో 720 కి 720 మార్కులు
సాధించడమే లక్ష్యంగా లాంగ్‌టర్మ్‌లో 330 మందికి
తెలుగురాష్ట్రాల బాలికల కొరకు స్పెషల్ బ్యాచ్

Sri Chaitanya
VAIDYAH MISSILE-720
Programme
మరిన్ని వివరాలకు: 94407 29470 / 93814 56844

Merit concessions based on NEET-2025 Marks in AP

| Marks range | Concession |
|---|---|
| >370 | 90% |
| 360 to 369 | 75% |
| 350 to 359 | 60% |
| 340 to 349 | 50% |
| 330 to 339 | 40% |
| 320 to 329 | 30% |
| 300 to 319 | 20% |

Note: above concessions are applicable upto 20th June 2025

VIJAYAWADA: GOSALA MPL SRIPRADHA BHAVAN (BOYS) RESIDENTIAL - 9177954222 / 9948024095 / 9494788892 / 9100085360, GOSALA MPL SRIPRADHA BHAVAN (GIRLS), RESIDENTIAL - 8008232244 / 8977740611 / 9398592470 | GAYATRI NAGAR LONGTERM CAMPUS, NEET VAIDYAH AC CAMPUS - 9440729470 / 9908320969 / 8977022740 / 8977022735, SARASWATHI - 9912343670, 9912342225, 9440591487, 8523814328, SARADA NILAYAM - 9912343670 / 9912342225 / 9177613515, INDRA TOWERS - 9676398777, 9849488444 | GUNTUR: NEET LONG TERM CAMPUS, DAYS/RESIDENTIAL - 9704288444 / 9177503618 / 9502875525 | VIZAG: DWARAKANAGAR - SRI PADHA BHAVAN, DAYS SCHOLAR CO-ED - 9177524187, 8106034888, BOYS RESIDENTIAL - 9177524187, 9177204863 | SRI VAIBHAVI CAMPUS (WALTAIR UPLANDS) GIRLS RESIDENTIAL - 8790563336, 9177213574, RAMAN BHAVAN & SRI PADHA BHAVAN GIRLS (BOYAPALEM) - GIRLS RESIDENTIA - 9494012024, 7989126399, 9177201369 L RAMAN BHAVAN (KURMANNAPALEM) - DAYS SCHOLAR CO-ED - 8985645131, 9848375896 | RAMAN BHAVAN (GAJUWAKA), DAYS SCHOLAR CO-ED - 9177643514, 9908953988, SOUDHAMINI SOUDHA CAMPUS (GAJUWAKA), DAYS SCHOLAR CO-ED - 9177643514, 9908953988 | TIRUPATI: VEDA VYAS BHAVAN - 1 & 3, DAYS/RESIDENTIAL - 9100091734, VEDA VYAS BHAVAN 3, RESIDENTIAL - 8978333491, MAIN CAMPUS, DAYS SCHOLAR - 0877-2252535, PDAMAVATHI SOUDHAM, RESIDENTIAL - 9100091667

శ్రీచైతన్య విద్యాసంస్థలు
Ph: 040 66 06 06 06 | www.srichaitanya.net
Scan the QR code for Registration

*T & C apply | Note: Any inadvertent error published in this advertisement could be brought to our notice | Note: The information is as per students feedback | *DLP / AITS

Sri Chaitanya ACADEMY
India's Most Trusted
Result-Oriented Coaching Center!
ADMISSIONS OPEN
NEET & IIT-JEE
1 & 2 Years Courses
GUKESH DOMMARAJU
World Chess Champion
VISAKHAPATNAM: DWARAKA NAGAR - 91774 44307, 95151 11047 | GAJUWAKA - 95152 22373, 70931 85111

Know Your Place Among Crores of Students
Want to Know Your level for National Success? Discover the Only Way to Find Out...
India's largest scholarship amount
Get UPTO 100% SCHOLARSHIP*
• NASA Trips
• Gadgets
• Cash Prizes
FOR GRADES 7-12
SCORE 2025
INDIA S LARGEST SCHOLARSHIP EXAM
For students of classes 3 to 11 (CBSE & STATE)
శ్రీచైతన్య స్కూల్ టెక్నో కరిక్యులమ్
Sri Chaitanya Educational Institutions
Infinity Learn
రిజిస్ట్రేషన్లు జరుగుచున్నవి
Exam Dates 28 సెప్టెంబర్ & 12 అక్టోబర్ 2025
Scan the QR code for Registration
SCHOOL: 040 7104 5045 | COLLEGE: 040-6606 0606 | SCORE: 1800 121 600 600 | INFINITY LEARN: www.infinitylearn.com/score

గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈసారి ఆంధ్రప్రదేశ్‌లో కూటమి పాలన కొనసాగుతోంది. ఉమ్మడిరాష్ట్రంతో పాటు విభజనతరువాత కూడా ఇప్పటివరకు ఒకే పార్టీఅధికారంలోఉండేది. ప్రస్తుతం తెలుగుదేశం, జనసేన, బిజెపిలతో ఏర్పడిన కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది. దీనితో గతంలో మాదిరిగా ఏకపక్ష నిర్ణయాలు తీసుకునేఅవకాశాలుచాలా వరకు తగ్గుముఖం పట్టాయి. మంత్రిమండలి కూర్పు నుంచి కార్పొరేషన్ ఛైర్మన్ పదవుల నియామకాల వరకు అన్నీ అంశాల్లో తూకం వేసి అందరికీ సమన్యాయం చేయాల్సి వస్తోంది. అదేవిధంగా సంక్షేమ పథకాలవిషయంలో కూడా సమతుల్యత పాటించాల్సిన పరిస్థితి ఉంది. అయితే రాజకీయాల్లో సీనియర్‌గా ఉన్న చంద్రబాబునాయుడు అన్ని పార్టీలతో, వర్గాలతో సమన్వయం చేసుకుంటూ వివాదాలు తలెత్తకుండా ముందుకు సాగుతున్నారు. ముఖ్యంగా అధికారుల బదిలీల కసరత్తు విషయంలో అనేక అంశాలు పరిగణనలోకి తీసుకోవాల్సి వస్తోంది. పార్టీలపరంగాఆలో చిస్తే తెలుగుదేశం పార్టీ కేడర్ కొంత అసంతృప్తితో ఉన్నారు. కొన్ని నియోజకవర్గాల్లోతెలుగుదేశం పార్టీ విజయం సాధించినా అక్కడ ఆ పార్టీ నేతలకు తగిన ప్రాధాన్యత ఉండటం లేదు. అదేవిధంగా జనసేన అభ్యర్థులు విజయం సాధించిన నియోజకవర్గాల్లో తెలుగుదేశంపార్టీ కేడర్‌కు,తెలుగుదేశం పార్టీ ఆధీనంలో ఉన్న నియోజకవర్గాల్లో జనసేక కేడర్‌కు న్యాయం జరగడం లేదన్న ఆరోపణలున్నాయి. కొన్ని నియోజకవర్గాల్లో ద్వితీయస్థాయినేతలుపార్టీల అధిస్టానం దృష్టికి తీసు కురావడం జరిగింది. కొన్నిసందర్భాల్లో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆనాలోచితంగా చేసిన కొన్ని ప్రకటనలు పార్టీని ఇబ్బందులకు గురిచేశాయి. ముఖ్యంగా బియ్యం అక్రమ రవాణా విషయంలో పవన్ చేసిన వ్యాఖ్యలు తెలుగుదేశం పార్టీకి ఇబ్బందిగా మారాయి. హోంశాఖ విషయంలో ఆయనచేసిన ప్రకటనలు కొంత గందరగోళానికి దారితీశాయి. చంద్రబాబు చాక చక్యంగా సమస్యలు జటిలం కాకుండా చూస్తున్నారు.

# అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్న ఆంధ్రప్రదేశ్

**ఎం. రఘునాథ**

చంద్రబాబు సారథ్యంలోనే కూటమి ప్రభుత్వం అభివృద్ధి వైపు అడుగులు వేస్తుంది. ప్రభుత్వం ఏర్పడిన ఏడాది లోనే అభివృద్ధి సంక్షేమంకు పెద్దపీట వేసింది. గత ఐదేళ్లలో జరిగిన వైసీపీ పాలనను ఎండగట్టి రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుపరిచే దిశగా కదులుతున్నారు. ఇప్పటికీ కొన్ని హామీలను ఆచరణలో పెట్టగా మిగిలిన వాటిని త్వర లోనే అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు.కేంద్ర ప్రభుత్వం సహకారంతో అభివృద్ధికి బాటలు వేస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాష్ట్రంలో అధ్వానంగా ఉన్న రహదారుల గుంతలను పూడ్చడంతో హామీలు అమలుకు శ్రీకారం చుట్టారు. సామాజిక పెన్షన్లు, ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్నా క్యాంటీన్లు పురాతరించడం, ఉచిత ఇసుక, మెగా డీఎస్సీ తాజాగా తల్లికి వందనం హామీలను అమలు చేస్తున్నారు. తల్లికి వందనం ద్వారా 67.27 లక్షల మందికి ప్రయోజనం చేకూరింది. గతంలో ఇసుక కోసం ఎన్నో ఇబ్బందులు పడ్డ ప్రజలకు ఉచిత ఇసుక ద్వారా ఎంతో ఉపశమనంలభించింది. వచ్చే ఆగస్టు నుంచి మహిళలకు ఉచిత బస్సు కూడా అమలు చేయనున్నారు. అడ్డంకులను అధిగమిస్తూనే హామీలు అమలు దిశగా కదులుతున్నారు. అమరావతి పోలవరం ప్రాజెక్టులను పట్టాలు ఎక్కించారు. రాయలసీమలో ఉద్యాన పంటలలో కోస్తాలో ఆక్వాకల్చర్ ఆయిల్ ఫార్మ్స్ అభివృద్ధి చేయడంతో పాటు అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటుచేయనున్నారు. అలాగే కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. జిందాల్ కంపెనీ వారు స్టీల్ ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టమన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే కరువు ప్రాంతమైన రాయలసీమలో యువతకు వేలాది ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ఈ ఏడాదిలో 9.5లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులకు ఒప్పందం కుదుర్చుకుంది. వీటి ద్వారాదాదాపు 500000 కోట్లు విలువైన పనులకు శ్రీకారం చుట్టారు. వీటి ద్వారా దాదాపు 5 లక్షల మందికి ఉద్యోగాలురాబోతున్నాయి. ఇప్పటివరకు కుదిరిన అన్ని ప్రాజెక్టులు పూర్తి అయితే 8.50 లక్షలు మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయి. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 470 రకాల సేవలను అందిస్తున్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు వికేంద్రీకరణ చేసేందుకు ముఖ్యమంత్రి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు 1000 కోట్లతో దెబ్బతిన్న పోలవరం డయాఫ్రమ్ వాల్ పనులు మొదలుపెట్టారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే 81వేల కోట్లతో పోలవరం బనకచర్ల ప్రాజెక్టు అనుసంధానం చేసి రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు



సాగునీరు అందించనున్నారు. ముఖ్యంగా రాయలసీమ ప్రాంతం సస్యశ్యామలం అవుతుంది. ఇటీవల జరుగుతున్న ఉపాధ్యాయ బదిలీలు పారదర్శకంగా చేపట్టారు. గతంలో గవర్నమెంట్ ఆర్డర్ల ద్వారా అర్హత కలిగిన ఉపాధ్యాయులకు నష్టం జరిగేది. ఈసారి ఏ ఒక్కరికి గవర్నమెంట్ ఆర్డర్లు ద్వారా బదిలీకి అవకాశం కల్పించలేదు. ఎస్జీటీ టీచర్లు కౌన్సిలింగ్‌లో కూడా ఉపాధ్యాయులు సంఘాలు డిమాండ్ మేరకు మాన్యువల్ ద్వారా కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నారు. మంత్రి నారాలోకేష్ విద్యాశాఖ మంత్రిగా ఉండటం వల్లే ఉపాధ్యాయుల బదిలీలలో న్యాయం జరుగుతుందన్న అభిప్రాయం వ్యక్తంఅవుతుంది.

విద్యారంగంలో విప్లమాత్మక మార్పులతో శ్రీకారం చుట్టారు. గడిచిన ప్రభుత్వ హయాంలో పలుమార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి వినియోగదారుల నడ్డి విరిచారు. ముఖ్యంగా ట్రూ అప్ చార్జీలతో పాటు విద్యుత్‌శాఖ అధికారులకు అర్థంకాని రీతిలో రకరకాల చార్జీల పేరుతో పెద్ద ఎత్తున బిల్లులు వేశారు.దీంతో గతంలో వినియోగదారులు ముఖ్యంగా మధ్యతరగతి కుటుంబం వారు విద్యుత్ బిల్లులు చెల్లించలేక ఇబ్బందులు పడ్డారు. కరెంటు చార్జీల షాపుతో రాష్ట్రంలో కొన్ని పరిశ్రమలే మూతపడ్డాయి. ప్రభుత్వం ఏర్పడ్డాక విద్యుత్ ఛార్జీలను క్రమబద్ధీకరించడంతో వినియోగదారులు ఊపిరి పీల్చుకున్నారు. తాము అధికారంలో ఉన్నన్ని రోజులు విద్యుత్ ఛార్జీలు పెంచబోమని ముఖ్యమంత్రి ప్రకటించడంతో అటు పారిశ్రామిక నేతలుగృహ వినియోగదారులు ఊపిరి పీల్చుకున్నారు. విద్యారంగంలో సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. విద్యాభివృద్ధిపై దృష్టి పెట్టారు మెగా డీఎస్సీ ద్వారా 16 వేల పైబడి ఉపాధ్యాయులు ఉద్యోగాలు భర్తీ చేశారు. పాఠశాలల్లో కనీస సౌకర్యాలు మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టారు. వైసిపి ప్రభుత్వంలో జరిగిన తప్పులను దృష్టిలో పెట్టుకొని కూటమి ప్రభుత్వం ఎలాంటి అవినీతి అక్రమాలకు ఆస్కారం లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిలో భాగంగా విశాఖ ఉక్కు పరిశ్రమను కేంద్ర ప్రభుత్వం సహకారంతో నిలబెట్టారు. 11 వేల కోట్లు కేంద్ర ప్రభుత్వం ఈ పరిశ్రమకు అభివృద్ధికి ఇచ్చింది. రాష్ట్రంలో చింతలపూడి వద్ద ఉన్న బొగ్గు నిల్వలను తవ్వకుండానే గ్యాస్ వెలికి తీసే ప్రయత్నం చేయమన్నారు. విశాఖలో మెట్రో ప్రాజెక్టులు పర్యాటక రంగం అభివృద్ధి చేయనున్నారు గతంలో ఇంటింటికి రేషన్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండేది. ప్రస్తుతం చౌక దుకాణాల ద్వారా బియ్యం ఇతర వస్తువులు ప్రజా పంపిణీ వ్యవస్థను గాడిలో పెట్టారు. మహిళలపై ఇష్టానుసారంగా పోస్టులు పెట్టే వారి పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోంది. అంతేకాక గత ప్రభుత్వహయాంలో జరిగిన భూ కుంభకోణాలను వెలికి తీసి అక్రమార్కులపై ఉక్కు పాదం మోపుతుంది. ఇప్పటికే కొంతమంది అవినీతి కబ్జాదారులు జైలులో ఉన్నారు కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఉద్యోగుల జీతాలు క్రమబద్ధీకరించడంతోపాటు వారికి రావలసిన బకాయిలు కూడా విడతల వారీగా చెల్లిస్తున్నారు. అస్తవ్యస్తంగా ఉన్న టిటిడిలో ప్రక్షాళనకు శ్రీకారం చుట్టారు.ఇందులో భాగంగా అన్యమత ప్రచారానికి అడ్డుకట్ట వేయడంతో పాటు భక్తులకు ఇచ్చే ప్రసాదాలలో నాణ్యత పెంచారు. భక్తులకు ఇచ్చే లడ్డు తయారీలో కల్తీ నెయ్యి వాడుతున్నారని సీఎం ప్రకటించడంతో వ్యవహారంపై సుప్రీంకోర్టు సిట్ ఏర్పాటు చేసి దర్యాప్తు చేస్తున్నారు. త్వరలోనే ఈ వ్యవహారంపై వాస్తవాలు వెలుగులోకి రానున్నాయి.రాష్ట్రంలో రహదారులను విస్తరింపచేయనున్నారు. ముఖ్యంగా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి అమరావతికి రోడ్లను అనుసంధాన పనులకు శ్రీకారం చుట్టారు. సూపర్ సిక్స్ పథకాలు అమలుతోపాటు మరికొన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలుచేసి ప్రజల నమ్మకాన్ని వమ్ము కాకుండా చూసేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ముఖ్యంగా రాయలసీమను హైటెక్ పరిశ్రమలకు కేంద్రంగా తీర్చిదిద్దనున్నారు. కొప్పర్తి పారిశ్రామిక వాడ ఓర్వకల్లులో డ్రోన్స్ తయారీ కేంద్రం హైటెక్ పరిశ్రమలు లేపాక్షి ఏర్పాటు చేసి గ్రీన్ ఎనర్జీ హబ్‌గా తీర్చిదిద్దనున్నారు. ఇదేకాక స్పేర్స్ సిటీ, డ్రోన్ సిటీలకు ఏర్పాటు చేస్తే ఆటో మొబైల్ రంగం అభివృద్ధి చెందుతుంది కూటమి నేతలంతా ఒకే మాటగా ముందుకు వెళుతున్నారు. ●

# ఆకాశ వీధిలో..

**ఎ.వి.వి ప్రసాద్**

గుజరాత్

ఆకాశ వీధిలో హాయిగా ఎగిరేవు.. దేశ దేశాలన్ని తిరిగి చూసేవు.. కళాఖండమైన మల్లీశ్వరి చిత్రంలోని ఈ పాట వింటుంటే నిజంగానే చాలా హాయిగా ఉంటుంది విమానంలో ఆకాశ వీధిలో ఎగురుతున్నట్లుగానే. ఆకాశయానం ఎంతో ఆహ్లాదకరమైనదే.. అదే సమయంలో ఎంతో ప్రమాదకరమైనది కూడా. గతగురువారం ( 12, జూన్ ) అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయంవద్ద సంభవించిన దురదృష్టకర సంఘటన తలచుకొంటేనే ఒళ్లు జలదరిస్తుంది ఎవరికైనా. అంతటి భయానక దృశ్యం అది. ఆ దారుణం ఎలా జరిగింది? అందరిలోను ఇదే అంతుపట్టని మథనం. ఎవరికి తోచింది వారు చెబుతూనే ఉంటారు. ఎవరి అవగాహన మేరకు వారు విశ్లేషిస్తూ ఉంటారు. కానీ ఎంతజాగ్రత్తగా పరిశీలించినా ఆ ఘటనలో అర్థం కాని విషయం ఒకటి ఉంది. ఎయిరిండియా బోయింగ్ విమానం ర్యాంప్ నుంచి రన్ వే పైకి వచ్చి టేకాఫ్ అయ్యే దాకా ఎలాంటి 'లోపం' లేదు. అయ్యాక విమా నమే లేదు. అంటే ఆ కొద్ది సెకన్ల టైంలో ఏం జరిగిందన్నదే చిదంబర రహస్యం. టేకాఫ్‌దశలో అవసరమైన స్పీడ్‌ను విమానం అందుకోలేకపోయిందనీ, అందుకే పైకి వెళ్లకుండా కిందకు పడిపోయిందనీ, ఏ దశలోనూ ఈలోపాన్ని ఏ నిపుణులూ గుర్తించలేకపోయారనీ అంటున్నారు. ఇది బాహ్యంగా కనిపించే కారణం. ఏ విమానానికైనా టేకాఫ్ దశ చాలా కీలకం. ఆ దశలో ఏ లోపం ఏర్పడకపోతే గమ్యస్థానానికి చేరడంలో పెద్ద ఇబ్బందులేవీ రావు. విమానంలో సుశిక్షితులైన ఇద్దరు పైలట్లు ఉన్నారు, లండన్ దాకా వెళ్లాలి గనుక ఇంధనం కూడా నిండుగానేఉంది. విమానం బయల్దేరే ముందుగాని, బయల్దేరిన తర్వాత గాని ఎలాంటి ' టెక్నికల్ స్నాగ్'ఎవరూ గుర్తించలేదు. అటువంటప్పుడు అది మరికొన్నిక్షణాలలో కూలిపోతుందని ఎవరనుకుంటారు? ఒకరోజు ముందు అదే విమానం ప్యారిస్ నుంచి ఢిల్లీ వచ్చింది. అప్పుడు దానిలో ఎటువంటి సాంకేతిక లోపం కనిపించలేదు. వివిధ దశలలో క్షుణ్ణంగా తనిఖీలు జరిపిన తర్వాతే ఏ విమానంలోనికైనా ప్రయాణికులను అనుమతిస్తారు. ప్రమాదానికి గురైన 'బోయింగ్ 7878 డ్రీమ్ లైనర్' కూడా ఆ రోజున యథాప్రకారం అన్ని పరీక్షల్లో పాస్ అయిన తర్వాతనే రన్ వే పైకి వచ్చింది. కానీ టేకాఫ్ దశలో '34 సెకండ్ల' లోపునే విమానం కిందకు పడిపోయింది. ప్రమా దం వెనుక ఆ 34 సెకండ్లే అతికీలకం. ఆ దశలోవిమానంలోని రెండు ఇంజిన్లలో ఏర్పడిన 'ఎమర్జెన్సీ' ఏమిటన్నదే అర్థంకాని విషయం.241 మంది బూడిదైపోయారు. కనీసం గుర్తులు కూడా చాలా మందికి మిగలలేదు. ఏ అదృష్టం వల్లనో ఒక్క ప్రయాణికుడు మాత్రం బతికి బట్టకట్టాడు. వైమానిక చరిత్రలోనేఅత్యంత ఘోర ప్రమాదం ఇది. విమానం కిందకు పడిపోయినప్పుడు ఆ సమీపంలోనే ఉన్న మెడికల్ హాస్టల్ భవనాన్ని ఢీ కొనడంతో అక్కడికక్కడ 20 మంది మెడికోలు,



కూలిపోయిన విమానం

తర్వాత గాయాలతో మరో 13మంది మరణించారు.ఇది మరింత దురదృష్టకరమైన విషయం. ఆ విమానంతో గాని, దాని లోపాలతో గాని ఏ సంబంధంలేకపోయినా ఆ విద్యార్థులంతా బలైపోయారు. సాధారణంగా విమానమంటేనే చాలా మంది విఐపిలు ప్రయా ణించే సాధనం గనుక ప్రతి సందర్భంలోనూ అటు వంటి కీలకవ్యక్తులు విమానాల్లో కనిపిస్తూనే ఉంటారు. ముఖ్యంగా రాజకీయ నాయకులు, సినీనటులు, పారిశ్రామిక వేత్తలు తరచుగా విమానాల్లోను, ప్రత్యేక విమానాల్లోను హెలికాప్ట ర్లలోను ప్రయాణిస్తూనే ఉంటారు. అలా నిన్నటి బోయింగ్ ఎక్కిబలైపోయిన ముఖ్యుల్లోగుజరాత్ మాజీ ముఖ్యమంత్రివిజయ్ రూపానీ ఒకరు. లండన్‌లో ఉన్న తమకుటుంబ సభ్యుల దగ్గరకు వెళ్లడానికి ఆ విమానం ఎక్కి, కొద్ది క్షణాల్లోనే దానికి బలైపోయారు. విమాన ప్రమాదమ నేది ఏ దశలోను ఎవరూ ఊహించని విధంగానే జరుగుతుంది గనుక ఎంతో జాగ్రత్తగా, శ్రద్ధగా తనిఖీలు జరుపుతారు. అయినా జరిగిందంటే అనూహ్యమైన లోపమేదో తలెత్తి ఉంటుందను కోవాలి. అది ఏమిటన్నదే తదుపరి పరిశోధనలో తేలవలసి ఉంది. బ్లాక్ బాక్స్ దొరికింది గనుక, కాక్ పిట్ డేటా లభ్యమవుతుంది గనుక లోపమేమిటో బయటపడుతుందనే అనుకోవాలి. మన దేశంలో జరిగిన వివిధ ఆకాశ యాన ప్రమాదాల్లో ఇంతకు ముందు ఎందరో నేతలు, అతి ముఖ్య వ్యక్తులు అలాగే బలైపోయారు.వారు ప్రయాణించిన విమానాలు, హెలికాప్టర్లు అలా ఎందుకు పతనమయ్యాయో కారణాలు ఇప్పటికీ తెలియకుండానే ఉన్నాయి. 1980లో జరిగిన సంజయ్ గాంధీ మరణ ఉదంతం అటువంటిదే. నిజానికి అది చాలా చిన్న విమానమే. అంతకు ముందు అప్పటి కేంద్ర మంత్రి మోహన్ కుమారమంగళం 1973లో ఢిల్లీ సమీపంలోనే జరిగిన విమాన ప్రమాదంలో మరణించారు. 2009లో జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో అప్పటి ఉమ్మడి ఎపి సిఎం వైఎస్ రాజశేఖరరెడ్డి అత్యంత విషాదకరంగా కన్నుమూశారు. దానికి ముందు 2002 లో అప్పటి లోక్‌సభ స్పీకర్ జిఎంసి బాలయోగి మరణం కూడా అటువంటిదే. కాంగ్రెస్ నేత మాధవరావు సింధియా, అరుణాచల్ సిఎం దోర్జీ ఖండూ, హర్యానా మంత్రి ఒపి జిందాల్ వంటి పలువురు ముఖ్య వ్యక్తులు అటువంటి విమాన ప్రమాదాల్లో మరణించిన వారే. ఎన్నో సంవత్సరాలు గడిచినా వారి ప్రమాదాలకు గల కారణాలేమిటో ఇప్పటికీ స్పష్టంగాతెలియదు. ప్రమాదం జరిగిన కొద్ది రోజుల తర్వాత బ్లాక్‌బాక్స్ వివరాలు కూడా బయటికి ఎవరూ చెప్పరు. మళ్లీ నిర్భయంగా విమానాలు ఎక్కుతూనే ఉంటారు, ఎక్కడో ఒకచోట ఏదో ఒకటి జరగ్గానే మళ్లీ గగ్గోలు పెడుతూంటారు. వైఫల్యం వెనుక కారణం మాత్రం రహస్యం గానే మిగిలిపోతుంది. ఈ ప్రమాదాలను నివారించగలిగే పరిస్థితి రాదా? అనే ప్రశ్నకు ప్రభుత్వాల నుంచే సరైన సమాధానం లభించవలసి ఉంది. ●

# పశ్చిమాసియాలో 'ఏకాకి' ఇరాన్ !

**గన్ని మోహన్**

ఇరాన్

దశాబ్దాలనాటి శతృత్వం ఒక్కసారిగా పెల్లుబికింది. ఎప్పటికైనా శతృదేశం నుంచి ముప్పు తప్పదనుకున్నదో ఏమో కాని తన చిరకాల మిత్రుడి వెన్నుదన్నుతో ఇజ్రాయిల్ ఇరాన్‌పై విరుచుకుపడింది. అణ్వాయుధాలను తయారు చేస్తోందని గడచిన నాలుగున్నర దశాబ్దాలుగా ఆరోపిస్తూ వస్తున్న ఇజ్రాయెల్ తన శతృదేశం ఇరాన్‌పై ఒక్కసారిగా వైమానిక దాడులు చేసింది. 200కి పైగా యుద్ధవిమానాలతో టార్గెట్లను ఛేదించడంతోపాటు అణుతయారీ స్థావరాలు, యురేనియం శుద్ధికేంద్రాలు అన్నింటినీ ధ్వంసం చేసింది. దాడులు ఇలాగే కొనసాగుతాయని, అణ్వాయుధ తయారీ నుంచి విరమించుకోవాలని అమెరికా చెపుతున్నట్లు దౌత్యఒప్పందానికి రాకుంటే భవిష్యత్తులో ప్రపంచ చిత్రపటంలో ఇరాన్ దేశమే కనిపించకుండా చేస్తామని అటు అమెరికా, ఇటు ఇజ్రాయెల్‌లు రెండూ కూడా హెచ్చరిస్తున్నాయి. విస్తీర్ణంలో కానీ, సాయుధ బలగాలపరంగా ఇరాన్ పెద్దదే అయినా వైమానిక రంగంలో ఇజ్రాయెల్ ఆధిపత్యంతో ఉంది. జనాభా పరంగా ఇజ్రాయెల్‌ను ఒక చిన్న దేశంగానే భావించాలి. అయితే అమెరికా సాయంతో అత్యాధునిక వ్యవస్థలన్నింటినీ సమకూర్చుకుంది. నిన్న మొన్నటి వరకూ పాలస్తీనా, గాజాలపై దాడులు చేయడం లెబనాన్, సిరియా, ఈజిప్టు, యెమెన్ దేశాలను కూడా లక్ష్యంగా చేసుకుని దాడులు చేసింది. ఇప్పుడు దశాబ్దాలుగా చేస్తున్న అణు ఆరోపణలను కార్యరూపంలోకి తెచ్చింది. ఇదంతా కూడా రెండో సారి అధికారంలోకి వచ్చిన ట్రంప్ ఆశీస్సులతోనే జరుగుతున్నాయని ప్రపంచ దేశాలకు తెలియంది కాదు. ఇజ్రాయెల్‌పై నేరుగా కాకపోయినా పరోక్ష యుద్ధం చేస్తూనే ఉన్న ఇరాన్‌కు ఒక్కసారిగా ఈ దాడులు నివ్వెరపోయేలా చేసాయి. అణుశాస్త్ర వేత్తలు, మిలిటరీ చీఫ్‌లు సాయుధ కమాండోల చీఫ్‌లు ఇలా ఒకరేమిటి సుమారు ఎనిమిదిమంది ప్రముఖుల వరకూ తాజా దాడుల్లో ఇజ్రాయెల్‌కు చెందిన గూఢచార సంస్థ మొస్సాద్ అంతం చేసింది. 200కిపైగా భవనాలు ధ్వంసం కావడంతో పాటు నేరుగా ఇరాన్ పెద్ద అయతుల్లా ఖమైనీ స్థావరం వద్దనే బాంబులు వేసి వణుకు పుట్టించింది. ఏతావాతా ఇరాన్‌ను ఏకాకిని చేసి దారికి తెచ్చుకోవాలన్న అమెరికా వ్యూహానికి ఇప్పుడు ఇజ్రాయెల్ దాడులు మద్దతిస్తున్నట్లుగా కనిపిస్తున్నది. 1971 నుంచే ఇరాన్ అణ్వాయుధాలు తయారు చేస్తోందని ఇజ్రాయెల్ చేస్తున్న ఫిర్యాదులకు తోడు అంతర్జాతీయ అణు ఇంధన సొసైటీ కూడా ఇరాన్ వద్ద శుద్ధిచేసిన యురేనియం నిల్వలున్నాయని ప్రకటించడంతో ఇక రంగంలోకి అమెరికా దిగింది. ప్రత్యక్ష దాడులకు దిగకపోయినా ఇజ్రాయెల్‌ను వాడుకుంటూ ఇరాన్‌ను నిర్వీర్యంచేసే పరిస్థితిని తెచ్చింది. ఇదే జరిగితే ఇక పశ్చిమాసియా ప్రాంతంలో ఇరాన్ ఏకాకిగా మిగిలిపోయే పరిస్థితి తప్పదు.తాజాగా జరిగిన దాడులు టెహ్రాన్‌లోని మోనిరియాతోపాటు నతాంజ్‌లోని ప్రధాన



ఖొమైనీ

అణుశుద్ధి కేంద్రాల వద్ద జరిగింది. సుదీర్ఘకాలంగా ఇరాన్ సరిహద్దుల్లోకి మొత్తం యుద్ధసామగ్రి, సైనిక బలగాలు, వాయుసేన విమానాలను తరలిస్తూ వచ్చిన ఇజ్రాయెల్ సమయం కోసం కాచుకుని కూర్చుది. యుద్ధ విద్యలో ఆరితేరిన మొస్సాద్ ఒక్కసారిగా శుక్రవారం 200 విమానాలతో దాడులు చేసింది. ఇరాన్‌లోని 200కేంద్రాలు లక్ష్యంగా చేసుకుని దాడులుచేసింది. ఇరాన్‌సైనిక స్థావరాలు కూడా తీవ్రస్థాయిలో దెబ్బతిన్నాయి. ఇప్పటికే ఆంక్షలతో తమ ఆయుధ సంపత్తిని ఆధునీకరించుకోలేకపోతున్న ఇరాన్ కేవలంరష్యా, చైనా వంటి దేశాలు అందిస్తున్న సహకారంతోనే నెట్టుకొస్తోంది. పదేళ్ల నాటి యుద్ధవిమానాలే ఉన్నాయి. అయితే డ్రోన్ల తయారీలో మాత్రం అందె వేసిన చేయిగా నిలిచిన ఇరాన్ తన శత్రు దేశంపైకి 100 డ్రోన్లతో దాడులు చేసి తాము కూడా సిద్ధమేఅన్న సంకేతాలు ఇచ్చింది.మొత్తంగా చూస్తే ఇరాన్‌పై దాడులు అమెరికా ఆశీస్సులు అండదండలతోనే జరిగాయన్నదినగ్నసత్యం. పైకి తమకు సంబంధంలేదని,అది రెండు దేశాల మధ్య నలుగుతున్న చిరకాల వైరం అని చెపుతున్న అమెరికా అణుఒప్పందానికి రావాలని మాత్రం పట్టుబట్టింది. లేని పక్షంలో ఇరాన్‌ను తుడిచిపెట్టేయడం ఖాయమన్న హెచ్చరికలుకూడా సాక్షాత్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ చేయడం చూస్తే ఇరాన్‌లో ఉన్న అణునిల్వలు, స్థావరాలను సమూలంగా నాశనం చేయాలన్న లక్ష్యం కనిపిస్తోంది. ఇరాన్‌కు దన్నుగా నిలిచిన హెజ్‌బొల్లా, హమాస్, హౌతీ,మిలీషియా వంటి సంస్థలు అయ్యోపాపం అన్నాయే కానీ ఇరాన్‌కు మద్దతుగా ఇజ్రాయెల్‌పై దాడులు చేస్తామన్న ప్రకటనలు కూడా ఏమీ చేయలేదు. కారణం ఇటీవలి కాలంలో ఈ సంస్థలను నిర్వీర్యం చేయడంలో ఇజ్రాయెల్ సత్ఫలితాలు సాధించింది. అందువల్లనే ఇప్పుడు ఇరాన్ మిత్రదేశాలు కూడా అమెరికాను చూసి జంకుతున్నాయి. ఏది ఎలా ఉన్నా 8.8కోట్ల జనాభా ఉన్న ఇరాన్ విస్తీర్ణం పరంగా కూడా 16లక్షల చదరపు కిలోమీటర్లు ఉంది. అదే ఇజ్రాయెల్ మొత్తం జనాభా 90 లక్షలే. 22వేల చదరపు కిలోమీటరు వైశాల్యం పరంగా కూడా చిన్నదే ఇరాన్‌కంటే బలహీనంగా ఉన్నా మిత్రుని ఆశీస్సులతో అత్యాధునిక వ్యవస్థలను సొంతం చేసుకుంది. ఇప్పుడు ఆరంభం అయిన అప్రకటిత యుద్ధంలో ఇరాన్‌కు మహా అయితే రష్యా ఒక్కటే కనిపిస్తోంది. గల్ఫ్‌దేశాల మిత్ర మండలి ఇప్పటివరకూ నోరుమెదపలేదు. ఇక రష్యా, సిరియాలతోపాటు ఇతర చిన్న దేశాలు మద్దతు ఉన్నా రంగంలోకి వచ్చే పరిస్థితిలేదు. కేవలం రష్యా పైనే ఇప్పుడు ఇరాన్ ఆధారపడాల్సిన పరిస్థితి వచ్చింది. అణ్వాయుధ ఒప్పందం తమ దేశ భద్రతకు భంగం కలుగకుండా చూసుకుంటూ ఇంధన తయారీకి మాత్రమేనని చెప్పగలిగితే ప్రస్తుతానికి ఇజ్రాయెల్‌ను కట్టడి చేసుకునే పరిస్థితిఉంటుంది.అలా కాకుంటే ఈ అణువిధ్వంసంతో ఇరాన్ పశ్చి మాసియాలో ఏకాకిగా మిగిలిపోయే ప్రమాదం సమీపిస్తోందని ఆ దేశ పాలకులు, అగ్రనేతలు గ్రహించాలి. ●

# పాకిస్థాన్‌కు తీవ్రవాద వ్యతిరేక కమిటీ నాయకత్వం ఎలా ఇస్తారు?

**యేచన్ చంద్ర శేఖర్**

ఒక పక్క 22 ఏప్రిల్ 2025న కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో 26 మంది అమాయక పర్యాటకుల ప్రాణాలను పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు పొట్టనబెట్టుకున్న నేపథ్యంలో ఆ దేశం తీవ్రవాదులకు వెన్నుదన్నుగా నిలుస్తూ ఏ విధంగా తీవ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నదో ప్రపంచానికి తెలియచెప్పేందుకు భారతదేశం తీవ్రంగా కృషిచేస్తున్న సమయంలో, పాకిస్థాన్ ఏకంగా ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి (యుఎన్ఎస్‌సి) ఉగ్రవాద నిరోధక ప్యానెల్‌కు వైస్ ఛైర్‌పర్సన్‌గా ఎంపికైంది. గయానా, రష్యాలు కూడా ఈ కమిటీకి వైస్‌ఛైర్‌పర్సన్‌లుగా వ్యవహరిస్తాయి. దాడికి పాల్పడిన ఉగ్రవాదులకు పాకిస్థాన్ శిక్షణనిచ్చి, సహాయం అందించిందని భారతదేశం పేర్కొంది. కాగా, పాకిస్థాన్ అధ్యక్షత వహించనున్న 1988ఆంక్షల కమిటీ, 31 డిసెంబర్ 2025 వరకు తాలిబాన్‌లపై ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి ఆంక్షలను పర్యవేక్షిస్తుంది. అయితే, ప్రస్తుత సభ్య దేశాల మధ్య ఏకాభిప్రాయం ఆధారంగా భద్రతా మండలి ఈ నియామకాలను చేస్తుంది. 1988 ఆంక్షల కమిటీ ఉగ్రవాద నిరోధక కమిటీ రెండూ ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి అనుబంధ సంస్థలు. భద్రతా మండలిలోని శాశ్వత శాశ్వతేతర సభ్యులు వార్షిక ప్రాతిపదికన సభ్యులుగా ఎంపికకాబడే క్రమంలో పాకిస్థాన్ జనవరి 1, 2025 నుండి డిసెంబర్ 31, 2026 వరకు ఐకాస భద్రతా మండలిలో శాశ్వతేతర స్థానానికి ఎన్నికైంది. పాకిస్థాన్ భద్రతా మండలి తాలిబాన్ ఆంక్షల కమిటీకి అధ్యక్షత వహించడమే కాకుండా, డాక్యుమెంటేషన్ ఇతర విధానపరమైన ప్రశ్నలు,సాధారణ భద్రతా మండలి ఆంక్షల సమస్యలపై అనధికారిక వర్కింగ్ గ్రూపులకు సహఅధ్యక్షుడిగా కూడా ఉంటుంది. పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిలో 25 మంది పర్యాటకులు ఒక కాశ్మీరీ స్థానికుడు మరణించిన దాదాపు నెలన్నర రోజుల తర్వాత ఈ ఐకాస భద్రతా మండలి అనుబంధ సంస్థలకు పాకిస్థాన్ నియామకం జరగడం గమనార్హం. కాశ్మీర్ ఇతర ప్రాంతాలలో ఉగ్రవాద గ్రూపులకు శిక్షణ, ఆయుధాలు మద్దతు అందించడంలో పాకిస్థాన్ ప్రమేయం ఉందని చారిత్రక వాదనలను ఉటంకిస్తూ, భారతదేశం పాకిస్థాన్‌ను ఉగ్రవాద కేంద్రంగా అభివర్ణిస్తుంది. లష్కరే తోయిబా, జైషేఏమొహమ్మద్‌తో పాటు ఇతర ప్రాంతాలలో చురుకుగా ఉన్న గ్రూపులతోసహా వివిధ ఉగ్రవాద గ్రూపులకు పాకిస్థాన్ నిరంతర మద్దతు అందిస్తున్నదని భారతదేశం ఆరోపణ.ఇది పాకిస్థాన్ ప్రత్యక్షంగా పాల్గొనే ప్రాక్సీయుద్ధం అని పేర్కొంది.పాకిస్థాన్ సైన్యంఐఎస్ఐ ఉగ్రవాదులకు రహస్యంగా శిక్షణ, నిధులు లాజిస్టికల్ మద్దతు అందిస్తుందని భారతదేశం ఆరోపిస్తోంది. కేవలం ఆరోపణలే కాదు, అమెరికా సీల్స్ అంతమొందించే వరకు ఒసామా బిన్‌లాడెన్ పాకిస్థాన్‌లోని అబోటాబాద్‌లో సుదీర్ఘకాలం పాటు తలదాచుకోవడం భారతదేశ వాదనకు మద్దతుగా నిలుస్తున్నది. 1993ముంబాయి పేలుళ్ళ సూత్రధారి, అంతర్జాతీయ నేరగాడుఅండర్ వరల్డ్ డాన్ దావూద్ ఇబ్రహీంకు పాకిస్థాన్ ఆశ్రయం కల్పించిందని భారత్ చాలా కాలంగా కొన్ని ఆధారాలతో సహా ఆరోపిస్తుండగా పాకిస్థాన్ మాత్రం అతనికి ఆశ్రయం కల్పించిన విషయాన్ని అధికారికంగా తిరస్కరిస్తూ వస్తోంది. అల్‌ఖైదా నాయకుడుఒసామా బిన్ లాడెన్ పాకిస్తాన్‌లోని అబోటాబాద్‌లో సంవత్సరాల తరబడి తలదాచుకున్నాడు. దుర్భేధ్యమైన రహస్య స్థావరంలో తిష్టవేసిన ఈ అంతర్జాతీయ తీవ్రవాదిని ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి మే 2011లో అమెరికా నేవీ సీల్స్ అంతమొందించింది. డిసెంబర్ 24, 1999 మధ్యాహ్నం నేపాల్‌లోని ఖాట్మండులోని త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి 179 మంది ప్రయాణికులు 11 మంది సిబ్బందితో న్యూఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి ప్రయాణిస్తున్న ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానం ఐదుగురు సాయుధ ఉగ్రవాదులు హైజాక్ చేసి ఆఫ్ఘనిస్థాన్‌లోని కాందహార్‌కు మళ్లించి బందీలుగా ఉన్న ప్రయాణీకుల విడుదలకు బదులుగా ముగ్గురు పేరుమోసిన ఉగ్రవాదులను విడిపించుకుపోవడం వెనుక ప్రధాన సూత్రధారి జమాత్‌ఉద్‌దవా నాయకుడు మసూద్ అజార్‌కు కూడా పాకిస్థాన్ ఆశ్రయం కల్పించింది. 22 ఏప్రిల్ 2025 నాటి పహల్గామ్



ఉగ్రదాడికి ప్రతీకారంగా మే 7, 2025న భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా పాక్ ఆక్రమిత కాశ్మీర్‌సహా పాకిస్థాన్‌లోని తొమ్మిది తీవ్రవాద శిక్షణా కేంద్రాలపై భారత వైమానిక దళం దాడి జరుపగా బహావల్‌పూర్‌లో అజార్ మరణించాడు. ఇంత జరుగుతున్నా, పాకిస్థాన్ మాత్రం భారత్ ఆరోపణలను ఖండిస్తూ దొంగ తానే దొంగ, దొంగ" అని అరిచినట్లు, తానే ఉగ్రవాద బాధితురాలని దొంగ ఏడుపులు ఏడుస్తోంది. అయితే భారతదేశం మాత్రం పాకిస్థాన్ తన స్వీయ ప్రాయోజిత ఉగ్రవాదాన్ని కప్పిపుచ్చుకునేందుకు, తన అమాయకత్వాన్ని ప్రపంచం ముందు చాటుకునేందుకు చేస్తున్న కుటిల పన్నాగమని పేర్కొంటోంది. పహల్గామ్ దాడి తర్వాత భారతదేశం పాకిస్థాన్‌పై, ముఖ్యంగా ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి సభ్యుల ముందు తన దౌత్యపరమైన వాదనను వినిపిస్తోంది. ఉగ్రదాడి తర్వాత భారత విదేశాంగ మంత్రి సుబ్రహ్మణ్యం జైశంకర్ సంబంధిత సభ్య దేశాలలోని (పాకిస్థాన్, చైనాసోమాలియా మినహా) తన సహచరులతో మాట్లాడంతోపాటు భారతదేశం వాదనను సమర్పించారు. అలాగే, ప్రభుత్వం పార్లమెంటు సభ్యుల నేతృత్వంలోని ఏడు అఖిలపక్ష ప్రతినిధులను పాకిస్థాన్ చైనా మినహా అన్ని ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి సభ్య దేశాల రాజధానులకు పంపింది. 2026,2027 మధ్య రెండేళ్ల కాలానికి జూన్ 3న శాశ్వతం కాని స్థానాలను భర్తీ చేసేందుకు ఎన్నికైన ఐదు దేశాలు బహ్రెయిన్, కొలంబియా, డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, లాట్వియా లైబీరియాలను కూడా అఖిలపక్ష ప్రతినిధుల బృందం సందర్శించింది. రాజకీయాలకు అతీతంగా ఈ ప్రతినిధుల బృందం తాము పర్యటించిన దేశాలలో పాకిస్థాన్ నిజ స్వరూపాన్ని బట్టబయలు చేయడంలో ఎలాంటి అవకాశాన్ని వదలడం లేదు. ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో ఐక్యరాజ్య సమితి నిషేధించిన ఉగ్రవాదులు సంస్థలకు పాకిస్థాన్ ఆతిథ్యం ఇస్తుందని భారతదేశం అంతర్జాతీయ సమాజానికి నిరంతరం గుర్తుచేస్తూనే ఉంది. పాకిస్థాన్ మద్దతుతో నడుస్తున్న ఉగ్రవాదం వల్ల భారతదేశం ఎదుర్కొంటున్న ముప్పు ఉగ్రవాదంపై భారతదేశం దృఢ సంకల్పం గురించి వివరించడానికి అమెరికాకు తరలివెళ్ళిన అఖిలపక్ష పార్లమెంటరీప్రతినిధి బృందానికి థరూర్ నాయకత్వం వహిస్తున్నారు. అమెరికాలోని రాయబార కార్యాలయంలో పార్లమెంటరీ ప్రతినిధి బృందం థింక్ ట్యాంకర్లు యువనిపుణులతో జరిపిన సంభాషణ సందర్భంగా, ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి రెండు ఆంక్షల కమిటీలకు పాకిస్థాన్ అధ్యక్షత వహించడం గురించి థరూర్‌ను అడిగారు. అందుకు ప్రతిస్పందిస్తూ "ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారతదేశం బలమైన వైఖరిని ప్రస్తావిస్తూ, ఐక్యరాజ్యసమితి కమిటీలలో పాకిస్థాన్ పాత్ర ఆచరణాత్మకంగా పరిమితమైన ప్రాముఖ్యతను కలిగి ఉంటుంది" అని శశి థరూర్ అభిప్రాయపడ్డారు. సాధారణంగాఐక్యరాజ్య సమితి భద్రతా మండలి కమిటీలన్నీ ఏకాభిప్రాయంతో పని చేస్తాయి కాబట్టి ఇతరదేశాలు వ్యతిరేకించే లేదా ఇతర దేశాలు అనుకూలంగా లేని ఏదైనా తీర్మానాన్ని కమిటీ ఛైర్మన్ ఏకపక్షంగా ఆమోదించడం నిజంగా సాధ్యం కాదు అని ఆయన ఈ సంభాషణ సందర్భంగా అన్నారు. కీలకమైన ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి ఉగ్రవాద నిరోధక ప్యానెల్‌లకు పాకిస్థాన్ ఎంపిక కావడంతో, ఆదేశం భారతదేశాన్ని, ముఖ్యంగా బలూచిస్తాన్‌లో ఉగ్రవాదానికి మూలంగా చిత్రీకరించే ప్రమాదం పొంచిఉంది. అంతేకాదు, బలూచిస్తాన్‌లో ఉగ్రవాద కార్యకలాపాలపై ఉగ్రవాద నిరోధకకమిటీ భారతదేశాన్ని నివేదికలను కోరేఅవకాశం కూడా లేకపోలేదు. భారతదేశానికి ఇది ఆందోళన కలిగించే విషయమే అయినప్పటికీ, అల్జీరియా కమిటీకి అధ్యక్షత వహించడం, ఫ్రాన్స్ రష్యా కూడా పాకిస్థాన్‌తో పాటు వైస్‌ఛైర్‌పర్సన్‌లుగా ఉండడంతో పాకిస్థాన్ కదలికలను అదుపులో ఉంచడానికి ఈ రెండు మిత్రదేశాల ద్వారా మనకు కొంత ఊరట లభించవచ్చు.తాలిబాన్ ఆంక్షల కమిటీలో కూడా మన మిత్ర దేశాలైన గయానా రష్యా వైస్‌ఛైర్‌పర్సన్‌లుగా ఉన్నాయి. ఆంక్షలపై వర్కింగ్ గ్రూప్‌లో గ్రీస్ సహఛైర్‌పర్సన్‌గా ఉంది.పాకిస్థాన్‌కు చెందిన అనేక మంది ఉగ్రవాదులను శిక్షించేందు కు భారతదేశం కృషిచేస్తుండగా, బీజింగ్ ఇస్లామాబాద్ అటువంటి చర్యలను అడ్డుకుంటున్నందున ఇది చాలా ముఖ్యం. అయితే, భారత్ పై పాకిస్థాన్ వ్యతిరేక ప్రచారాన్ని అదుపులో ఉంచడానికి సహఛైర్‌పర్సన్‌లు, వైస్‌ఛైర్‌పర్సన్‌లుతనిఖీ, సమతుల్య వ్యవస్థగా కలిసివస్తాయని భారత్ ఆశిస్తోంది. ●



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

రాజమహేంద్రవరం

: fb.com/vaartha Digital

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

15-6-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 134 పేజీలు: 12 వెల: 8.00



అవినీతిపరులపై కొరడా సిఎం చంద్రబాబు హెచ్చరిక 6లో

'అనంత'లో దివ్యాంగుల రాష్ట్రస్థాయి యోగా 7లో


'నీట్'లో మెరిసిన

# తెలుగు సత్తా



మహేష్‌కుమార్ మొదటి ర్యాంక్



జీవన్‌సాయికుమార్ 18వ ర్యాంక్

## టాప్-100లో 11 ర్యాంకులు కైవసం

### తెలంగాణకు చెందిన కాకర్ల జీవన్ సాయికుమార్‌కు 18వ ర్యాంకు

### ఎపికి చెందిన దర్భా కార్తీక్‌రామ్‌కు 19వ ర్యాంకు

### రాజస్థాన్‌కు చెందిన మహేశ్‌కుమార్ అలిండియా ఫస్ట్ ర్యాంక్

### ఫలితాలను వెల్లడించిన ఎన్‌టిఎ

**విజయవాడ, జూన్ 14, ప్రభాతవార్త:** ఎంబిబిఎస్, బిడిఎస్ వంటి వైద్యవిద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం జాతీయస్థాయిలో నిర్వహించిన నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్(నీట్) యుజి-2025లో తెలుగు విద్యార్థులు తమ సత్తా చాటారు. అయితే టాప్-10లో ఎవరూ లేకపోయినప్పటికీ 18వ ర్యాంక్‌ను తెలంగాణ విద్యార్థి, 19వ ర్యాంక్‌ను ఏపీ విద్యార్థి సాధించడమే కాకుండా టాప్-100లో 11 ర్యాంకులను తెలుగు విద్యార్థులు సొంతం చేసుకున్నారు. రాజస్థాన్‌కి చెందిన మహేష్ కుమార్ ఆలిండియా మొదటి ర్యాంక్ సాధించగా మధ్యప్రదేశ్‌కిచెందిన ఉత్కర్ష్ 2వ ర్యాంక్‌ను,మహారాష్ట్రకి చెందిన కృషంగ్ జోషి 3వ ర్యాంక్ సొంతం చేసుకున్నాడు. నీట్(యుజి)-2025 ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టిఏ) శనివారం ప్రకటించింది. మొదటి ఫైనల్ కీని విడుదల చేసిన ఎన్‌టిఏ.. అనంతరం తుది ఫలితాలను విడుదల చేసింది. తుది ఫతితాల్లో రాజస్థాన్‌కి చెందిన మహేష్ కుమార్ 99.9999 పర్సంటైల్‌తో ఆలిండియా మొదటి ర్యాంక్‌ను సాధించాడు. నీట్-2025 పరీక్ష మే 4న దేశవ్యాప్తంగా నిర్వహించిన సంగతి తెలిసిందే. రాజస్థాన్‌కు చెందిన మహేశ్‌కుమార్ అలిండియా ఫస్ట్ >>6

# సుపరిపాలనలో తొలి అడుగు



## 23 నుంచి నెలరోజులు నాయకుల ఇంటింటి ప్రచారం

### లీడర్ నుంచి కేడర్ దాకా అంతా విజయయాత్ర

### జులైలో కార్యకర్తలు, నేతలకు శిక్షణ తరగతులు

### ఎంపీలు, ఎమ్మెల్యేలతో టెలికాన్ఫరెన్స్‌లో సిఎం చంద్రబాబు

**విజయవాడ.జూన్14,ప్రభాతవార్తప్రతినిధి:** సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఈ నెల 23నుంచి నెల రోజుల పాటు నాయకులు ఇంటింటికి వెళ్లాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో సాధించిన విజయాలు, అమలు చేసిన సంక్షేమ పథకాల్ని వివరించాలని దిశానిర్దేశం చేశారు. లీడర్ నుంచి క్యాడర్ వరకు ఈ విజయ యాత్రలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. శనివారం ఆయన మంత్రులతో వర్చువల్‌గా మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ కార్యక్రమాల్లో భాగంగా తల్లికివందన అమలులోకి తీసుకుని వచ్చారు. ఇంటికి ఎంత మంది పిల్లలుంటే అందరికి పథకం వర్తింప చేస్తున్నామన్నారు.జులైలో కార్యకర్తలు, నేతలకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్టు వెల్లడించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై వైఎస్సార్సీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని గట్టిగా తిప్పికొట్టాల్సిన బాధ్యత నేతలదేనని సీఎం స్పష్టంచేశారు.

కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై తెలుగుదేశం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ముఖ్యనేతలు సహా గ్రామస్థాయి కార్యకర్తల వరకు అందరితో సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. మహానాడు విజయవంతమైందని సేదతీరొద్దని చెప్పారు. పార్టీ సంస్థాగత కమిటీలు పూర్తి చేయాలని శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. అందరి అభిప్రాయాల్ని పరిగణనలోకి తీసుకొని కమిటీల్లో స్థానం కల్పించాలని సూచించారు. కుటుంబ సాధికార సారథిగా ఉంటేనే ఎవరికైనా పదవులని ఆయన తేల్చి చెప్పారు. అపారమైన నమ్మకంతో 2024 ఎన్నికల్లో 93 స్ట్రైక్ రేట్ తో చారిత్రాత్మక తీర్పును ఇచ్చి గెలిపించారు. వారి ఆశల్ని, ఆకాంక్షల్ని నెరవేర్చేందుకు తొలిరోజు, తొలిగంట నుంచి ప్రయత్నం చేస్తున్నాం. గత ప్రభుత్వ పాలనలో విధ్వంసమైన వ్యవస్థలను గాడిలో పెట్టేందుకు శాయశక్తులా కష్టపడుతున్నాం. పింఛన్ల పెంపు, ఉచిత గ్యాస్, అన్న క్యాంటీన్లు వంటి పథకాలతో సంక్షేమం అమలు చేస్తూనే.మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల సాధనతో అభివృద్ధివైపు అడుగులు వేస్తున్నాం. ఎదురవుతున్న సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని సుపరిపాలనతో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తాం. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం.

ఈ లక్ష్యాలనువేగంగా చేరుకోవాలంటే ప్రభుత్వంలో ఉన్న ప్రతి ఒక్కరూ కష్టపడాలి. టీమ్ వర్క్‌గా పని చేసినప్పుడే ఉత్తమ ఫలితాలు సాధించగలమని నేను విశ్వసిస్తాను. అసాధారణ, వేగవంతమైన పనితీరు చూపితే తప్ప...విధ్వంస రాష్ట్రంలో పునర్నిర్మాణ ఫలితాలను ప్రజలకు చూపలేం. అందుకే ఎప్పటికప్పుడు ప్రతి ఒక్కరు టీం స్పిరిట్ తో పనితీరుపై సమీక్షించుకుని పనిచేయాలన్నదే మా ఆలోచన. అందులో భాగంగానే ఫైళ్ల క్లియరెన్స్ లో మంత్రులకు ర్యాంకులు ఇచ్చాం. దస్త్రాల పరిష్కారంలో నిన్న విడుదల చేసిన ర్యాంకులు ఎవరినీ ఎక్కువ చేయడానికి కాదు.. ఎవరినీ తక్కువ చేయడానికి కాదు. ఎవరు ఏ స్థానంలో ఉన్నారనేది చెప్పడం ద్వారా తమతో తాము పోటీ పడటంతో పాటు, ఒకరితో ఒకరు పోటీ పడి పనిచేయడానికి, పాలనలో వేగం పెంచేందుకు చేసిన ప్రయత్నమే ఇది. ఫైళ్ల క్లియరెన్స్ విషయంలో నేను కూడా నా స్థానాన్ని మరింత మెరుగుపరుచుకోవాల్సి ఉంది. 'పీపుల్ ఫస్ట్' విధానంతో నేను, నా కేబినెట్ సహచర మంత్రులంతా పనిచేస్తున్నాము. లక్ష్యాల సాధనకు అడుగులు వేస్తున్నాము. గ్రామ స్థాయిలో చిరు ఉద్యోగి నుంచి సీఎం వరకు అంతా కష్టపడి సమిష్టిగా పనిచేస్తేనే ప్రజల సమస్యలు, కష్టాలు తీర్చి సమస్యల సుడి గుండంలో ఉన్న రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టగలం. ప్రతి ఒక్కరూ సానుకూల దృక్పథంతో శాఖల్లో అత్యున్నత ప్రతిభ చూపిస్తారని ఆశిస్తున్నాను. హైదరాబాద్‌లో తాను అభివృద్ధి చేసిన జినోమ్ వ్యాలీలో ఇప్పుడు 700కంపెనీలు కార్యకలాపాలు సాగిస్తున్నాయని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. ఇదే స్ఫూర్తితో అత్యుత్తమ పాలసీలను ఏపీలో అమలు చేయాలనేది తమ విధానమని ముఖ్యమంత్రి చెప్పారు. 2029 కల్లా రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న డీజిల్ బస్సుల స్థానంలో 11 వేలకు పైగా ఈవీ బస్సులను ప్రవేశ పెట్టాలని భావిస్తున్నట్టు, అలాగే రాష్ట్రంలోని అన్ని బస్‌స్టేషన్లపైనా రూఫ్ టాప్ సోలార్ పవర్ >>6



## జి-7 సదస్సుకు ప్రధాని మోడీ

### నేటినుంచి మూడు దేశాల పర్యటన

**న్యూఢిల్లీ,జూన్ 14:** ప్రధాని నరేంద్రమోడీ ఆదివారంనుంచి మూడుదేశాల్లో పర్యటనకు బయలుదేరుతున్నారు. సైప్రస్, కెనడా, క్రోయేషియాదేశాల్లో ప్రధాని పర్యటిస్తారు. కెనడాలో జరిగే జి7 దేశాల కూటమి సదస్సుకు హాజరయ్యే మోడీ ఇండోక్రోయేషియా సంబంధాలను మరింత పెంపొందింపచేసేందుకు క్రోయేషియాలో కూడా పర్యటిస్తారు. మోడీ పర్యటన 15వ తేదీ సైప్రస్‌తో ప్రారంభం అవుతుంది. 15,16 తేదీల్లో జరిగే ఈపర్యటనలో సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టో డౌలిడ్స్ ఆహ్వానం మేరకు ఈ పర్యటన సాగుతుంది. మధ్యప్రాచ్యదేశంలో గడచిన రెండు దశాబ్దాల్లో భారత ప్రధాని జరుపుతున్న మొదటి పర్యటన అని విదేశాంగ శాఖ ప్రకటించింది. రాజధాని నికో సియాలో మోడీ అధ్యక్షుడు క్రిస్టోడౌలిడెస్‌తో చర్చలు జరుపుతారు. లిమాస్సోల్‌లో వాణిజ్య పారిశ్రామిక >>6

# సినీ పరిశ్రమను గౌరవిస్తాం

### తెలంగాణ గద్దర్ ఫిలిం అవార్డ్ల ప్రదాన కార్యక్రమంలో తెలంగాణ సిఎం రేవంత్

### పరిశ్రమ సంప్రదిస్తే అన్ని వసతులు కల్పిస్తాం

### ఎన్టీఆర్ నేషనల్ ఫిలిం అవార్డును అందుకొన్న 'పద్మభూషణ్' బాలకృష్ణ

### ఉత్తమనటుడుగా అల్లు అర్జున్, నటిగా నివేదా థామస్



శనివారం హైదరాబాద్‌లో జరిగిన గద్దర్ ఫిలిం అవార్డుల వేడుకలో ఎన్టీఆర్ పురస్కారం అందుకుంటున్న బాలకృష్ణ, ఉత్తమనటుడుగా అర్జున్, ఉత్తమనటి నివేదా థామస్. చిత్రంలో తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి, డి.సిఎం భట్టి విక్రమార్క, తెలంగాణ ఫిలింఛాంబర్ చైర్మన్ దిల్‌రాజు ఉన్నారు.

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్13:** ఐటీ పరిశ్రమలాగే సినీ పరిశ్రమను ప్రోత్సహిస్తామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. 2047 విజన్ డాక్యుమెంట్‌లో సినీ పరిశ్రమ అభివృద్ధికి ఒక అధ్యాయం ఉంటుందని ప్రకటించారు. 2047 నాటికి రాష్ట్ర ఏకానమీని 3 ట్రిలియన్ డాలర్లకు చేరుస్తామని పేర్కొన్నారు. శనివారం సాయంత్రం హైటెక్స్ వేదికగా జరిగిన తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ వేడుక సినీ తారల తళుకుబెళుకులతో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి పాల్గొని సినీ ప్రముఖులకు గద్దర్ ఫిల్మ్ అవార్డులను అందజేశారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం సినీ పరిశ్రమను గౌరవించి 1964లో నంది అవార్డులు ఇవ్వాలని ఆనాడు నిర్ణయం తీసుకుందని గుర్తుచేశారు. ఆ అనవాయితీ ఉమ్మడి రాష్ట్రంలో కొనసాగిందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన పదేళ్ల తరువాత ఇవాళ గద్దర్ పేరుతో అవార్డులు అందిస్తున్నామని చెప్పారు. భారతీయ సినీ పరిశ్రమ అంటే తెలుగు సినీ పరిశ్రమ, తెలుగుసినీపరిశ్రమకు హైదరాబాద్ వేదికని మీరు >>6



శనివారం తల్లికి వందనం పథకంపై ఆర్థికమంత్రి పయ్యావులతో సమీక్షిస్తున్న మంత్రి లోకేష్

# తల్లుల బ్యాంక్ ఖాతాల్లోకి 'వందనం' జమ

### ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్‌తో మంత్రి లోకేష్ సమీక్ష

**విజయవాడ,జూన్14,ప్రభాతవార్తప్రతినిధి:** కూటమి ప్రభుత్వ ఏడాది పాలన సందర్భంగా ఈ నెలనుంచి ప్రారంభించిన బాబు సూపర్ సిక్స్‌హామీ తల్లికి వందనం పథకం అమలు జరుగుతున్న తీరుపై ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌తో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సమీక్ష నిర్వహించారు. ఉండవల్లి నివాసంలో జరిగిన ఈ సమీక్షలో విద్యాశాఖ అధికారులతో పాటు ఆర్థికశాఖ, జీఎస్ డబ్ల్యూఎస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. తల్లికి వందనం పథకం కింద ఇప్పటి వరకు ఎంతమంది తల్లుల అకౌంట్‌లలో నిధుల జమ అయ్యాయో వివరాలను మంత్రి లోకేష్ అడిగి తెలుసుకున్నారు. ఎట్టిపరిస్థితుల్లోనూ అర్హులు ఎంతమంది ఉన్నా వారందరికీ సాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఆర్బీఐ దగ్గర ఫండ్ క్లియరెన్స్‌లో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అర్హత ఉండి నిధుల జమకాని వారికి షెడ్యూల్ ప్రకారం గ్రామ, వార్డు సచివాలయాలు, మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఫిర్యాదులు స్వీకరించాలని ఆదేశించారు. తల్లుల బ్యాంక్ అకౌంట్లు ఇన్‌యాక్టివ్‌గా ఉన్నవారి విషయంలో యాక్టివ్ చేసేందుకు తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఫోన్ నెంబర్లకు మెసేజ్‌లుపంపాలని, వారు యాక్టివ్ చేసుకున్న వెంటనే నిధులు నేరుగా అకౌంట్‌లో జమచేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్థికశాఖ సంయుక్త కార్యదర్శి గౌతమ్ అల్లాడతో పాటు విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి కోన శశిధర్, ఇంటర్మీడియట్ >>6



## నెల్లూరు జిల్లాలో హవాలా డబ్బు రూ.3కోట్లు పట్టివేత

**ఆత్మకూరు (నెల్లూరు), జూన్ 14, ప్రభాతవార్త :** ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరుజిల్లా మర్రిపాడు మండలం జిల్లా సరిహద్దు ప్రాంతంలో హవాలా తాలూకా కారులో తరలిస్తున్న నగదును పోలీసులు పట్టుకున్నట్లు సమాచారం. గుజరాత్ అహ్మదాబాద్‌కు చెందిన ఒక వ్యాపారి ఢిల్లీ కేంద్రంగా చెన్నైకి ఈనగదును కారులో తరలిస్తుండగా ఆ కారు డ్రైవర్ గుమస్తాతో కలిసి ఈ నగదును చోరీ చేయడం జరిగింది. దీంతో ఒక్కసారిగా నెల్లూరు జిల్లాలో ఈ వ్యవహారం తీవ్ర సంచలనం కలిగించింది. గుజరాత్ వ్యాపారి ఢిల్లీ కేంద్రంగా ఈకార్యకలాపాలను కొనసాగిస్తున్నట్లు పోలీసు వర్గాలకు సమాచారం అందింది. గత రెండురోజుల క్రితం మధ్యప్రదేశ్‌కు చెందిన టిఆర్‌ఇ రిజిస్ట్రేషన్ కారులో 4కోట్ల 50లక్షల రూపాయల నగదును చెన్నైకి తరలించేందుకు ఏర్పాటుచేశారు. ఆకారు జిల్లా సరిహద్దు ప్రాంతంలోని ప్రాంతానికి చేరుకునే సమయంలో జిపిఎస్ సిగ్నల్‌కట్ కావడం, కారు డ్రైవర్, కారులో ఉన్న >>6



శనివారం దామలచెరువు మార్కెట్‌యార్డులో మంత్రి అచ్చెన్నాయుడిని సన్మానిస్తున్న రైతులు

# మామిడి రైతుకు ప్రభుత్వం అండ

### గిట్టుబాటు ధరకు అదనంగా రూ.4లు

### వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు

**పాకాల, జూన్ 14 ప్రభాతవార్త:** మామిడి రైతులకు కూటమి ప్రభుత్వం అండగా వుంటుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు అన్నారు. తిరుపతి జిల్లా, పాకాల మండలం, దామలచెరువులో శనివారం మంత్రి రైతులతో ముఖాముఖీ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరుజిల్లాలో అతిపెద్ద మామిడి మార్కెట్ దామలచెరువులోని మామిడి రైతులు ఆందోళన చెందవద్దఅన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు గిట్టుబాటు ధర కల్పిం చడంలో ప్రత్యేక దృష్టిపెట్టారన్నారు. రాష్ట్రంలో 4 లక్షల కుటుంబాలు మామిడి పంటపై >>6

అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై

# ఐదుగురు సభ్యుల కమిటీ





### మూడు నెలల్లో దర్యాప్తు నివేదిక

### బ్లాక్‌బాక్స్ విశ్లేషణతో అన్ని విషయాలు వెలుగులోకి: కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు

**న్యూఢిల్లీ,జూన్ 14:** అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటనను కేంద్రప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందని పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు తెలిపారు. ప్రమాద ఘటనపై దర్యాప్తునకు ఐదుగురు సభ్యులతో ఓ కమిటీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అవసరమైతే మరికొంతమంది సభ్యులనూ చేరుస్తామన్నారు. ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్లాక్ బాక్స్ విశ్లేషణ తర్వాత అన్ని విషయాలు తెలుస్తాయని మంత్రి పేర్కొన్నారు. కేంద్ర హోంశాఖ కార్యదర్శి ఆధ్వర్యంలో మరో కమిటీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వివిధ రంగాల నిపుణులతో ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీ 3నెలల్లో నివేదిక ఇస్తుందని వెల్లడించారు. భారత విమాన సముదాయంలో ఉన్న బోయింగ్ డ్రీమ్ లైనర్ 787 సిరీస్ విమానాల పరిశీలనను పొడిగించాలని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ ఉత్తర్వులు జారీ చేసిందని రామ్మోహన్ నాయుడు తెలిపారు. దాదాపు ఎనిమిది బోయింగ్ 787 సిరీస్ విమానాలను ఇప్పటికే పరిశీలించి, తక్షణ అత్యవసరంగా తనిఖీ చేశామని పేర్కొన్నారు. విమాన ప్రమాదం జరిగిన తర్వాత బోయింగ్ 787 సిరీస్ విమానాలను విస్తృతంగా పర్యవేక్షించాల్సిన అవసరం ఉందని మేము భావించామన్నారు. బోయింగ్ 787 విమానాల కోసం విస్తృత నిఘా చేయాలని డీజీసీఏ కూడా ఆదేశించింది. ఈ రోజు మన భారతీయ విమాన సముదాయంలో 34 బోయింగ్ 787 విమానాలు ఉన్నాయి. వాటిలో 8 విమానాలను ఇప్పటికే తనిఖీచేశాం. మిగతావాటిని త్వరలో తనిఖీ చేస్తాం. విమాన ప్రమాదంపై >>6

## సిఎంతో నేటి సినిమా ప్రతినిధుల భేటీ వాయిదా

**విజయవాడ,జూన్14,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం చంద్రబాబుతో తెలుగుచలనచిత్ర పరిశ్రమ పెద్దలతో జరుపతలపెట్టిన సమావేశం వాయిదా పడినట్లు కీలక సమాచారం. ఆదివారం ఈ సమావేశం జరుగుతున్నట్లు తొలుత ప్రచారం జరిగింది. నిర్మాతలు, దర్శకులు,నటులు, 'మా' ప్రతినిధులతో రేపు సాయంత్రం సిఎం క్యాంప్ కార్యాలయంలో జరగాల్సిన భేటీ వాయిదా పడింది. నిజానికి చలనచిత్ర పరిశ్రమకు చెందిన అతిరథ మహారథ నటులు,దర్శకులు,నిర్మాతల మండలి ప్రముఖులు భేటీకి రావాల్సిన వారిలో ఎక్కువమంది షూటింగ్‌ల రీత్యా ఇతర ప్రాంతాల్లో ఉండడంతో సమావేశం వాయిదా పడినట్లు చెబుతున్నారు. సినిమారంగంలోని పలు విభాగాల్లోని ముఖ్యమైన వారుఅందుబాటు లో లేకపోవడంతో మీటింగ్‌రద్దయినట్లు సమాచారం.ఇందుకు సంబంధించి సీఎంవో నుంచి అధికారిక ప్రకటన రాత్రికి విడుదలయ్యే వీలుంది.



మణిరత్నంకు అవార్డు అందచేస్తున్న తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి

# సినీ పరిశ్రమను గౌరవిస్తాం

>> నిరూపించినందుకు అభినందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కొంత కఠినంగా కనిపించినా అది(సినీ పరిశ్రమ) మీ అభివృద్ధి కోసమే, మీకు ఏం కావాలో నాకు చెప్పండి రాష్ట్ర ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని చెప్పారు. 2047 అంటే మరో 22 ఏండ్లు క్రియాశీల రాజకీయాల్లో నేనుంటా, ఏ హోదాలో ఉన్నా సినీ పరిశ్రమ అభివృద్ధికి సహకరిస్తానని చెప్పారు. 2035 నాటికి 1 ట్రిలియన్ డాలర్స్ ఎకనామీగా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, ఈ లక్ష్యంలో సినీ పరిశ్రమ కూడా ఎదగాలని కోరారు. తెలంగాణ పోటీ అంతా ప్రపంచ దేశాలతో అని, బాలీవుడ్,హాలీవుడ్ హైదరాబాద్‌కు వచ్చేలా సినీ ప్రముఖులంతా కృషి చేయాలని, అందుకు కావాల్సిన ప్రణాళికను రూపొందించాలని, ప్రభుత్వం తరఫున సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. సినీ పెద్దలకు ఏం కావాలో నాకు చెప్పండీ, మీకు అవసరమైన వసతులు ఏర్పాటు చేస్తానని, సినీ పరిశ్రమను గౌరవించాలన్నదే నా ఉద్దేశం అని చెప్పారు. గద్దర్ పేరు మీద అవార్డు సినీ అవార్డులను ఏర్పాటు చేసుకోవడం సంతోషించ దగ్గ విషయమని, గద్దరన్న అంటే ఒక విప్లవం.. ఒక వేగుచుక్క అని చెప్పారు.గద్దరన్న మాకు ఒక స్ఫూర్తి, ఆ స్ఫూర్తితోనే తెలంగాణ కోసం మేం పోరాటాలు చేశామని తెలిపారు. తెలంగాణ అభివృద్ధికి మీ అందరి సహకారం ఉండాలని కోరుతున్నా, తెలంగాణ అభివృద్ధిలో గద్దరన్న స్ఫూర్తి ఉంటుందని తెలిపారు. సిఎం రేవంత్‌రెడ్డి ప్రసంగానికి ముందు తెలంగాణ గద్దర్ అవార్డుల ఉత్సవాన్ని డిప్యూటీ సిఎం జ్యోతి ప్రజ్వలనతో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటర్‌రెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ దిల్‌రాజ్,ఎండీ డాక్టర్ హరీశ్ ప్రారంభించారు.ఆ తర్వాత గద్దర్ అవార్డులపై ప్రత్యేక సావనీర్‌ను ఆవిష్కరించారు. సిఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఎన్‌టిఆర్ నేషనల్ ఫిల్మ్ అవార్డును నందమూరి బాలకృష్ణ, పైడీ జయరాజ్ ఫిల్మ్ అవార్డును మణిరత్నం(ఇండియన్ ఫిల్మ్ పర్సనాలిటీ),బిఎన్‌రెడ్డి ఫిల్మ్ అవార్డు సుకుమార్(డైరెక్టర్), నాగిరెడ్డి,చక్రపాణి ఫిల్మ్ అవార్డు అట్లూరి పూర్ణచందర్‌రావు, కాంతారావు ఫిల్మ్ అవార్డు విజయదేవరకొండ, రఘుపతి వెంకయ్య అవార్డును యెందమూరి వీరేంద్రనాథ్ అందుకున్నారు.

**సిఎం రేవంత్‌రెడ్డి అనుమతితో పుష్ప డైలాగ్ చెప్పిన అల్లు ఆర్జున్**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుమతితో స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ పుష్ప2 సినిమాలోని డైలాగ్‌ను చెప్పారు. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో ఖపుష్ప 2: ది రూల్ఖ చిత్రానికి గాను అల్లు అర్జున్ ఉత్తమ నటుడిగా పురస్కారాన్ని అందుకున్నారు. నందమూరి బాలకృష్ణ ఎన్టీఆర్ నేషనల్ అవార్డును స్వీకరించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు అవార్డులు అందజేశారు. అవార్డు స్వీకరించిన అనంతరం అల్లు అర్జున్ మాట్లాడుతూ, ఉత్తమ నటుడిగా గద్దర్ ఫిల్మ్ అవార్డును అందుకున్నందుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ పురస్కారాన్ని తన అభిమానులకు అంకితమిస్తున్నట్లు ప్రకటించారు.గద్దర్ అవార్డు వేడుకను నిర్వహించిన తెలంగాణ ప్రభుత్వానికి నా కృతజ్ఞతలు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి, నిర్మాత దిల్‌రాజుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ అవార్డు నాకు దక్కడానికి ముఖ్య కారణం దర్శకుడు సుకుమార్. ఆయన వల్లే ఇది సాధ్యమైంది. పుష్ప 2 టీమ్ మొత్తానికి థాంక్స్ అని తెలిపారు.పుష్ప 1 చిత్రాన్ని హిందీలో విడుదల చేయమని దర్శకుడు రాజమౌళి చెప్పకపోయి ఉంటే ఇంతటి ఆదరణ దక్కేది కాదు. ఈ సందర్భంగా ఆయనకు నా ప్రత్యేక ధన్యవాదాలు. పుష్ప 2 చిత్రానికి నేను అందుకుంటున్న తొలి అవార్డు ఇది, అందుకే ఇది నాకు చాలా ప్రత్యేకం అని అల్లు అర్జున్ పేర్కొన్నారు. ఈ వేడుక ప్రతి ఏటా జరగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఇంకా మాట్లాడుతూ, ఇది సినిమా అవార్డు వేడుక కాబట్టి సినిమాలో నుంచి ఒక డైలాగ్ చెబుతానంటూ, ముఖ్యమంత్రి, ఇతర పెద్దల అనుమతి కోసం వారి వైపు చూశారు. అందుకు ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి "గో ఎహెడ్" అంటూ వెంటనే అంగీకరించారు. దీంతో అల్లు అర్జున్ "నా బిడ్డ మీద ఒక్క గీటు పడ్డా..." అనే డైలాగ్ చెప్పారు. చివరలో జై తెలంగాణ, జై హింద్ అంటూ ముగించారు. ఈ వేడుకలో పలు విభాగాల్లో అవార్డులను ప్రకటించారు. ఉత్తమ నటిగా నివేదా థామస్ ఎంపికయ్యారు. 2024 సంవత్సరానికి గాను కల్కి చిత్రానికి దర్శకత్వం వహించిన నాగ్ అశ్విన్ ఉత్తమ దర్శకుడిగా పురస్కారం అందుకున్నారు. చారిత్రక కథాంశంతో తెరకెక్కిన రజాకార్ చిత్రం ఉత్తమ చారిత్రాత్మక చిత్రంగా నిలవగా, కమిటీ కుర్రోళ్లు ఉత్తమ తొలి చిత్రంగా అవార్డును దక్కించుకుంది. డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క చేతుల మీదుగా పలువురు అవార్డులు అందుకున్నారు.2014 నుంచి 2024 వరకు ప్రభుత్వం ఇటీవల అవార్డులు ప్రకటించింది. ఒక్కో ఏడాదికిగానూ మూడు చొప్పున సినిమాలను విజేతలుగా ఎంపిక చేశారు. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌కు పుష్ప 2 కుగాను ఉత్తమ నటుడిగా ఎంపికయ్యారు. ఇక ఎన్టీఆర్ అవార్డ్‌ను నందమూరి బాలకృష్ణకు దక్కింది. అవార్డ్‌తోపాటు క్యాష్ ప్రైజ్, ప్రశంస పత్రం కూడా ప్రభుత్వం ఇచ్చింది. ఈ అవార్డుల కార్యక్రమానికి నందమూరి బాలకృష్ణ, అల్లు అర్జున్, విజయ్ దేవరకొండ హాజరయ్యారు. బాలయ్య సంప్రదాయ దుస్తుల్లో రాగా, బన్నీ బ్లాక్ అండ్ బ్లాక్ స్యూట్‌లో మెరిశారు. ఉత్తమ నటుడిగా బన్నీ, ఎన్టీఆర్ అవార్డ్ పురస్కారాన్ని బాలయ్యకు ఈ కార్యక్రమంలో పురస్కారం అందుకున్నారు.

**కళలకు చావులేదు: బాలకృష్ణ:** కళలకు చావులేదు తెలంగాణ ముద్దుబిడ్డ గద్దర్ పేరుమీద ఒక దళిత కుటుంబంలో పుట్టి ప్రపంచవ్యాప్తంగా పేరుగాంచిన గద్దర్ పేరుమీద, 96లో ఎన్‌టిఆర్ నేషనల్ అవార్డును ప్రారంభించగా ఎంతోమంది అందుకున్నారని గుర్తుచేశారు. రాష్ట్రాలు వేరైనా మన అంతరంగాలు ఒకటేనని, యాసలు వేరైనా మన భాష తెలుగు భాష అని పేర్కొన్నారు. మొట్టమొదటిసారిగా అవార్డు ఇచ్చిన తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.



నటుడు విజయదేవరకొండకు పురస్కారం అందిస్తున్న తెలంగాణ సిఎం రేవంత్

## అవినీతిపరులపై కొరడా, రుజువైతే చర్యలు తప్పవు

### ఐవీఆర్ఎస్ ప్రజాభిప్రాయ సేకరణపై సమీక్షలో సీఎం చంద్రబాబు

**విజయవాడ, జూన్ 14,ప్రభాతవార్తప్రతినిధి:** ఏ శాఖలో, ఎక్కడ, ఎవరు అవినీతికి పాల్పడినా సహించేది లేదని, జీరో కరెప్షన్ దిశగా రాష్ట్రంలో పాలనా వ్యవస్థను నిర్మించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఎక్కడ అవినీతి జరుగుతుందో అక్కడ ప్రధానంగా దృష్టి పెట్టి విచారణ జరపాలన్నారు. అవినీతి రుజువైతే తక్షణం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఏడాది పాలనపై ప్రజల నుంచి వివిధ ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలపై వ్యక్తమైన అభిప్రాయాలపై శనివారం ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వంపై అత్యధిక స్థాయిలో సంతృప్తి వ్యక్తమైనట్టు ఐవీఆర్ఎస్, సీఎస్‌డీఎస్ ప్రజాభిప్రాయ సేకరణలో వెల్లడైందన్నారు.అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రజాభిప్రాయ సేకరణపై టెక్నికల్ ఆడిటింగ్ జరపాలని సమస్యలు ఉన్న చోట సంతృప్తి పెంచేలా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు. సంక్షేమం, ఉద్యోగాలకల్పన, రహదారులు వంటి 10 ముఖ్యమైన ప్రజా సమస్యలకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి వాటి పరిష్కారానికి కృషి చేయాలని చెప్పారు. వర్క్ ఫ్రమ్ హోమ్, పెట్టుబడుల రాక, నైపుణ్య శిక్షణతో ఎంతమందికి ఉద్యోగాలు వచ్చాయో తెలియజేయాలన్నారు. 175 నియోజకవర్గాల్లో జాబ్ మేళాలు నిర్వహించడంతో పాటు, ఆగస్ట్ 15 కల్లా అన్ని సేవలను వాట్సప్ గవర్నెన్స్ మన మిత్ర కింద అందించాలని స్పష్టం చేశారు. ప్రజాభిప్రాయం ఇలా ఉంది పింఛన్ల పింపిణీ సైఅవినీతి లేదని 85 శాతం మంది, ఇంటిదగ్గరే ఇస్తున్నారని 87.8 శాతం, ఉద్యోగుల ప్రవర్తన బావుందని 83.9 శాతం మంది ఐవీఆర్ఎస్ ద్వారా అభిప్రాయం వ్యక్తం చేశారు. సీఎస్‌డీఎస్ ఫీల్డ్ సర్వేలో లబ్ధిదారులను నేరుగా కలిసి ప్రశ్నించగా...పింఛన్ల పింపిణీలో అవినీతి లేదని 93.9 శాతం మంది, ఇంటిదగ్గరే ఇస్తున్నారని 93.3 శాతం, ఉద్యోగుల ప్రవర్తన బావుందని 73.3 శాతం మందిపర్వాలేదు అని 23.1 శాతం మంది చెప్పారు.అన్నక్యాంటీనుల విషయంలోపరిశుభ్రంగా ఉన్నాయని 80.5 శాతం, ఆహారం నాణ్యత బావుందని 79.3 శాతం, సమయపాలన పాటిస్తున్నారని 80.8 శాతం మంది ఐవీఆర్ఎస్ ద్వారా చెప్పారు.ఆస్పత్రులు ఇతర సేవలు గమనించినప్పుడు క్వాలిటీ చెకప్‌పై 68.4 శాతం, రక్త పరీక్షలపై 55 శాతం, ఉచిత మందుల పంపిణీపై 65.5 శాతం, సిబ్బంది ప్రవర్తనపై 71.3 శాతం సంతృప్తి వ్యక్తం చేశారు. మున్సిపల్ సేవలుకు వచ్చే సరికి రోజూ చెత్త సేకరణపై 68.1 శాతం, 24 గంటల్లో చెత్త డంప్ తరలింపుపై 57 శాతం సంతృప్తి చెందారు.నాణ్యత బావున్నాయని భక్తులు చెప్పారు.

# సుపరిపాలనలో తొలి అడుగు

>> యూనిట్లు ఏర్పాటుకు ఆలోచన చేస్తున్నామని చెప్పారు.రాష్ట్రంలో పంటల సాగు విషయంలో రైతులను కొత్త సాగు పద్ధతుల వైపు తీసుకువెళ్లాలని సిఎం సూచించారు. టెక్నాలజీ ఉపయోగాలు రైతులకు వివరించి వారిని ప్రోత్సహించాలన్నారు. ఏప పంటలకు ఎంత మొత్తంలో రసాయన ఎరువులు, పురుగు మందులు వాడుతున్నారు వాటి ప్రభావం వంటి అంశాలపై సమాచారం సేకరించాలన్నారు. మితిమీరిన స్థాయిలో రసాయన ఎరువులు, పురుగుమందులు వాడకం వల్ల కలిగే దుష్ఫలితాలను వివరించాలన్నారు. పంజాబ్ వంటి రాష్ట్రాల్లో విపరీతంగా పురుగు మందులు వాడడం వల్ల క్యాన్సర్ రోగుల సంఖ్య పెరిగిందన్నారు..ఇది ఎంతో ప్రమాదకరం అన్నారు. పురుగు మందులతో పాటు డ్రోన్ల ద్వారా లిక్విడ్ రూపంలో ఎరువులను పిచికారీ చేసే విధానాలను అమలు చేయాలన్నారు. తద్వారా తక్కువ ఎరువులు, పురుగు మందులతో సాగు సాధ్యం అవుతుందని సిఎం అన్నారు.

**అన్నదాత సుఖీభవ కార్యక్రమం:** ప్రజలకు మనం ఏం చేశామో చెప్పడంతో పాటు వైఎస్సార్సీపీ దుష్ప్రచారాల్ని కూడా తిప్పికొట్టాలని చంద్రబాబు సూచించారు. కూటమి ప్రభుత్వ ఏడాది విజయాల్ని తట్టుకోలేని ప్రత్యర్థులు మహిళల్ని అవమానిస్తున్నారని ఆరోపించారు. వారిపై భౌతికదాడులకు దిగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నెల 20న అన్నదాతసుఖీభవ కార్యక్రమం ప్రారంభించనున్నట్లు తెలిపారు. తల్లికి వందనం నిధులు జమవుతుండడంతో సర్వత్రా సంతృప్తి వ్యక్తమవుతోందని వెల్లడించారు. రోజూ పార్టీ కార్యక్రమాలకు కొంత సమయం కేటాయించాలని, ప్రజలతో కలుపుగోలుగా మెలగాలని ఎమ్మెల్యేలకు చంద్రబాబు సూచించారు. కార్యకర్తల్ని నాయకులుగా తీర్చిదిద్దుతామన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వాళ్లు చేసిన సేవలు వెలకట్టలేనివని అభివర్ణించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుంటూ, సంక్షేమ కార్యక్రమాల్ని అమలు చేస్తున్నామని వివరించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం విచ్చలవిడిగా అప్పులు చేసి రాష్ట్రాన్ని సంక్షోభంలోకి నెట్టినా ముఖ్యపథకాలన్నీ అమలు చేస్తున్నట్లు తెలిపారు. 67.27 లక్షల మంది విద్యార్థులకు తల్లికి వందనం కింద పది వేల కోట్లు విడుదల చేశాం. గత ప్రభుత్వం 42 లక్షల మందికే పథకాన్ని వర్తింపజేసింది. మనం 25 లక్షల మందికి అదనంగా ఇస్తున్నాం. వైఎస్సార్సీపీ కంటే రూ.3205 కోట్లు అదనంగా ఖర్చుచేశాం. నలుగురు పిల్లలున్న మహిళలకు రూ.52,000ల చొప్పున ఖాతా దారుల అకౌంట్లలో జమవుతున్నాయి. కానీ బుద్ధి, జ్ఞానం లేకుండా వైఎస్సార్సీపీ వాళ్లు సర్కార్‌పై విమర్శలు చేస్తున్నారు. కూటమిప్రభుత్వం చేసే ప్రతిమంచి పనిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని చంద్రబాబు వ్యాఖ్యానించారు. యోగాంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా రెండు కోట్ల మందితో నిర్వహించాలని సంకల్పిస్తే 2.21 కోట్ల మంది రిజిస్ట్రేషన్లు చేసుకున్నారని చంద్రబాబు పేర్కొన్నారు. ఏపీని ప్రపం చపటంలో నిలిపేందుకు చేపట్టిన ఉద్యమమని చెప్పారు. విశాఖలో ఐదు లక్షల మందితో ప్రపంచ యోగా దినోత్సవం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఇందులో మూడురోజులు పాల్గొంటే సర్టిఫికేట్ ఇస్తామని తెలి పారు. రాష్ట్రవ్యాప్తంగా యోగా సన్నద్ధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు పార్టీ నేతలు, కార్యకర్తలు వాటిలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అన్న క్యాంటీన్ల ద్వారా నాలుగుకోట్ల భోజనాలు సరఫరా చేసినట్టు సిఎం వివరించారు.

# మామిడి రైతుకు ప్రభుత్వం అండ

>> ఆధారపడి జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం రూ.3 వేల కోట్లుతో నిధి ఏర్పాటు చేసినట్లు చెప్పినప్పటికీ ఏ పంటకూ గిట్టుబాటు ధర కల్పించలేదన్నారు. వైసిపి ప్రభుత్వం మామిడి రైతులకు ఒక్క రూపాయి అధనంగా చెల్లించలేదన్నారు. మామిడి పంటకు గిట్టుబాటు ధర రూ.8/-లు కాగా ప్రభుత్వం 2018లో రూ.2.50/-లు అధనంగా చెల్లించినట్లు గుర్తు చేసిన ఆయన ప్రస్తుతం మరో రూ.4/-లు అధనంగా చెల్లించనున్నట్లు తెలిపారు. మామిడి రైతు వద్ద గల చివరి మామిడికాయ వరకు కొంటామని, అధైర్యపడవద్దన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 44 ఫ్యాక్టరీలు వున్నాయనీ, ఇప్పటి వరకు 22 మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేసినట్లు తెలిపారు. రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించినట్లయితే మార్కెట్లో మంచి ధర లభించగలదన్నారు. ఈ క్రమంలో ఎంఎల్ఏ పులివర్తి నాని మాట్లాడుతూ హిందూ దేవాలయాలలోని అన్నదానం కార్యక్రమాలలో టెట్రా ప్యాకెట్స్ ద్వారా మామిడి జ్యూస్‌ను అందించగలిగితే విదేశాలకు ఎగుమతి చేయవలసిన అవసరం వుండదని అన్నారు. ఫ్యాక్టరీ యజమానులు సిండికేట్ కావడం ద్వారా రైతులకు ధర గిట్టుబాటు కావడం లేదని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. గత 50 ఏళ్ళలో ఏ ప్రభుత్వం కూడా మామిడి రైతులకు అధనంగా చెల్లించిన దాఖలాలు లేవన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నప్పటికీ రైతులకు అదనపు సాయం అందించడంలో ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ వున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో మంత్రి స్పందిస్తూ స్పందిస్తూ మ్యాంగో ఫ్యాక్టరీ యజమానులు సిండికేట్ అయితే కఠిన చర్యలు తప్పవని తేల్చిచెప్పారు. ఈ సమావేశంలో ఎంపి దగ్గుమళ్ళ ప్రసాదరావు, పూతలపట్టు ఎంఎల్ డాక్టర్ మురళీమోహన్, చిత్తూరుఎంఎల్ఏ గురజాల జగన్‌మోహన్, కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, హార్టీ కల్చర్, సెరికల్చర్ డైరెక్టర్ శ్రీనివాసులు, జాయింట్ కలెక్టర్ శుభ ం బన్సల్, ఆర్‌డిఓ రామ్మోహన్, డిఎఓ దరశదరామిరెడ్డి, ఎంపిఎంఐసి సతీష్, ఉద్యానవన అధికారి శివకుమారి, తదితరులు

# ఐదుగురు సభ్యుల కమిటీ

>> దర్యాప్తు కొనసాగుతుంది. త్వరలో నివేదిక వస్తుంది. అప్పుడు బాధ్యులపై చర్యలు తీసుకుంటాం. ప్రయాణికుల భద్రతను మెరుగుపరచడానికి అవసరమైన ప్రతిదాన్ని ఎటువంటి సంకోచం లేకుండా మెరుగుపరుస్తామని కేంద్రమంత్రి అన్నారు. విమాన ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు అన్ని విధాలుగా సహాయం చేసే ప్రక్రియను సులభతరం చేయాలని ఎయిర్ ఇండియాకు సూచించామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. డీఎన్ఏ పరీక్ష తర్వాత మృతదేహాలను సంబంధిత కుటుంబాలకు అందజేస్తున్నామని పేర్కొన్నారు. ఈ ప్రక్రియ త్వరలో పూర్తవుతుందని ఆశిస్తున్నామన్నారు. ప్రాణాలు కోల్పోయిన వ్యక్తుల కథనాలు చాలా హృదయ విదారకంగా ఉన్నాయని విచారం వ్యక్తం చేశారు. అహ్మదాబాద్ విమాన ప్రమాదం కూలిన ఘటనలో 241 మంది మృతి చెందడం యావత్ దేశాన్ని కుదిపేసింది. గత రెండు రోజులు చాలా కష్టంగా గడిచాయి. ఈ దుర్ఘటనలో తమ ప్రియమైన వారిని కోల్పోయిన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి. నేను కూడా వ్యక్తిగతంగా నా తండ్రిని రోడ్డు ప్రమాదంలో కోల్పోయాను. కాబట్టి కొంతవరకు విమాన ప్రమాద మృతుల కుటుంబ సభ్యులు అనుభవిస్తున్న బాధ, వేదనను నేను అర్థం చేసుకోగలను. సంఘటన గురించి తెలిసిన వెంటనే షాకయ్యాను. వెంటనే వ్యక్తిగతంగా ఘటనాస్థలికి చేరుకున్నాను. అప్పటికే గుజరాత్ ప్రభుత్వం సహాయక చర్యలు చేస్తోంది. విమాన ప్రమాదాలను పరిశీలించడానికి ప్రత్యేకంగా ఏర్పడిన ఎయిర్ క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో దర్యాప్తు చేపడుతోందని రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఏఏఐబీ ద్వారా జరుగుతున్న సాంకేతిక దర్యాప్తు నుంచి ఒక ముఖ్యమైన పురోగతి ఏంటంటే, శుక్రవారం సాయంత్రం 5 గంటలకు బ్లాక్ బాక్స్ ను ఘటనాస్థలి నుంచి స్వాధీనం చేసుకోవడమేనన్నారు. బ్లాక్ బాక్స్ ను డీకోడ్ చేసిన తర్వాత ఏం జరిగిందనేది పూర్తిగా తెలుస్తుందన్నారు. బ్లాక్ బాక్స్ లో ఏముందో తెలుసుకునేందుకు తాము ఆతృతగా ఎదురుచూస్తున్నామని పేర్కొన్నారు. ప్రత్యేక అధికారులతో, వివిధ రంగాలకు చెందిన నిపుణులతో ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేశామని చెప్పారు. అహ్మదాబాద్ విమానాశ్రయం నుంచి 2 కి.మీ దూరం వెళ్లిన తర్వాత 650 అడుగుల ఎత్తులో ఉన్నప్పుడే విమానం కూలిపోయినట్లు పౌరవిమానయాన శాఖ కార్యదర్శి సమీర్ కుమార్ సిన్హా పేర్కొన్నారు. గురువారం మధ్యాహ్నం 1.39 గంటలకు పైలట్ అహ్మదాబాద్ ఏటీసీకి మేడే కాల్ ఇచ్చారు. అంటే పూర్తి అత్యవసర పరిస్థితి అని తెలియజేశారు. ఏటీసీ ప్రకారం విమానాన్ని సంప్రదించడానికి ప్రయత్నించినప్పుడు అటు నుంచి ఎటువంటి స్పందన రాలేదు. సరిగ్గా 1 నిమిషం తర్వాత ఈ విమానం ఎయిర్ పోర్టు నుంచి 2 కి.మీ దూరంలో ఉన్న మేఘానినగర్ లో కూలిపోయింది. అప్పుడు విమానాన్ని నడుపుతున్న పైలట్లు కెప్టెన్ సుమిత్ సభర్వాల్, క్లైవ్ సుందర్. బోయింగ్ 787 విమానానికి ప్రమాదాల చరిత్ర లేదు. ఈ దుర్ఘటనకు ముందు ఎటువంటి ప్రమాదం లేకుండా పారిస్‌దిల్లీఅహ్మదాబాద్ సెక్టార్ ను పూర్తి చేసింది. ప్రమాదం కారణంగా మధ్యాహ్నం 2.30 గంటలకు అహ్మదాబాద్ రన్ వేను మూసివేశాం. అన్ని ప్రోటోకాల్ లను పూర్తి చేసిన తర్వాత సాయంత్రం 5 గంటలకు పరిమిత విమానాల కోసం ఓపెన్ చేశారని సమీర్ మీడియాకు తెలిపారు.

## 20, 21 తేదీల్లో జరగాల్సిన డీఎస్సీ పరీక్షల తేదీల మార్పు

**విజయవాడ,జూన్ 14,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌ప్రభుత్వం జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని నిర్ణయించినది. ఈ నేపథ్యంలో జూన్ 20, 21 తేదీల్లో జరగాల్సిన డీఎస్సీ పరీక్షల తేదీలను మార్పు చేస్తున్నట్లు మెగా డీఎస్సీ కన్వీనర్ ఎం.వి.కృష్ణా రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. యోగా డే సందర్భంగా పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులను దృష్టిలో ఉంచుకుని వారి రాకపోకలకు అంతరాయం కలగకూడదనే ఉద్దేశంతో ఈ పరీక్షల తేదీలు మార్చినట్లు తెలిపారు. ఈ అభ్యర్థులకు జూలై 1, 2 తేదీల్లో పరీక్ష నిర్వహిస్తామని, దీనికి సంబంధించి పరీక్షా కేంద్రాలు, పరీక్ష తేదీలను మార్చిన హాల్ టిక్కెట్లు 25వ తేదిన వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు ఈ విషయాన్ని గమనించి మార్చిన హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకొని వాటి ప్రకారం పరీక్షలకు హాజరు కావాల్సిందని మెగా దీఛిది-2025 కన్వీనర్ ఎం.వికృష్ణారెడ్డి కోరారు.

## నెల్లూరు జిల్లాలో హవాలా డబ్బు రూ.3కోట్లు పట్టివేత

>>గుమస్తా ఫోన్ స్విచ్ ఆఫ్ కావడంతో కంగారు చెందిన వ్యాపారి తనకున్న పలుకుబడితో జిల్లా పోలీసు యంత్రాంగానికి ఈ భారీ నగదు చోరీకి గురైనట్లు ఫిర్యాదు చేశారు. వ్యాపారి దగ్గర పనిచేస్తున్న కారు డ్రైవర్, గుమస్తా తమ అనుచరులకు ముందుగానే సమాచారం ఇవ్వడంతో పథకం ప్రకారం ఈ కారును కడప జిల్లా నుంచి నాలుగు కారులు వెంబడిస్తూ జిల్లా సరిహద్దు ప్రాంతం వద్ద నగదు తరలివస్తున్న వాహనాన్ని అటకాయించినట్లు సమాచారం. 4.50కోట్ల రూపాయలను కాజేసిన ముఠా సరిహద్దు ప్రాంతంలోని అటవీ ప్రాంతంలో సంచరిస్తూ కారును బాట, సింగనపల్లి ప్రాంతంలోని రహదారిపై వదలి వెళ్ళారు. వ్యాపారి ఫిర్యాదు మేరకు జిల్లా పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈచోరీ వ్యవహారంపై విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు.ఇద్దరు డియస్పీలు, 3సిఐలు, ఆరు మంది పోలీసులతో విస్తృతంగా నిందితుల ఆచూకీకి గాలింపు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా 5మంది నిందితులను గత రాత్రి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరి నుండి 3కోట్లరూపాయలుపైగా హవాలా నగదును స్వాధీనం చేసుకున్నారు. మండలంలోని సింగనపల్లి, భీమవరం రెవెన్యూ కార్యదర్శులు రాజశేఖర్, నవీన్‌ల సమక్షంలో ఉన్నతాధికారులు ఈ డబ్బును పంచనామా నిర్వహించి స్వాధీనం చేసుకున్నారు. వ్యాపారి 4.50కోట్లు రూపాయలు చోరీ జరిగిందని ఫిర్యాదు అందగా నిందితుల నుండి 3కోట్ల రూపాయలు మాత్రమే లభ్యమైంది. దీంతో జిల్లా పోలీస్ యంత్రాంగం ఈహవాలా తాలూకా నగదు వ్యవహారం ఎంతకాలం నుండి జరుగుతుందని ఏ వ్యాపార పరంగా ఈ లావాదేవీలు జరుగుతున్నాయని లోతైన సమాచారం కోసం పోలీసుల అదుపులో ఉన్న నిందితులను విచారిస్తున్నట్లు సమాచారం. మొత్తంగా జిల్లా సరిహద్దు ప్రాంతంలో ఉన్న మర్రిపాడు పోలీస్‌స్టేషన్ వేదికగా ఈ వ్యవహారం జరగడం జిల్లాలో తొలిసారిగా నెల్లూరు-ముంబాయి రహదారిపై జిల్లా సరిహద్దు ప్రాంతంలో ఈ వ్యవహారం చోటు చేసుకోవడంతో జిల్లా వ్యాప్తంగా ఈ వ్యవహారం పట్టివేత పై తీవ్ర స్థాయిలో చర్చలు జరుగుతున్నాయి. ఈ వ్యవహారానికి సంబంధించిన విషయాలన్నింటిని జిల్లా పోలీస్ యంత్రాంగం అత్యంత గోప్యంగా ఉంచింది. **సమాచారం ఇవ్వని పోలీసు అధికారులు:** హవాలా తాలూకా భారీ నగదు రవాణా, పట్టివేతపై పోలీసు అధికారుల ద్వారా సమాచారాన్ని సేకరించేందుకు విలేకర్లు ప్రయత్నించగా వారు స్పందించకపోవడం గమనార్హం.



గద్దర్ అవార్డులను సంగీత దర్శకుడు కీరవాణి, పాటల రచయిత చంద్రబోస్‌కు ప్రదానం చేస్తున్న తెలంగాణ సిఎం రేవంత్

# 'నీట్'లో మెరిసిన తెలుగు సత్తా

>> ర్యాంక్ సాధించగా, మధ్యప్రదేశ్‌కు చెందిన ఉత్కర్ష్ రెండో ర్యాంక్, మహారాష్ట్రకు చెందిన కృషంగ్ జోషి మూడో ర్యాంక్‌ను సాధించారు. దిల్లీకి చెందిన అవికా అగర్వాల్ మహిళల విభాగంలో ఆలిండియా మొదటి ర్యాంకును దక్కించుకుంది. నీట్-2025 ఫలితాల్లో తెలుగు రాష్ట్రాల విద్యార్థులు కూడా తమ సత్తాచాటారు. తెలంగాణకు చెందిన కాకర్ల జీవన్ సాయి కుమార్ 18వ ర్యాంకు సాధించగా.. ఏపీకి చెందిన దర్భాకార్తీక్‌రామ్ 19వ ర్యాంకు సొంతం చేసుకున్నాడు. తెలంగాణకు చెందిన షణ్ముఖ్ నిషాంత్ 37వ ర్యాంక్, మంగారి వరుణ్ 46వ ర్యాంక్, యండ్రపాటి షణ్ముక్ 48వ ర్యాంకు సాధించాడు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కొడవటి మోహిత్ శ్రీరామ్ 56వ ర్యాంకు, దేసిన సూర్యచరణ్ 59వ ర్యాంక్, పొదిలపు అవినాశ్ 64వ ర్యాంకు, యర్రా సమీర్‌కుమార్ 70వ ర్యాంకు, తుమ్మూరి శివ మణిదీప్ 92వ ర్యాంకు దక్కించుకున్నారు. తెలంగాణకు చెందిన బిదీష మాఝి 95వ ర్యాంక్ సాధించింది. విద్యార్థుల ఈమెయిల్స్‌కు స్కోర్‌కార్డులను ఎన్‌టిఏ పంపుతోంది. విద్యార్థులు తమ వ్యక్తిగత లాగిన్ ద్వారా కూడా ఫలితాలు తెలుసుకునే అవకాశం కల్పించారు. నీట్-2025 యూజీ పరీక్షను మే 4న దేశ వ్యాప్తంగా 566 నగరాల్లో 13 భాషల్లో నిర్వహించారు. దేశ వ్యాప్తంగా 5468 కేంద్రాల్లో పరీక్షలను నిర్వహించారు. పరీక్షలకు దేశ వ్యాప్తంగా 22,76,069 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారిలో 9,65,996 మంది బాలురు ఉండగా.. 13,10,062 మంది బాలికలు ఉంటే 11 మంది థర్డ్ జండర్ వారున్నారు.పరీక్షలకి 22,09,318 మంది హాజరు కాగా వారిలో 12,36,531 మంది అర్హత సాధించినట్టు ఎన్‌టీఏ ప్రకటించింది. అందులో తెలంగాణ నుంచి 72,094 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 70,259 మంది పరీక్షకి హాజరయ్యారు. పరీక్ష రాసిన వారిలో 41,584 మంది అర్హత సాధించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి 59,219 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 57,934 మంది పరీక్షలకి హాజరయ్యారు. అందులో 36,776 మంది అర్హత సాధించినట్టు ఎన్‌టీఏ ప్రకటించింది.

# నీట్ ఫలితాలలో తిరుమల విజయకేతనం

### ఏపీ స్టేట్ ఫస్ట్ ర్యాంక్‌తో పాటు ఆలిండియా 19వ ర్యాంక్

### తిరుమల విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమల రావు



**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో, జూన్ 14 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా నిర్వహించిన మెడికల్ ప్రవేశ పరీక్ష నీట్‌లో తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి రూరల్ కాతేరు తిరుమల ఐఐటి మెడికల్ అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి ఓపెన్ క్యాటగిరిలో డి కార్తీక్ రామ్ కిరిటీ ఆలిండియా 19 ర్యాంకుతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మొదటి ర్యాంక్ సాధించాడని తిరుమల విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమల రావు తెలిపారు.వివిధ క్యాటగిరిలలో కె ఈప్సిత్ కశ్యప్12వ ర్యాంకు,డి కార్తీక్ రామ్ కిరీటి 18 వ ర్యాంకు, డి సాహితి 32వ ర్యాంకు, కేవివి నాగసాయి పవన్ 154 వ ర్యాంకు,యమ్ సూర్య సంతోష్ రెడ్డి 880 వ ర్యాంకు, ఎల్ అభిషేక్ 888 వ ర్యాంకు సాధించారని 310 మంది పైన విద్యార్థులు ఎంబిబిఎస్ సీట్లు సాధించగలరని తిరుమల రావు తెలిపారు.ఈ విజయాలకు కారణమైన అధ్యాపకులను, విద్యార్థులను ఆయన అభినందించారు.

## జి-7 సదస్సుకు ప్రధాని మోడీ

>> వేత్తలతో సమావేశం అవుతారని విదేశాంగశాఖ వెల్లడించింది. భారత్ సైప్రస్‌దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతంచేసేందుకు మోడీ పర్యటన దోహదంచేస్తుందని, యూరోపియన్‌యూనియన్, మధ్యప్రాచర్యంలో భారత్ సంబంధాల పెరుగుదలకు సైప్రస్ పర్యటన తోడవుతుందని ప్రకటించింది. తర్వాత ఈనెల 16,17 తేదీల్లోజరిగే జి7 సదస్సుకు హాజరయ్యేందుకు కెనడాలోని కననాస్కిస్‌కు వెళతారు. కెనడా ప్రధాని మార్క్ కార్నీ ఆహ్వానంమేరకు ఈ పర్యటన జరుగుతున్నది. జి7 సదస్సులో ప్రధాని పాల్గొనడం వరుసగా ఏడు జి7 సమావేశాల్లో పాల్గొన్నట్లవుతుంది. ఇంధన భద్రత, కృత్రిమ మేథ,క్వాంటమ్ టెక్నాలజీలకు సంబంధించి మోడీ ప్రసంగాలుచేస్తారు. వీటితో పాటే ప్రస్తుతం ప్రపంచదేశాల్లో సంభవించిన భౌగోళిక ఘర్షణలపైనా ప్రస్తావనకు వస్తుంది. కెనడాభారత్‌లమధ్య సంబంధాలు ఇటీవలి కాలంలో దెబ్బతిన్న సంగతి తెలిసిందే. కొత్తగా ప్రధాని ఎన్నికజరిగి మార్క్‌ఆర్నీ ఎన్నికయిన తర్వాతభారత్‌తోసంబంధాల పునరుద్ధరణకు ఆసక్తిచూపించారు. హర్‌దీప్‌సింగ్‌నిజ్జర్ హత్య కేసుకు సంబంధించి భారత్‌పై ఆనాటి ప్రధాని జస్టిన్‌ట్రూడోచేసిన వ్యాఖ్యలతోనే రెండుదేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. కెనడా సదస్సు అనంతరం 18వ తేదీ ప్రధాని క్రోయేషియాలో పర్యటిస్తారు. అక్కడ ప్రధాని ఆంద్రెజ్ ప్లెకోవిక్‌తో ద్వైపాక్షిక భేటీ అవుతారు. ఆ తర్వాత ఆదేశ అధ్యక్షుడు జోరన్ మిల నోవిక్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకుంటారు. యూరోపియన్ యూనియన్ భాగస్వామ్య దేశాలతో భారత్ సంబంధాల పటిష్టతకు క్రోయేషియా పర్యటన నిలువుటద్దంగా నిలుస్తుందని విదేశాంగప్రతినిధి రణదీప్‌జైస్వాల్ పేర్కొన్నారు.

# 'వందనం' జమ

>> ఎడ్యుకేషన్ డైరక్టర్ కృతికా శుక్లా, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు, సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరక్టర్ బి.శ్రీనివాసరావు, గ్రామ, వార్డు సచివాలయాల శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్, కమిషనర్ శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 15-06-2025, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
జ్యేష్ఠ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, కృష్ణ పక్షం
చవితి మ.3.48
శ్రవణ రా.12.58
వర్జ్యం తె.5.00-ఉ.6.37
దు.సా.4.53.5.45
శుభసమయం :ఉ.7.30-8.15
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** కుటుంబసభ్యులతో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకొంటారు. ఆస్తి వివాదాలు తీరి ఊరటచెందుతారు.

**వృషభం:** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. రుణబాధలు తీరి ఊరటచెందుతారు.

**మిథునం:** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**కర్కాటకం :** కుటుంబ సభ్యుల నుండి సహాయ సహకారాలు అందుతాయి. పరిశోధనాత్మక విషయాలపై ఆసక్తి చూపుతారు.

**సింహం:** పట్టుదలతో కొన్ని ముఖ్యమైన వ్యవహారాలు పూర్తిచేస్తారు. భూ వివాదాలు కొంతవరకు చికాకు కలిగిస్తాయి.

**కన్య :** రుణ వత్తిడుల నుండి బయటపడతారు. బంధువులనుండి కీలక సమాచారం అందుకొంటారు.

**తుల :** భాగస్వామ్య వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. ఆరోగ్య సమస్యల నుండి బయటపడతారు.

**వృశ్చికం:** చేపట్టిన పనులు నిదానంగా పూర్తిచేస్తారు. నూతన కార్యక్రమాలలో విజయం సాధిస్తారు.

**ధనుస్సు:** అనుకోని అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకోండి. భూముల క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు.

**మకరం:** విలువైన వస్తు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. సేవాకార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**కుంభం:** దూరప్రాంతాల నుండి వచ్చిన వార్తవల్ల ఆనందంగా గడుపుతారు. ఆరోగ్య సమస్యల నుండి బయటపడతారు.

**మీనం :** దీర్ఘకాలిక సమస్యలు తీరి ఊరటచెందుతారు. విద్యార్థులు నూతన విద్యావకాశాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 15 - జూన్ - 2025




# అలయన్స్ క్లబ్ శరవణ ఆధ్వర్యంలో రక్తదానం



**కాకినాడ టౌన్ , జూన్ 14, ( ప్రభాతవార్త ) :** అలయన్స్ క్లబ్ కాకినాడ శరవణ ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ రక్త దాతలు దినోత్సవ సందర్భంగా రక్తదాన శిబిరం స్థానిక రోటరీ బ్లడ్ బ్యాంక్లో నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు యాళ్ళ రత్నరావు ముందుగా రక్తదానం చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు. క్లబ్ కార్యదర్శి దూళిపూడి రామకృష్ణ, జిల్లా ఛైర్మన్ పడాల సూర్యనారాయణ రెడ్డి, సభ్యులు కోలా సాయిబాబా, వి గోవింద్, జి జయసూర్య, బి వెంకట లచ్చారావు, ఎం సతీష్, యాళ్ళ గోపీకృష్ణలు రక్తదానం చేసి సేవా భావాన్ని చాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా గవర్నర్ పెంకే గోవిందరాజు హాజరై క్లబ్ సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. ప్రోగ్రామ్ ఛైర్మన్ టిఆర్ ఠాగూర్ మాట్లాడుతూ రక్తదానం ఒక మహత్తరమైన కార్యమని వివరించారు. పూర్వ జిల్లా గవర్నర్ కొవ్వూరి మునిరెడ్డి సభ్యులను అభినందించారు. క్లబ్ ఎక్స్టెన్షన్ ఛైర్మన్ దిలీప్ కుమార్ సదనాని ఈ కార్యక్రమం వెనుక ఉన్న ప్రణాళిక, లక్ష్యాలను వివరించారు. రోటరీ బ్లడ్ బ్యాంక్ డాక్టర్ పి కామరాజు మాట్లాడుతూ ఒక యూనిట్ రక్తం ముగ్గురి ప్రాణాలను రక్షించగలదని చెప్పారు. ఈ సందర్భంగా యక్కల వీరమోహన్ రావు, పి సేతు మాధవరావు, క్లబ్ కోశాధికారి దామిశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొని రక్తదాన ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు.

# రక్తదానంతో మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది : యోగా గురువు శ్రీనివాస్



**అంబాజీపేట , జూన్ 14, ( ప్రభాతవార్త ) :** రక్తదానం చేయడం వల్ల మనసులో ప్రతికూల ఆలోచనలు తగ్గి మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని యోగా గురువు ఆకుల శ్రీనివాస్ తెలిపారు.ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా అంబాజీపేట శ్రీ స్వామి వివేకానంద యోగా ఆశ్రమం,ఆయుర్వేదం ఫిజియోథెర్పీ ఆస్పత్రి ఆధ్వర్యంలో పలువురు యోగా మహిళలు అమలాపురం ప్రభుత్వ ఆస్పత్రిలో శనివారం రక్తదానం చేశారు. ఈ సందర్భంగా యోగా గురువు శ్రీనివాస్ మాట్లాడుతూ గర్భిణీలకు ప్రవస సమయంలోనూ, ఆపరేషన్ల సందర్భాల్లో రక్తం చాలా అవసరం అవుతుందన్నారు. మనిషి ప్రాణాలు కాపాడేందుకు ముందుకు వచ్చిన రక్తదాతలు ప్రశంసనీయులన్నారు. రక్తదానం చేసిన వెంటనే శరీరంలో కొత్త రక్త కణాలు ఉత్పత్తి ప్రారంభమవుతుందన్నారు. 18 నుంచి 20 ఏళ్లు నిండిన ఆరోగ్యవంతమైన యువకులు రక్తదానం చేయవచ్చన్నారు. తన ఆధ్వర్యంలో ఇప్పటి వరకు 28 వేల మందికి పైగా రక్తదానం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ కె. శంకరరావు, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ పి.అన్నపూర్ణ, దొడ్డ కాశి, సిహెచ్. రాజశేఖర్, వెలుగట్ల నరేష్, యోగా ఆశ్రమం సిబ్బంది పాల్గొన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్ అవినీతిపై విచారణ



**పిఠాపురం , జూన్ 14, ( ప్రభాతవార్త ) :** పిఠాపురం మండలం బి.కొత్తూరు గ్రామంలో ఉపాధి హామీ పథకం,ఫీల్డ్ అసిస్టెంట్ అవినీతిపై గ్రామస్తుల సమక్షంలో డ్వామా ఏపీడి వసంత మాధవి శనివారం విచారణ చేపట్టారు.ఈ సందర్భంగా ఏపీడి మాట్లాడుతూ వీరభద్రరావు అనే ఫీల్డ్ అసిస్టెంట్ పై వచ్చిన అభియోగంపై విచారణ చేపట్టడం జరిగిందని, ఇందులో భాగంగానే ఫిర్యాదు దారులు, గ్రామస్థులు ఇచ్చిన స్టేట్మెంట్లను నమోదు చెయ్యడం జరిగిందన్నారు.రికార్డులను కూడా తనిఖీ చేశామని, ఈ నివేదికను డ్వామా పీడీకి నివేదిస్తా మన్నారు. రూ.1,37,573 పక్కదారి పట్టినట్లు పిర్యాదులో పేర్కోవడం జరిగిందన్నారు.

అలాగే గ్రామంలో అడిగిన వారికి పని, జాబ్ కార్డులలో జాప్యం వంటి విషయాలు కూడా తమ దృష్టికి వచ్చాయన్నారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న అవినీతిపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టి పెట్టి ప్రక్షాళన చేయాలన్నారు. అవినీతికి పాల్పడిన ఫీల్డ్ అసిస్టెంట్ పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# పేదల ఆరోగ్యానికి భరోసా
# ముఖ్యమంత్రి సహాయనిధి : ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

**- 32 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధుల చెక్కుల పంపిణీ**



**రావులపాలెం , జూన్ 14, ( ప్రభాతవార్త ) :** వివిధ అనారోగ్య సమస్యలతో పలు ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందిన నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి సాయం చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేదలకు వైద్యుడు లాంటి వారని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం టీడీపీ క్యాంపు కార్యాలయం వద్ద శనివారం జరిగిన కార్యక్రమంలో 32 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.26,51,699 నిధులకు సంబంధించి చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల అనారోగ్య సమస్యలకు ఉన్నత వైద్యం అందించేందుకు అవసరమైన నిధుల మంజూరులో ముఖ్యమంత్రి చంద్రబాబు సత్వరం స్పందిస్తూ ఆర్థిక తోడ్పాటును అందిస్తున్నారని అన్నారు. చెక్కులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం, డిప్యూటీ సీఎంకు కృతజ్ఞతలు



**రౌతులపూడి , జూన్ 14, ( ప్రభాతవార్త ) :** 2024 సార్వత్రిక ఎన్నికల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తానని పేర్కొన్నారు. ఈ మేరకు ఈ నెల 12న తల్లికి వందనం పథకాన్ని అమలు చేశారు. ఈ పథకం ద్వారా ఒక కుటుంబంలో ఎంత మంది విద్యార్థులు చదువుకుంటే, అంతమందికి తల్లికి వందనం ద్వారా 15వేల రూపాయలు సొమ్ము తల్లుల ఖాతాకు జమ చేస్తానన్నారు. ఆ విధంగా మండలంలోని లచ్చిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన పంద్రాడ సింహాచలం ఖాతాకు తన నలుగురు పిల్లలకు సంబంధించి రూ 26 వేలు జమ అయ్యాయి. దీంతో ఆ కుటుంబంలో ఆనందానికి అవధులు లేవు. ఆ కుటుంబంలోని వర్ధన్ కుమార్ 3వ తరగతి, దుర్గాప్రసాద్ 6వ తరగతి, రాధాకృష్ణ 8వ తరగతి, సూర్యం 9వ తరగతి చదువుతున్నారు. తల్లికి వందనంతో వచ్చిన డబ్బులను పిల్లల ఉన్నత విద్యకు ఖర్చు చేస్తానని ఆమె వెల్లడించింది. ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యేవరుపుల సత్య ప్రభ, గ్రామ నాయకులకు ఆమె కృతజ్ఞతలు తెలుపుతూ ఆనందం వ్యక్తం చేసింది. ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత



**సీతానగరం , జూన్ 14, ( ప్రభాతవార్త )** మండలంలోని మునికూడలి గ్రామంలో ఏటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ను పోలీసులు పట్టుకున్నారు. అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు పోలీసులు నిరంతరం నిఘా ఉంచారు. ఈ క్రమంలో మునికూడలి వద్ద అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ను అదుపులోకి తీసుకుని సీతానగరం పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, మైనింగ్ అధికారులకు సమాచారం అందించామని పోలీసులు తెలిపారు.

# గంజాయి వ్యాపారం చేస్తున్న భార్యాభర్తలపై కేసు నమోదు

**- 23.101 కేజీల గంజాయి స్వాధీనం**



**రాజమహేంద్రవరం సిటీ , జూన్ 14, ( ప్రభాతవార్త ) :** ఒక రేకుల షెడ్ సిసి కెమేరా నిఘా మధ్య అక్రమ గంజాయి నిల్వ ఉంచి ఇతర ప్రాంతాలకు రవాణా చేస్తున్న భార్యాభర్తలు, సహకరిస్తున్న ఇద్దరు వ్యక్తులను రాజానగరం పోలీసులు పట్టుకున్నారు. వీరి పై కేసు నమోదు చేసి ఒక వ్యాన్, కారు, రెండు మోటారు సైకిళ్ళును, రేకుల షెడ్ సీజ్ చేశారు. దీనిపై సి.ఐ ప్రసన్న వీరయ్య గౌడ్ ఆధ్వర్యంలో నార్త్ జోన్ డిఎస్పీ వై. శ్రీకాంత్ పోలీసు స్టేషన్ ఆవరణలో విలేకరుల సమావేశం శనివారం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. మండలంలో కొండగుం టూరు కొండాలమ్మ గుడి సమీపంలో ప్రైవేట్ లే అవుట్ రేకుల షెడ్ లో సిసి కెమేరా పర్యవేక్షణలో ఒరిస్సా జిల్లా, చిత్రకొండ రఘువీర్ రాయ్, ఇతని భార్య ప్రశాంతి రాయ్ గంజాయి అక్రమ నిల్వ ఉంచి రవాణా చేస్తున్నట్లు సమాచారం వచ్చింది. దీనిపై నిఘా ఉంచిన పోలీసులు శుక్రవారం సాయింత్రం కారులో భార్యాభర్తలు గంజాయి తీసుకుని వచ్చినట్లు తెలిసింది. దీనిని ఒరిస్సా రాష్ట్రం, మల్కాగిరి జిల్లా, చిత్రకొండ మండలం, దొరగుడ పంచాయతీకి చెందినసురేష్ చంద్ర కులదీప్, అల్లూరి సీతారామరాజు జిల్లా, చింతూరు మండలం, పొల్లూరు గ్రామంకి చెందిన చందన్ మండల్ కారులో నుండి 11 ప్యాకెట్లు 23.101 కేజీల గంజాయి దించుతుంగా పోలీసులు దాడులు చేసి పట్టుకు న్నారు. వెంటనే గంజాయి, రవాణాకు ఉపయో గిస్తున్న ఒక వ్యాన్, కారు, పైలెట్ రెండు మోటారు సైకిళ్ళు సీజ్ చేశారు. సురేష్, చందన్ను కోర్టులో హాజరు పరిచారు. అక్రమ గంజాయి సూత్రధారి రఘువీర్ రాయ్ అతని భార్య ప్రశాంతి పరారీలో ఉన్నారని డిఎస్పీ తెలిపారు. గంజాయి ఎక్కడకు తరలిస్తున్నారు అనేది వీరిద్దరూ పట్టుబడిన తర్వాత దర్యాప్తులో తెలుస్తుందన్నారు. ఈ అక్రమ సంపాదనతో కొంతమూరులో విశాలమైన ఇల్లు కొనుగోలు చేసుకుని నివాసం ఉంటున్నారని చెప్పారు. కొండ గుంటూరులో రేకుల షెడ్ సీజ్ చేశామని, కొంత మూరు ఇల్లు సీజ్ చేయడానికి ఉన్నత అధికారులకు నివేదికలు పంపామన్నారు. దర్యాప్తులో పాల్గొన్న ఎస్ఐ లు కెవి నాగార్జున సిబ్బంది కరీం, సురేష్, త్రిమూర్తులు, మహేశ్వరరావు, మురళీ, రాంప్రసాద్, నాగార్జున ను అభినందించారు.

# రోడ్స్టర్ ఎక్స్ డెలివరీలను ప్రారంభించిన ఓలా ఎలక్ట్రిక్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , జూన్ 14, ( ప్రభాతవార్త ) :** భారతదేశంలో అతిపెద్ద ప్యూర్-ప్లే ఈవీ కంపెనీ అయిన ఓలా ఎలక్ట్రిక్ తూర్పుగోదావరి జిల్లాలో ఓలా రోడ్స్టర్ ఎక్స్ పోర్ట్ఫోలియో మోటర్సైకిళ్ల డెలివరీలను ప్రారంభించినట్లు వెల్లడించింది. నగరంలోని ఓలా షో రూమ్ లో జరిగిన కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి భవిష్ అగర్వాల్ మాట్లాడుతూ రోడ్స్టర్ ఎక్స్ రైడ్ ది ఫ్యూచర్ ప్రచారంలో భాగంగాహెూమొదటి 5,000 మంది కస్టమర్లకు విలువైన ఆఫర్లను కంపెనీ ప్రకటించిందన్నారు. వీటిలో పొడిగించిన వారంటీ, మూవ్ఓఎస్ ప్లస్ ఎసెన్షియల్ కేర్ భాగంగా ఉంటాయన్నారు. పనితీరు మరియు భద్రతను పెంచే మిడ్ డ్రైవ్ మోటరుతో రోడ్స్టర్ ఎక్స్ సిరీస్ వస్తుందని, రోడ్స్టర్ సిరీస్ యొక్క పవర్ట్రెయిన్లో చైన్ డ్రైవ్ మరియు సమర్థవంతమైన టార్క్ బదిలీ కోసం ఇంటిగ్రేటెడ్ ఎంసీయు కూడా ఉన్నాయన్నారు. ఇది ఉన్నతమైన త్వరణం మరియు మెరుగైన శ్రేణిని అందిస్తుందని, రోడ్స్టర్ ఎక్స్ సిరీస్లో మోటర్ సైకిళ్లలో ఫ్లాట్ కేబుల్స్ కూడా ఉన్నాయన్నారు. ఇది పరిశ్రమలోనే మొట్టమొదటి ఆవిష్కరణ అని, ఈ కేబుల్స్ ప్యాకేజింగ్ సామర్థ్యాన్ని మెరుగు పరుస్తాయని, బరువును తగ్గిస్తాయి మరియు థర్మల్ పనితీరును మెరుగుపరుస్తాయని, మొత్తం మన్నిక విశ్వసనీయతను మెరుగుపరు స్తాయన్నారు. రోడ్స్టర్ ఎక్స్ అనేది మోటర్సైక్లిం గ్ విభాగంలోకి తమ ప్రవేశాన్ని గుర్తించే ఒక సాహసోపేతమైన ముందడుగు అన్నారు. భవిష్యత్ బైక్ను నడపాలనుకునే తరం కోసం రోడ్స్టర్ ఎక్స్ భారతదేశంలో రూపొందించబడిందని, ఇంజనీరింగ్ చేయబడిందని తెలిపారు.

# ర్యాలి జగన్మోహిని కేశవ స్వామి అన్నదాన ట్రస్ట్కు విరాళం



**ఆత్రేయపురం , జూన్ 14, ( ప్రభాతవార్త ) :** స్వయంభు క్షేత్రం పురాతన ఆలయంగా ప్రసిద్ధిచెందిన ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ & గోపాల స్వామివారికి హైదరాబాద్ చెందిన భానోత్ శ్రవణ్ కుమార్ , జయలక్ష్మి దంపతులు శ్రీ స్వామి వారి అన్నదాన పథకానికి రూ. 25 ,116 వేలు . ర్యాలి గ్రామ చెందిన తాడి నూకయ్య ,నాగలక్ష్మి దంపతులు శ్రీ స్వామి వారిని దర్శించుకొని శ్రీ స్వామి వారి అన్నదాన పథకానికి రూ.10,200 వేలు .విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చకులు వేద పండితులు వేద ఆశీర్వచనం, అందించగా ఆలయ కార్య నిర్వాహణాధికారి భాగవతుల వెంకటరమణ మూర్తి, సీనియర్ అసిస్టెంట్ మేడిది శ్రీను, శ్రీ స్వామి వారి చిత్రపటం ప్రసాదాలు అందజేశారు

# 'తల్లికి వందనం' నగదు జమ

**అమ్మలకు ఆనందం.. పిల్లలకు సంతోషం..**



**అంబాజీపేట , జూన్ 14, ( ప్రభాతవార్త ) :** ఇంటిలో ఎంతమంది విద్యార్థులు ఉంటే అంత మందికి 'తల్లికి వందనం' అందిస్తామన్న ఎన్నికల హామీని నెరవేర్చి ఎంతోమంది తల్లులను ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆనందంలో ముంచెత్తించింది. అంబాజీపేట మండలంలో శుక్రవారం సాయంత్రం నుండి తల్లుల ఎకౌంట్లో తల్లికి వందనం నిధులు జమ అయినట్లు సెల్ఫోన్ లో మెసేజ్ రావడంతో హర్షం వ్యక్తం చేశారు. సెల్ ఫోన్ కి మెసేజ్ వస్తున్న సౌండ్ విని మాకు డబ్బులు పడ్డాయి..మాకు డబ్బులు పడ్డాయి...అంటూ ఒకరికొకరు చెప్పుకుంటుంటే ఆ ప్రాంతంలో సందడి వాతావరణం నెలకొంది. ఇంటిలో ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికి రూ.13 వేలు చొప్పున నిధులు జమ అయ్యాయి. కొన్ని సాంకేతిక కారణాలతో కొంత మంది విద్యార్థులు తల్లుల ఖాతాలో నిధులు జమ కాలేదు. మాచవరం గ్రామపంచాయతీ పరిధిలోని మెట్ల కాలనీలో నేర్లగంటి బాలమ్మకు ముగ్గురు పిల్లలు.. ఇద్దరు పిల్లలకు శుక్రవారం రాత్రి తల్లికి వందనం నిధులు జమ అయినట్లు మెసేజ్ వచ్చింది. అలాగే గిత్త దుర్గయ్య- రూతమ్మ దంపతుల ఇద్దరు పిల్లలకు నిధులు జమ అయినట్లు మెసేజ్ రావడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయింది. గత వైసిపి ప్రభుత్వంలో ఇంటిలో ఎంతమంది విద్యార్థులు ఉన్నా ఒక్క విద్యార్థికే అమ్మఒడి అందించే వారిని, కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికి తల్లికి వందనం నిధులు జమ చేశారని సంతోషం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అందించిన తల్లికి వందనం నిధులతో పిల్లలకే ఖర్చు పెట్టి చక్కగా చదివించుకుంటామని తెలిపారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లకు తల్లులు కృతజ్ఞతలు తెలిపారు. టిడిపి సీనియర్ నాయకుడు కొప్పినీడి ఈశ్వరరావు ఆ ప్రాంతంలో పర్యటించి విద్యార్థుల తల్లుల నుండి మరింత సమాచారాన్ని సేకరించారు.

# ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యకరమైన పంటలు

**ప్రకృతి వ్యవసాయం జిల్లా అధికారి శ్రీనివాసరావు**



**అంబాజీపేట , జూన్ 14, ( ప్రభాతవార్త ) :** ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యకరమైన పంటలు పండించవచ్చని,చేల గట్లను వేడల్పు చేయడమే కాకుండా వాటిపై కూరపాదుల సాగు చేయడం వల్ల రైతులకు అదనపు ఆదాయం సమకూరుతుందని ప్రకృతి వ్యవసాయ జిల్లా అధికారి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని వక్కలంకలో నిర్వహిస్తున్న ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ సాగు చేస్తున్న గుత్తుల ధర్మారావు, పి.గన్నవరం డివిజన్ మాస్టర్ ట్రైనర్ జనుపల్లి నాగమణిల వ్యవసాయ క్షేత్రాలలో చేలగట్లపై వంగ, మిర్చి, టమాట, బెండ, చేమ, పసుపు సాగు చేస్తున్నారన్నారు. చేల గట్లపై సాగు చేయడం వల్ల నాణ్యమైన కూరగాయలతో పాటు రైతులకు అదనపు ఆదాయం వస్తుందని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా అధికారి ఎం.వి.వి. సత్యనారాయణ పాల్గొన్నారు.

# భట్లపాలెం బివిసి కాలేజీలో అచీవర్స్ డే వేడుకలు



**అమలాపురం రూరల్ , జూన్ 14, ( ప్రభాతవార్త ) :** అమలాపురం మండలం,భట్లపాలెం బి విసి ఇంజనీరింగ్ కళాశాలలో అచీవర్స్ డే వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో భాగంగా ముందుగా ఈ 2025 విద్యా సంవత్సరం లో చివరి సంవత్సరం విద్యార్థులలో 84 శాతం మంది విద్యార్థులు వివిధ ప్రముఖ బహుళ జాతి సంస్థల అయిన ఇన్ఫోసిస్, కాగ్నిజెంట్, టి సి ఎస్, విప్రో, హెచ్ సి ఎల్ వంటి అనేక సంస్థలలో ఉద్యోగాలు సాధించారని, అలాగే అత్యధిక ప్యాకేజీ రూ 9 లక్షలని కళాశాల ప్లేస్మెంట్ అధికారి అడబాల కుమార్ తెలిపారు.ముందుగా కళాశాల అధినేత బోనం కనకయ్య మాట్లాడుతూ మా కళాశాల విద్యార్థులు ప్రతిష్టాత్మక కంపెనీ లో ఉద్యోగాలు సాధించటం చాలా ఆనందంగా ఉందని ఈ సందర్భంగా తమ కళాశాల పై నమ్మకం ఉంచిన తల్లి,తండ్రులకు ధన్యవాదాలు తెలియచేసారు, అనంతరం కళాశాల చైర్మన్ బోనం కృష్ణ సతీష్ మరియు బోనం విజయలక్ష్మి చేతులు మీదుగా ఉద్యోగాలు సాధించిన విద్యారులకు జ్ఞాపికలు,ప్రశంసా పత్రాలను అందచేశారు.

ఈ వేడుకకు క్రిటికల్ రివర్ సంస్థ సీనియర్ డైరెక్టర్, గ్లోబల్ హెడ్ జె పి సోలమన్ దేవవరం ముఖ్య అతిధి గా విచ్చేసి ఉద్యోగాలు పొందిన విద్యార్థులను వారి విజయానికి కారకులు అయిన కళాశాల యాజమాన్యం, సిబ్బంది ని అభినందించారు. అనంతరం విద్యార్థులకు నియామక పత్రాలు అందచేశారు. అదే విధంగా ఉద్యోగాలు పొందిన రాజమండ్రి బి వి సి కళాశాల విద్యార్థులు వారి తలితండ్రులు పాల్గొని వారి ఆనందాన్ని పంచుకున్నారు.

## ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు కోరమండల్ నిత్యవసర సరుకులు పంపిణీ



కాకినాడ రూరల్ , జూన్ 14, ( ప్రభాతవార్త ) : కోరమండల్ మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. రమణయ్యపేట అడబాల రత్న ప్రసాద్ ట్రస్ట్ కార్యాలయంలో ఆదివారం కోరమండల్ మహిళా సంఘ కార్యదర్శి మల్లీశ్వరి మాట్లాడుతూ మా సంఘ అధ్యక్షురాలు వెంకట దుర్గావతి సూచనల మేరకు ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు నిత్యవసర సరుకులు ప్రతినెల అందజేయడం జరుగుతుందని అన్నారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధి జీ. కృష్ణమోహన్ మాట్లాడుతూ ఒకరికి సేవ చేయడంలో లేదా సహకరించడంలో ఉన్న సంతృప్తి ఎనలేనిదన్నారు. పౌరులకు సేవ చేయడానికి భగవంతుడు మానవ జన్మని ప్రసాదించాడనే భావనను గుర్తించి ప్రతి ఒక్కరూ సేవలో తరించాలని అన్నారు. ప్రతినెలా ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు నిత్యవసర సరుకులు సమకూరుస్తున్న కోరమండల్ మహిళా సంక్షేమ సంఘ సభ్యులు అభినందనీయులని కృష్ణమోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ కోశాధికారి శ్రీదేవి ,సభ్యులు లక్ష్మీ సృజన, మోహిని కుమారి, మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్, శిరీష ,బుద్ధ రాజు సత్యనారాయణ రాజు, చింతపల్లి సుబ్బారావు, ప్రసాద్ నాయుడు, రేలంగి బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

## కిమ్స్ డెంటల్ కళాశాలలో ఘనంగా యోగ దినోత్సవం



కోనసీమ బ్యూరో , జూన్ 14, ( ప్రభాతవార్త ) : అంతర్జాతీయ యోగా దినోత్సవం 2025 ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. ఈ ప్రపంచవ్యాప్త వేడుకకు 11వ వార్షికోత్సవం, ఒక భూమి కోసం యోగా, ఒక ఆరోగ్యం అనే థీమ్‌తో ఈ సంవత్సరం యోగా దినోత్సవం ఘనంగా జరిగింది. శనివారం విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది వరుస యోగా సెషన్ల కోసం సమావేశమై నప్పుడు కిమ్స్ డెంటల్ కళాశాల ప్రాంగణం ప్రశాంతతతో ప్రతిధ్వనించింది. అనుభవజ్ఞుడైన బోధకుడు డాక్టర్ కె. వెంకటేశ్వరరావు పాల్గొని వారికి మనస్సు మరియు శరీరాన్ని పునరుజ్జీవింపజేయడానికి ఉద్దేశించిన వివిధ ఆసనాలు మరియు శ్వాస వ్యాయామాల ద్వారా మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో యోగా సెషన్లు మరియు ఆత్మవిశ్వాసం, స్థితిస్థాపకతను పెంపొందించడంలో యోగా యొక్క పరివర్తన శక్తిని హైలైట్ చేసే చర్చలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో కిమ్స్ డెంటల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ శివకుమార్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు. ఇందుకు గాను కిమ్స్ ఛైర్మన్ చైతన్యరాజు , ఎండీ రవివర్మ , జే ఎండి శేష పవిత్ర అభినందించారు.


## నీట్ పరీక్ష ఫలితాలలో తిరుమల విద్యార్థుల ప్రభంజనం

- ఆలిండియా 19వ ర్యాంక్,ఏపి స్టేట్ ఫస్ట్
- తిరుమల విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమల రావు




ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో , జూన్ 14, ( ప్రభాతవార్త ) : కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా నిర్వహించిన మెడికల్ ప్రవేశ పరీక్ష నీట్ లో రాజమండ్రి రూరల్ కాతేరు తిరుమల ఐఐటి మెడికల్ అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి ప్రభంజనం సృష్టించి ఓపెన్ క్యాటగిరిలో డి కార్తీక్ రామ్ కిరిటీ ఆలిండియా 19 ర్యాంకుతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మొదటి ర్యాంక్ సాధించాడని తిరుమల విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమల రావు తెలిపారు.వివిధ క్యాటగిరిలలో కె ఈప్సిత్ కశ్యప్12వ ర్యాంకు,డి కార్తీక్ రామ్ కిరీటి 18 వ ర్యాంకు, డి సాహితి 32వ ర్యాంకు, కెవివి నాగసాయి పవన్ 154 వ ర్యాంకు,ఎమ్ సూర్య సంతోష్ రెడ్డి 880 వ ర్యాంకు, ఎల్ అభిషేక్ 888 వ ర్యాంకు,టి.రామ్ చంద్రన్ 1145 వ ర్యాంకు,ఎల్.పర్షిత్ 1237 వ ర్యాంకు,పి.ప్రశంస 1851 వ ర్యాంకు,కె.విన్నిత 1909 వ ర్యాంకు సాధించారని తెలిపారు.1000 లోపు 6 మంది,5000 లోపు 35 మంది,10000 లోపు 71 మంది,20000 లోపు 138 మంది,30 వేలు లోపు 189 మంది ర్యాంకులు సాధించారని 310 మంది పైన విద్యార్థులు ఎంబిబిఎస్ సీట్లు సాధించగలరని తిరుమల రావు తెలిపారు.ఈ విజయాలకు కారణమైన అధ్యాపకులను విద్యార్థులను అకాడమిక్ డైరెక్టర్ జి.సతీష్ బాబు, ప్రిన్సిపాల్ వి.శ్రీహరి లతో కలిసి ఆయన అభినందించారు.



## గండేపల్లి ప్రజలకు మైక్రో ఫిల్టర్ బెడ్ సురక్షిత మంచినీరు : ఎమ్మెల్యే నెహ్రూ



గండేపల్లి , జూన్ 14, ( ప్రభాతవార్త ) : మండల కేంద్రమైన గండేపల్లి ప్రజలకు మైక్రో ఫిల్టర్ బెడ్ సురక్షిత మంచినీరు అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేసి నిధులు కేటాయించనున్నట్లు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ హామీ ఇచ్చారు. హైవే పక్కన ఉన్న పెద్ద చెరువుని అభివృద్ధి చేసి పోలవరం కాలువ నుండి గోదావరి జలాలను చెరువుకు మోటర్ ద్వారా మళ్ళించి ఆ నీటిని మైక్రో ఫిల్టర్ బెడ్ ద్వారా శుద్ధిచేసి ఆ నీటిని వాటర్ ట్యాంకులకు లిఫ్ట్ చేసి ఆ నీటిని గండేపల్లి గ్రామంలో గల ప్రజలందరికి తాగునీటికి గోదావరి జిల్లాలను అందజేసే ప్రక్రియకు జ్యోతుల నెహ్రూ శ్రీకారం చుట్టారు. ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారులు ఒక కోటి 90 లక్షలకు వేసిన ఎస్టిమేట్ కాపీ ని గ్రామ టిడిపి నాయకులు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతుల మోహనరావు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకి అందజేశారు. ఈ కార్యక్రమంలో బొల్లంరెడ్డి రామకృష్ణ, వెంపాటి రాజు, రెడ్డి సుబ్బారావు, వెంపాటి సతీష్, పైల వెంకన్న, ముంగర సూర్యారావు, దారా కాటయ్య, చిటికెల కన్నబాబు, పెనుగాడి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య యూనివర్సిటీ లో రక్త దాతల దినోత్సవం



గండేపల్లి , జూన్ 14, ( ప్రభాతవార్త ) : గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ కాకినాడ సంయుక్త ఆధ్వర్యంలో వరల్డ్ బ్లడ్ డోనర్స్ డే పురస్కరించుకుని రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు ఇన్ఛార్జి వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎం.శ్రీనివాస రెడ్డి తెలిపారు. శిబిరాన్ని రిబ్బన్ కట్ చేసి మాట్లాడుతూ ప్రపంచ రక్త దాతల దినోత్సవం ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాల్లోని ప్రజలకు రక్తం విలువని తెలపాలనే ఉద్దేశంతో ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని ఏటా జూన్ 14న నిర్వహిస్తున్నారని తెలిపారు.ఈ శిబిరంలో ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి వైద్య అధికారి డాక్టర్ బి. శ్రీహరి బాబు సిబ్బంది వైద్య సేవలు అందించారు .ఈ శిబిరంలో అధ్యాపకులు,టెక్నికల్ అండ్ నాన్ టెక్నికల్ సిబ్బంది 60 యూనిట్స్ బ్లడ్ డొనేట్ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ డా. ఎం.బి. శ్రీనివాస్,ప్రో వైస్ ఛాన్సలర్ డా. ఎ. రమేష్ ,ప్రో వైస్ ఛాన్సలర్ డా. ఎస్. రమశ్రీ, రిజిస్ట్రార్ డా. జి. సురేష్, డీన్ అడ్మిన్ ప్రొఫెసర్ వి. సత్యనారాయణ, డీన్ స్టూడెంట్ అఫైర్స్ డా. డి. కిషోర్, అసోసియేట్ ప్రొఫెసర్ డా. బి. వర ప్రసాద్, ఎన్.ఎస్.ఎస్. అధికారులు డాక్టర్ ఐ వీరాంజనేయులు, సి.హెచ్. రామ ప్రసాద్ పాల్గొన్నారు.

## నీట్ లో ఆల్ ఇండియా 532వ ర్యాంకు సాధించిన వైష్ణవి

ఏలేశ్వరం , జూన్ 14, ( ప్రభాతవార్త ) : నీట్ ప్రవేశ పరీక్ష ఫలితాలను శనివారం కేంద్ర విద్యా శాఖ విడుదల చేసింది. ఈ ఫలితాల్లో మండలంలోని పెద్దనాపల్లికి చెందిన గొల్లపల్లి వైష్ణవి ఆల్ ఇండియా 532వ ర్యాంకు సాధించింది. మొత్తం 720 మార్కులకు 618 మార్కులు సాధించినట్లు ఫలితాల్లో వెల్లడైంది. ర్యాంక్ సాధించిన వైష్ణవి, తల్లిదండ్రులను ఫోన్లో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అభినందించారు.

## ఈనెల 20 లోగా ఈ కేవైసీ ని పూర్తి చేసుకోవాలి

రౌతులపూడి , జూన్ 14, ( ప్రభాతవార్త ) మండలంలో అన్నదాత సుఖీభవ పథకానికి అర్హులైన రైతులు ఈనెల 20 లోగా రైతు సేవా కేంద్రానికి వెళ్లి ఈ కేవైసీ పూర్తి చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రెడ్డి ఈశ్వరరావు పేర్కొన్నారు. ఈ కేవైసి పూర్తికానియెడల అన్నదాత పథకం లబ్ది పొందలేరన్నారు. రైతులందరూ తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలన్నారు.

## అనంతలక్ష్మి సమేత సత్యనారాయణ స్వామి ఆలయంలో భారీ అన్నదానం

ఏలేశ్వరం , జూన్ 14, ( ప్రభాతవార్త ) : ఏలేశ్వరంలోని ఏలేరు నది ఒడ్డున వేంచేసియున్న అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి అనుబంధ దేవాలయం అనంతలక్ష్మి సమేత సత్యనారాయణ స్వామి దేవాలయం నందు శనివారం భారీ అన్నదానం నిర్వహించారు. ఈ అన్నదానంలో భక్తులు భారీగా తరలించి అన్నదానం స్వీకరించారు. ఈ నెల 6 నుండి 16 వరకు స్వామి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన వితరణ చేశారు. అన్నవరం సత్యనారాయణ స్వామి దేవాలయం నుండి స్వామి ప్రసాదం అందించారు.

## ఘనంగా శ్రీ సత్యదేవని తిరుచ్చి సేవ

అన్నవరం , జూన్ 14, ( ప్రభాతవార్త ) : కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారమైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి తిరుచ్చి సేవ శనివారం ఘనంగా నిర్వహించారు. వేద పండితులు వేదమంత్రాలతో స్వామివారిని తూర్పు రాజగోపురంనుండి పల్లకిలో ఊరేగించారు. భారీ స్థాయిలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

## యోగాంధ్ర ట్రైల్ రన్



ఆత్రేయపురం , జూన్ 14, ( ప్రభాతవార్త ) : అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని యోగాంధ్ర ట్రైల్ రన్ శనివారం నిర్వహించారు.ఆత్రేయపురం మండల పరిధిలో బొబ్బర్లంక గ్రామ సర్పంచ్ సరాల శెట్టి సుబ్బలక్ష్మి వెంకన్న, మండల స్పెషల్ ఆఫీసర్ ఎం.వి. రామారావు ఎంపిడిఓ బి.కె.ఎస్ .ఎస్.వెంకట రామన్ ఆధ్వర్యంలో బొబ్బర్లంక గ్రామ సచివాలయం శనివారం సందర్భించి యోగా ట్రైల్ రన్ నిర్వహించారు.అదే విధంగా అన్ని గ్రామ సచివాలయాల నందు ఏర్పాటు చేసిన వేదికలలో యోగాంధ్ర ట్రైల్ రన్ కార్య క్రమ మండల స్థాయి పర్యవేక్షణాధి కారులతో నిర్వహించామని వెల్లడించారు. ఈ ట్రైల్ రన్ కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది,పంచాయితీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ సిబ్బంది, యోగా శిక్షాహికులు పాల్గొన్నారు. వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి పార్కింగ్ ప్రదేశంలో 16న సోమవారం ఉదయం జరిగే యోగేంద్ర కార్యక్రమానికి కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ పాల్గొంటారని మండల అధికారులు తహసీల్దార్ టి ఆర్ రాజేశ్వరరావు, ఎంపీడీవో బి కె ఎస్ ఎస్ వెంకట రామన్, తెలిపారు

## జిల్లాలో 2100 ఎకరాలలో పండ్ల తోటల పెంపకానికి ప్రోత్సాహం

- దరఖాస్తు చేసుకునేందుకు చివరి తేదీ జూన్ 25
- మూడు సంవత్సరాల పాటు నిర్వహణ ఖర్చులు
- ప్రభుత్వమే చెల్లిస్తుంది : కలెక్టర్ పి ప్రశాంతి



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , జూన్ 14, ( ప్రభాతవార్త ) : తూర్పు గోదావరి జిల్లా పరిధిలో పొలములలో పండ్ల తోటల పెంపకం చేపట్టే ఆసక్తి కలిగిన సన్న, చిన్నకారు రైతులకు చేయూత నివ్వడం కోసం ప్రస్తుత 2025–26 ఆర్థిక సంవత్సరంలో 2100 ఎకరములు లక్ష్యంగా నిర్ధయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి శనివారం ఒక ప్రకటనలో తెలియచేసారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల తోటల పెంపకం చేపట్టుటకు జిల్లాలోని అర్హులైన సన్న / చిన్న కారు రైతుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తెలిపారు. పూర్తి వివరాలు, తగిన సూచనలు సలహాలు కోసం మీ మండల పరిధిలోని హార్టికల్చర్ అధికారి సంప్రదించాలని సూచించారు. గత ఆర్థిక సంవత్సరం 2024–2025 లో 500 ఎకరములు లక్ష్యంగా నిర్ణయించుచగా , లక్ష్యాలను మించి తూర్పు గోదావరి జిల్లాలో 643 ఎకరములలో పండ్ల తోటల పెంపక చేపట్టడమైనదన్నారు. తూర్పు గోదావరి జిల్లాలో..పండ్ల తోటల పెంపకాన్ని ప్రోత్సాహం అందించడం కొరకు మామిడి, జీడిమామిడి, ఆయిల్ పాం, డ్రాగన్ ఫ్రూట్, నిమ్మ, బత్తాయి, కొబ్బరి, సపోటా, సీతాఫలం, కోకో వంటి తదితర 26 రకాల పండ్ల తోటల పెంపకం నకు అనుమతించడం జరిగిందన్నారు.మూడు సంవత్సరముల నిర్వహణ ఖర్చును రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రైతులకు ఉచితంగా చెల్లించనున్నట్లు తెలిపారు. రైతులకు కల్పించే లబ్ది కింద వివిధ రూపములలో లబ్దిదారునకు పండ్ల రకములను బట్టి ఒక ఎకరానికి 3 సంవత్సరాలకు రూ.68,103 నుండి రూ .2,51,226 వరకు లబ్ది చేకూరే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు.జూన్ 25 వ తేది లోపు రైతులు తమ దరఖాస్తులను ఆ గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్/ గ్రామ పంచాయితీ కార్యదర్శి లేదా మండల పరిషత్ కార్యాలయము నందు అందజేయాలన్నారు. అర్హులైన లబ్ధిదారులు అందరు దరఖాస్తు చేసుకొని మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకమును ద్వారా చేపట్టుతున్న పండ్ల తోటల పెంపకం పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవలసినదిగా డ్వామా పిడి ఎమ్ నాగమల్లేశ్వర రావు తెలియచేశారు.

## నీట్ పరీక్ష ఫలితాలలో ఆదిత్య విద్యార్థులకు ఆల్ ఇండియా ర్యాంకులు

- ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి



ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో , జూన్ 14, ( ప్రభాతవార్త ) ఎన్ టి ఏ ప్రకటించిన నీట్ పరీక్షా ఫలితాలలో డి.పవన్ కార్తికేయ 109వ ఆలిండియా ర్యాంకు,వి సాయి భవ్య హర్షిణి 227 వ ఆలిండియా ర్యాంకు, డి శ్రీనివాస రిషిత్ 890 వ ఆలిండియా ర్యాంకును సాధించి ఆదిత్య విద్యా పటిమను జాతీయ స్థాయిలో ఇనుమడింపచేశారని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆదిత్య విద్యాసంస్థల సెక్రటరీ నల్లమిల్లి కృష్ణ దీపక్ రెడ్డి మాట్లాడుతూ నీట్ పరీక్ష ఫలితాలలో 550 మార్కులకు పైన 12 మంది విద్యార్థులు సాధించి ఆంధ్రప్రదేశ్ విద్యారంగంలో ఆదిత్యను అగ్రగామి అని రుజువు చేశారన్నారు.ఈ సందర్భంగా ఆదిత్య విద్యాసంస్థల హాస్టల్ డైరెక్టర్ ఎన్ లక్ష్మీరాజ్యం,ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎన్ శృతి,డైరెక్టర్ ఎన్ సుగుణ, ప్రిన్సిపాల్స్ జె.మోయిన్,పి సత్యనారాయణ రెడ్డి, సెక్రటరీ కె లక్ష్మీ కుమార్, కోఆర్డినేటర్ కె లక్ష్మీ కుమార్, అకాడమిక్ డైరెక్టర్ ఎస్వి రాఘవరెడ్డి ,ఎస్ పి గంగిరెడ్డి, ఐఐటి క్యాంపస్ వైస్ ప్రిన్సిపాల్ ఎం ఫణీంద్ర అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఉత్తమ శిక్షణ అందించిన అధ్యాపక బృందాన్ని అభినందించారు.

## 12 గంటల వ్యవధిలో మిస్సింగ్ కేసును ఛేదించిన ప్రత్తిపాడు ఎస్సైసిబ్బంది



ప్రత్తిపాడు , జూన్ 14, ( ప్రభాతవార్త ) : కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు మండలం, ధర్మవరం గ్రామానికి చెందిన 15 సంవత్సరాలువయస్సు గల అమ్మాయి ఈ నెల 12న మధ్యాహ్నం 12 గంటలకు కనిపించలేదని, గుర్తించిన ఆమె తల్లిదండ్రులు, బంధువులు చుట్టూ ప్రక్కల వెతికినా ఆచూకి దొరకకపోవడంతో వారి తల్లిదండ్రులు ఈ నెల 13న రాత్రి 10 గంటలకు ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.బాధితుల ఫిర్యాదు మేరకు బాలిక మిస్సింగ్ అయినట్లు ప్రత్తిపాడు పోలీసులు కేసు నమోదు చేసి వెంటనే ప్రత్తిపాడు సిఐ సూర్య అప్పారావు ఆధ్వర్యంలో ప్రత్తిపాడు ఎస్సై లక్ష్మీకాంతం వారి సిబ్బందితో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి తనిఖీ చేపట్టారు.మిస్సింగ్ అయిన అమ్మాయిని అత్యంత చాకచక్యంగా కేసు నమోదు అయిన 12 గంటల వ్యవధిలో అమ్మాయి ఆచూకీ కనుగొని తల్లిదండ్రులకి అప్పగించారు. మిస్సింగ్ అమ్మాయి కేసును అతి తక్కువ సమయంలో ట్రేస్ చేసి వారి తల్లిదండ్రులకు అప్పగించడంలో కృషి చేసిన ప్రత్తిపాడు ఎస్సై లక్ష్మీ కాంతం వారి సిబ్బందిని డిఎస్పీ,సిఐలతో పలువురు పోలీస్ ఉన్నతాధికారులు అభినందించారు.

## వాడపల్లి క్షేత్రానికి లక్షలాదిగా తరలివచ్చిన భక్తజనం

- స్వామివారి ఒక్కరోజు ఆదాయం రూ.65.50 లక్షలు



ఆత్రేయపురం , జూన్ 14, ( ప్రభాతవార్త ) : ఏడు వారాల వెంకన్నగా ప్రసిద్ధి చెందిన కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయం లక్షలాది భక్తులు గోవింద నామస్మరణతో మాడవీధులన్నీ మార్మోగాయి. శనివారం ఏడు వారాల నోము ఆచరించే భక్తులు మాడవీధుల్లో ప్రదక్షిణలు చేశారు . ఏడువారాల నోము ఆచరించే భక్తులు తరలిరావడంతో ఆలయం జనసంద్రంగా మారింది.దీంతో తెల్లవారుజాము నుండి ఆలయ పరిసరాలు కిక్కిరిసాయి. వేకువజామున 3 గం టలకు సుప్రభాత సేవ, తొలి హారతితో ప్రారంభమైన భక్తులరద్దీ.. రాత్రి 10 గంటలవరకు కొనసాగింది. ఉభయ తెలుగు రాష్ట్రాలతో ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు అత్యధికంగా తరలివచ్చారు. స్వామి వారిని, భక్తి శ్రద్ధలతో దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఒక్కరోజే లక్షకు పైగా భక్తులు స్వామివారిని దర్శించు కొగా.. 40 వేలమంది అన్నప్రసాదాన్ని స్వీకరించారు. వాహనాలతో పార్కింగ్ ప్రాంతమంతా కిక్కిరిసింది. ప్రత్యేక దర్శ నాలు తదితర ద్వారా.. స్వామివారికి 66.50లక్షల ఆదాయం సమకూరింది. వివిధ జిల్లాల నుండి ఆర్టీసి అధికారులు ప్రత్యేక బస్సులను నడిపారు. దేవస్థానం డిప్యూటీ కమిషనర్ , కార్యనిర్వాహణా ధికారి నల్లం సూర్య చక్రధరరావు, భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు లేకుం డా తగు ఏర్పాట్లు . చేశారుసాయంత్రం జరిగిన వివిధ సాంస్కృతిక కార్యక్ర మాలు భక్తులను ఎంతగానో అలరించాయి.



Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408.
RNI No.64863/96,"Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# అల్లంత దూరంలోనే గోవిందుని దర్శనం!

## - ఆలయంలో జయవిజయుల వరకే భక్తుల పరిమితం!

**తిరుమల,జూన్ 14ప్రభాతవార్తప్రతినిధి:** సాధారణ రోజుల్లోనూ లక్షమంది వరకు తిరుమలకు వస్తున్న భక్తులు....గంటకు 4,500మంది భక్తులకు మహాలఘువిధానంలో జయవిజయుల వరకే 70వేలమంది వరకు భక్తులను అనుమతించి అల్లంతదూరం నుండే ఇష్టదైవం దేవదేవుడిని దర్శించుకునేలా చూస్తున్నారు. వైకుంఠమ్ 1,2 క్యూకాంప్లెక్స్ లు నిండి వెలుపల కిలోమీటర్ల దూరం లైన్లు విస్తరించడంతో మహాలఘు తప్పదని టిటిడి వర్గాల సమాచారం. ఆలయంలోపల దర్శన విధానాలను, భక్తులను అనుమతినిస్తున్న తీరును ఏడాదికాలంలో టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరితో బాటు ఛైర్మన్ బిఆర్ నాయుడు స్వయంగా పలు దఫాలుగా పర్యవేక్షించారు. అయినా ఎంత మందికి దర్శనం చేయించామనే లెక్కలుగాక తిరుమలకు వస్తున్న అశేష సంఖ్య భక్తులకు వీలైనంత వరకు సంతోషకరమైన దర్శనం చేయించాలనేది ఛైర్మన్,అధికారుల ఆలోచన. మరీ విఐపి బ్రేక్ దర్శనాల సమయం కూడా కుదించి త్వరగా సామాన్యభక్తులకు వెంకన్న దర్శనం చేయించడంపై కూడా దృష్టి పెట్టారు. అయినా సామాన్యభక్తులు మాత్రం తమను అల్లందూరంనుండే పంపుతున్నారనే అసహనం, ఆవేదన లేకపోలేదు. ఆనందనిలయంలో కులశేఖరపడి ముందు గడపలో కొలువై విశేష ఆభరాణాలతో అలంకృతుడైన శ్రీవేంకటేశ్వర స్వామి దివ్యమంగళ విగ్రహరూపాన్ని దగ్గరగా దర్శించుకోవాలని ప్రతి భక్తుడు ఉవ్విళ్ళూరుతుంటారు. ఉదయంవేళ 3గంటలకు ఆలయంలో జరిగే సుప్రభాతసేవ, అర్చన, తోమాల సేవలతోబాటు ప్రోటోకాల్ విఐపి బ్రేక్ దర్శనాలు, శ్రీవాణిబ్రేక్ దర్శనాలు మాత్రమే ప్రస్తుతానికి కులశేఖరపడివరకు భక్తులు అనుమతి ఉంది. ఇక రెఫరల్ బ్రేక్ దర్శనాలు కూడా రాములవారిమేడ వరకే భక్తులను అనుమతించి శ్రీవారిని దర్శించుకోవాల్సి వస్తోంది. దేశవిదేశాల్లోని హిందూ భక్తులు కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామిని మొక్కుకుని ముడుపు కడతారు. తమకు తోచిన రీతిలో మొక్కులు చెల్లించుకుంటామని వేడుకుంటారు. ఆపదనుండి రక్షించి భక్తులకు స్వాంతన కలిగితే రోడ్డుమార్గాన, కాలినడకన తిరుమల కొండకు చేరుకుని మొక్కులు తీర్చుకుంటుండటం అనాదిగా వస్తోంది. దశాబ్దకాలం క్రిందట రోజుకు 50వేల నుండి 60వేలమంది వరకు వచ్చే భక్తుల సంఖ్య ఇటీవల కాలంలో లక్షకు చేరింది. సరాసరి రోజువారీగా 80వేలమంది వరకు మాత్రమే దేవుని దర్శనం మహాలఘులోనే చేసుకునేలా చూస్తున్నారు. అయితే ఈ సంఖ్యను మరింత పెంచి రోజుకు 90వేలమందిపైచిలుకు నుండి లక్షమంది వరకు భక్తులకు దర్శనం చేయించాలనే ఆలోచన అధికారుల్లో ఉంది.అయితే శ్రీవారి భక్తులు మాత్రం తమను రాములవారి మేడవరకైనా అనుమతించి ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శన భాగ్యం కల్పించాలనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయాన్ని శ్రీవారిభక్తులేగాక తమిళనాడు, కర్నాటక, భక్తులు కూడా డిమాండ్ వుంది.

## రక్తదాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలి: గవర్నర్ అబ్దుల్ నజీర్



**విజయవాడ జూన్ 14 ప్రభాతవార్త ప్రతినిధి:** రక్తదానం చేసేం దుకు అర్హులైన వారు స్వచ్ఛందంగా ముందుకు రావా లని గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ పిలుపునిచ్చారు. నేడు ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా ఏపీ రెడ్‌క్రాస్ మొబైల్ యాప్‌లో అర్హులు రక్తదాతలుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. రాష్ట్రంలోని 20 రెడ్‌క్రాస్ శిబిరాల్లో రక్తదానం చేసి, లక్షల మంది ప్రాణాలు కాపాడాలని గవర్నర్ విజ్ఞప్తి చేశారు. ఈ ఏడాది రక్తదాన కార్యక్రమాన్ని రక్తదానం చేద్దాం నమ్మకం కలిగిద్దాం అందరం కలిపి ప్రాణాలు కాపాడుదాం అనే థీమ్‌తో నిర్వహిస్తున్నారు.

## లోకేష్ విసిరిన సవాల్ స్వీకరించే ధైర్యం వైఎస్సార్సీలో ఒక్కరికైనా ఉందా?:

### మంత్రి గొట్టిపాటి



**విజయవాడ. జూన్ 14, ప్రభాత వార్తప్రతినిధి:** తల్లికి వందనం పథకం కింద ఒక్క రోజులో విద్యార్థులకు రూ.10వేల కోట్ల లబ్ధి ఓ రికార్డు అని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. పాఠశాలలు తెరిచిన రోజే పుస్తకాలు నాణ్యమైన విద్యా కిట్ల పంపిణీకి శ్రీకారం చుట్టినట్లు వివరించారు. తల్లులకు చేకూర్చే లబ్ధి చూసి ఓర్వలేకే ఈ పథకంపై వైకాపా విష ప్రచారం చేస్తోందని ఆయన మండిపడ్డారు. లోకేష్ విసిరిన సవాల్ స్వీకరించే ధైర్యం వైకాపాలో ఒక్కరికైనా ఉందా? అని ప్రశ్నించారు. నిన్నటిదాకా మహిళలను వైకాపా సైకోలు కించపరిచారని,ఇప్పుడు తల్లులు ఆనందంగా ఉండటం చూసి తట్టుకోలేక పోతున్నారని గొట్టిపాటి విమర్శించారు. విద్యార్థుల భవిష్యత్తు టీచర్ల నియామకం పైనే కూటమి దృష్టి సారించిందని అన్నారు. తల్లికి వందనంలో రూ.13 వేలు ఇచ్చి రూ.2వేలు తన ఖాతాల్లో పడ్డాయన్న వైకాపా నేతలకు తీవ్ర పరిణామాలు తప్పవని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ హెచ్చరించిన విషయం తెలిసిందే.

## ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించిన సజ్జల

**విజయవాడ,జూన్14,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతి ప్రాంతంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో వైకాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి హైకోర్టు ఆశ్రయించారు. ఈ కేసులో తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ సజ్జల పిటీషన్ దాఖలు చేశారు. అమరావతి రాజధాని రైతు దళిత జెఎసి నాయకురాలు కంభంపాటి శిరీష ఇచ్చిన ఫిర్యాదు మేరకు తాడేపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసుతో పాటు అనుచిత వ్యాఖ్యలు విషయంలో రాష్ట్ర వ్యాప్తంగా ఏ పోలీస్ స్టేషన్లో నైనా ఫిర్యాదులు చేస్తే వాటి అన్నింటిలో ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరారు. ఇదే అంశంపై అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు రాష్ట్ర డీజీపీకి ఫిర్యాదు చేశారని, ఈ విషయంలో హైకోర్టు ఎలాంటి తొందరపాటు చర్య లు తీసుకోవద్దని మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చిందని గుర్తు చేశారు. ఈ ఆదేశాలను అధిగమించి శిరీష ఫిర్యాదు ఆధారంగా తనను అరెస్ట్ చేసేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారని సజ్జల తన పిటిషన్‌లో తెలిపారు. పోలీసులు కోరినప్పుడు దర్యాప్తుకు అందుబాటులో ఉంటానని, కోర్టు విధించే షరతులకు కట్టుబడి ఉంటామని హామీ ఇచ్చారు. ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరారు.

## చంద్రబాబు కుటిల రాజకీయాలు చేస్తున్నారు: మాజీ సిఎం జగన్



**విజయవాడ,జూన్14,ప్రభాతవార్తప్రతినిధి:** కుటిల రాజకీయాలు, అసత్యప్రచారాలతోనే చంద్రబాబు అధికారాన్ని కొనసాగిస్తున్నారని వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.సిఎం చంద్రబాబుపై "ఎక్స్ "వేదికగా మాజీ సిఎం వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేసారు.రైతుల సమస్యలు పరిష్కరించారు.వారు తమకు న్యాయం చేయమంటే దాడులు చేస్తారు.కేసులు కట్టిస్తారు.ఎంత కాలం ఈ దాష్టీకాలు చేస్తారంటూ జగన్ ఏపీ ప్రభుత్వంపై విరుచుకుని పడ్డారు.పంటలకు గిట్టుబాటు ధర కల్పించలేని స్థితిలో ప్రభుత్వం ఉందన్నారు.పొగాకుతో సహా ఏ పంటకు మద్దతు ధర ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వం కాలక్షేపం చేస్తోందన్నారు. పొగాకు పంటకు కనీస మద్దతు ధరలు లభించక రైతులు అన్యాయానికి గురవుతున్నారని.. వారిని పరామర్శించి భరోసా ఇవ్వడానికి నేను ప్రకాశం జిల్లాలోని పొదిలికి వెళ్తే.. ఆ కార్యక్రమాన్ని డైవర్ట్ చేయడానికి మీరు కుట్ర చేయడం భావ్యమా? అని ప్రశ్నించారు. రైతులను పరామర్శించే ఈ కార్యక్రమానికి సంఘీభావంగా దాదాపు 40 వేల మంది రైతులు, ప్రజలు తరలి వచ్చారు.. మేం వెళ్తున్న మార్గంలో మీరు 40 మంది టీడీపీ కార్యకర్తలను పెట్టి, వారిని ఉసిగొల్పి, రాళ్లు విసిరి గలాటా చేయించారు అని ఆరోపించారు. కానీ, ప్రజలు రైతులు ఆ పన్నాగాన్ని అర్థం చేసుకుని అత్యంత సంయమనంతో వ్యవహరించారు అని జగన్ మోహన్ రెడ్డి చెప్పుకొచ్చారు.

## సీమలో రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లకు జూలై 1నుంచి ఎన్నికలు

**గుంతకల్లు రైల్వే, జూన్ 14,ప్రభాతవార్త** రాయలసీమ జిల్లాలలోని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో నిర్ణీత కాలవ్యవధి పూర్తి అయిన రైల్వే ఇన్‌స్టిట్యూట్‌ల పాలక మండలిలకు జూలై 1నుంచి ఎన్నికలు నిర్వహించేందుకు అధికార యంత్రాంగం శ్రీకారం చుట్టింది. భారతీయ రైల్వే ఎస్టాబ్లిష్‌మెంట్ మ్యానువల్,నియమావళి మేరకు రైల్వే ఇన్‌స్టిట్యూట్ పాలక మండలిలకు ఆయా రైల్వే ఇన్‌స్టిట్యూట్ సభ్యులు ప్రతి రెండేళ్లకు ఒకసారి రహస్య బ్యాలెట్ పద్ధతిలో మేనేజింగ్ కమిటీలను ఎన్నుకుంటారు. ఇందులో భాగంగా రాయలసీమలో దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలోని పాకాల రైల్వే ఇన్‌స్టిట్యూట్‌కు జూలై 1న, రేణిగుంట రైల్వే ఇన్‌స్టిట్యూట్‌కు జూలై 4న, నందలూరు రైల్వే ఇన్‌స్టిట్యూట్‌కు జూలై 7న ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను పూర్తి చేసి ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ జారీచేసింది.

## అనంతలో దివ్యాంగుల రాష్ట్ర స్థాయి యోగా

### - యోగాను రోజు పాటిస్తూ ఆరోగ్యాన్ని బాగుపరచుకోవాలి - కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



యోగాలో పాల్గొన్న ఎమ్మెల్యే, కలెక్టర్, తదితరులు

**అనంతపురం, జూన్ 14 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం నగరంలో దివ్యాంగులతో నిర్వహించిన రాష్ట్రస్థాయి యోగా కార్యక్రమం గ్రాండ్ సక్సెస్ అయింది. యోగాంధ్రలో భాగంగా అనంతపురం నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో శనివారం ఉదయం దివ్యాంగులతో రాష్ట్రస్థాయి యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి యోగాంధ్ర కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, జడ్పి చైర్ పర్సన్, జాయింట్ కలెక్టర్, తదితరులచేత యోగ మాస్టర్ ట్రైనర్స్ యోగాసనాలు వేయించారు. దివ్యాంగులు, పింఛన్ దారులు, వృద్ధులు ఏ విధంగా యోగా చేయాలన్నది యోగా మాస్టర్ ట్రైనర్లు ఆసనాలు వేసి చూపించారు. ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, జడ్పి చైర్ పర్సన్, జాయింట్ కలెక్టర్ కూడా ఆసనాలు వేసి దివ్యాంగులను ఉత్తేజపరిచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగాను రోజు పాటిస్తూ ఆరోగ్యాన్ని బాగుగా పెట్టుకుందామన్నారు. ప్రతి ఒక్కరికి యోగా ఉపయోగంగా ఉంటుందన్నారు. అనంతలో దివ్యాంగుల రాష్ట్ర స్థాయి యోగా కార్యక్రమం చక్కటి అవగాహనతో ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్రస్థాయిలో కార్యక్రమాన్ని అనంతపురంలో ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. దివ్యాంగులు, వికలాంగులు, పింఛన్ దారులు మొత్తం 2300 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు. శిక్షణ ఇచ్చిన టీచర్లు, వెల్ఫేర్ అధికారులు అందరూ పెద్ద ఎత్తున ఇక్కడ పాల్గొని విజయవంతం చేశారన్నారు. దివ్యాంగులు ఎవరెవరు ఎలాంటి ఆసనాలు చేయగలుగుతారో వాటిపై సూచనలు ఇస్తూ అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈనెల 21న వరల్డ్ రికార్డ్ లో భాగంగా యోగా కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం ముందస్తుగానే సన్నాహాలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ప్రతి పాల్గొన్న ప్రతి ఒక్కరికి కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచం మొత్తం మన వైపు చూసేలా ఈరోజు యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా 21వ తేదీన విశాఖపట్నంలో దాదాపు 3 లక్షల మందితో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా రాష్ట్ర ముఖ్యమంత్రి నాయుడు ఆదేశాల మేరకు కార్యక్రమం జరుపుకుంటున్నామన్నారు.

## కుటుంబ కలహాల నేపథ్యంలో భార్య హత్య

**నెల్లూరు క్రైమ్, జూన్ 14, ప్రభాతవార్త :** కుటుంబ కలహాల నేపథ్యంలో క్షణికావేశానికి లోనైన భర్త తన భార్యను రోకలి బండతో తలపై మోది దారుణంగా హత్య చేసిన సంఘటన స్థానిక బాలాజీ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు... స్థానిక బాలాజీ నగర్ గౌడ హాస్టల్ సమీపంలో లంక విజయచంద్ర, శైలజ (40) దంపతులు నివాసం ఉంటున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు. విజయ్ చంద్ర జిల్లా ట్రెజరీ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో భార్యాభర్తల మధ్య తరచూ వాదోపవాదాలు జరుగుతుండేవి. శనివారం కూడా ఇదే విధంగా భార్య భర్తల నడుమ ఘర్షణ తలెత్తడంతో కోపోద్రిక్తుడైన విజయ్ చంద్ర రోకలి బండతో భార్య తలపై గట్టిగా మోదాడు. దీంతో తీవ్ర రక్తస్రావానికి గురై ఆమె అక్కడికక్కడే మృతి చెందారు. స్థానికుల సమాచారంతో సంఘటనా స్థలానికి నగర ఇన్చార్జి డిఎస్పి ఘట్టమనేని శ్రీనివాస రావు, బాలాజీ నగర్ సిఐ దశరథ రామారావు చేరుకున్నారు. వెంటనే మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి సిఐ కేసు దర్యాప్తు చేపట్టారు. నిందితుడు పోలీసుల అదుపులో ఉన్నట్టు సమాచారం.

## ఆంక్షలు లేకుండా యువతకు నిరుద్యోగ భృతి ఇవ్వాలి

### - ఎఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరుచూరి రాజేంద్రబాబు



వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్నఎఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరుచూరి రాజేంద్రబాబు తదితరులు

**విజయవాడ,జూన్14,ప్రభాత వార్తప్రతినిధి:** ఎన్నికల సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీ ప్రకారం మూడు వేల రూపాయల నిరుద్యోగ భృతి ఇవ్వాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరుచూరి రాజేంద్రబాబు డిమాండ్ చేశారు. ఎన్నికల హామీలు నిలబెట్టుకోవాలని , నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి, ఉద్యోగం, ఉపాధి కల్పించాలని కోరుతూ అఖిలభారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్ ) ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో జూన్ 15 నుండి జులై 15 వరకు దరఖాస్తుల నమోదు కార్యక్రమంనీ జయప్రదం చేయాలని కోరారు.విజయవాడ స్థానిక హనుమాన్ పేట దాసరి భవన్ లో వాల్ పోస్టర్స్ రిలీజ్ చేశారు.ఈ సందర్భంగా పరుచూరి రాజేంద్ర బాబు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరుద్యోగ యువతకు మూడువేల రూపాయల నిరుద్యోగ భృతి ఇస్తానని, ఉద్యోగాల కోసం ఏ దేశాలకు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లవలసినటువంటి పరిస్థితి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర యువతకు రానివ్వనని ఇంటి దగ్గరే కూర్చుని పని చేస్తే ( వర్క్ ఫ్రం హోం) లక్షలు సంపాదించేలా చేస్తానని, ఐదు సంవత్సరాలలో 20 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తానన్నారని, అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం గడుస్తుందని నాలుగు లక్షల ఉద్యోగాలు ఎటుపోయాయో చెప్పాలన్నారు, ప్రతి ఇంటికి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేస్తానని నిరుద్యోగ యువతను నమ్మించి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని మొసలి కన్నీరుకారుస్తున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, ఉద్యోగం, ఉపాధి అవకాశాల కల్పన కోసం ఏఐవైఎఫ్ దశలవారీగా ఆందోళన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి జిల్లాలో ఐటీ పరిశ్రమలు పెడతాను ఇండస్ట్రియల్ కారిడార్లు ఏర్పాటు చేస్తానని ప్రకటనలే తప్ప ఏ జిల్లాలో కూడా ఏర్పాటు చేయలేదన్నారు.రాష్ట్రంలో నిరుద్యోగులు ఎదుర్కొంటున్నటువంటి పరిస్థితులు ఉద్యోగ కల్పన చేయడంలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను , తెలియజేస్తూ యువతుల్లోకి ఏఐవైఎఫ్ విస్తృతంగా వెళ్తుందన్నారు.

## వేటకు సిద్ధమవుతున్న మత్స్యకారులకు మంత్రి అచ్చెన్నాయుడు శుభాకాంక్షలు

**విజయవాడ,జూన్14,ప్రభాతవార్తప్రతినిధి** వేటకు సిద్దమవుతున్న మత్స్యకారులకు శుభాకాంక్షలు వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, మత్స్యశాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు తెలిపారు.సముద్రంలో చేపల వేట శనివారం అర్ధరాత్రి నుంచి మొదలు కానుండటంతో మత్స్యకారులకు రాష్ట్ర వ్యవ సాయ, మత్స్య శాఖా మంత్రి అచ్చెన్నా యుడు శుభాకాంక్షలు తెలిపారు. సముద్రంలో మత్స్య సంపద వృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం విధించిన రెండు నెలల విరామం శనివారంతో ముగియనుందన్నారు. ఆదివారం నుంచి చేపల వేట సాగించడానికి మత్స్యకారులు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. వలలు, బోట్లు, ఇంజన్లకు మరమ్మతులు పూర్తి చేసుకుని, బోట్లకు రంగులు వేసుకుని, తగిన జాగ్రత్తలు తీసుకుని, ఆనందంగా చేపల వేట మొదలు పెట్టాలన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ 14వ తేదీ అర్ధరాత్రి నుంచి జూన్ 14వ తేదీ అర్ధరాత్రి వరకు సముద్రంలో చేపలు, రొయ్యలు, ఇతర సంపద వేటపై ప్రభుత్వం నిషేధం విధించిన విషయం తెలిసిందే. ..

మత్స్యకారుల సేవలో.. భాగంగా రాష్ట్రంలోని 1,29,178 మంది మత్స్యకారులకు, 258.356 కోట్ల రూపాయలను వేట నిషేధిత కాలం భృతి క్రింద ఒక్కో లబ్ధిదారునికి 20,000 సొమ్మును మత్స్యకారుల బ్యాంక్ ఖాతాలకు జమచేసి, మాట నిల బెటుకున్నందుకు గర్వంగా ఉందన్నారు.

# తిరుమల సమాచారం

## భక్తులకు సేవాభావంతో దర్శనం చేయించండి

### - బెంగళూరు ఆలయంలో టిటిడి ఛైర్మన్ నాయుడు




**తిరుమల,జూన్ 14ప్రభాతవార్తప్రతినిధి:** హిందుభక్తులు ఎక్కడ ఉన్నా వారికి శ్రీవారి దర్శనం సేవాభావంతో మంచిగా చేయించాలని బెంగుళూరువయ్యాల కావలి లోని టిటిడి ఆలయంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు సిబ్బందికి సూచించారు. ఆయన బెంగుళూరులోని టిటిడి ఆలయాన్ని సందర్శించారు. బిఆర్‌నాయుడు దంపతులు, కుటుంబసభ్యులతో కలసి ఆయన ఆలయంకు చేరుకోగానే ఆలయ అధికారులు, శ్రీవారి సేవకులు స్వాగతం పలికారు.స్వామివారిని దర్శించుకున్న ఛైర్మన్ దంపతులకు ఆలయ అర్చకులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అలాగే ఇక్కడ నాయుడు స్వయంగా భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఆలయంలో ఉద్యోగులు, భక్తుల సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు. కర్నాటక ఉపముఖ్యమంత్రి శివకుమార్‌ను ఛైర్మన్ నాయులు మర్యాదపూర్వకంగా కలిశారు. శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## రికార్డు స్థాయిలో శుక్రవారం 75వేలమందికి దర్శనం

### - టిటిడి చరిత్రలోనే తొలినమోదు

**తిరుమల,జూన్ 14ప్రభాతవార్తప్రతినిధి:** ఓ వైపు ముగింపుకుచేరుకున్న వేసవిసెలవులు...మరోవైపు కొనసాగుతున్న భక్తుల రద్దీ వెరసి టిటిడి చరిత్రలోనే తొలిసారిగా శుక్రవారంరోజు (జూన్ 13న)75,096మంది భక్తులకు శ్రీవారి దర్శనం కల్పించారు. సాధారణంగానే శుక్రవారం రోజు సుప్రభాతసేవతో వేంకటేశ్వరస్వామిని మేల్కొలిపి అర్చన,తోమాల ఏకాంతంగా నిర్వహిస్తారు. ఆ తరువాత ఆపదమొక్కులవాడికి విశేష ప్రాధాన్యత ఉన్న అభిషేకసేవ జరుగుతుంది. ఈ సేవ గంటసమయం ఆ తరువాత అలంకరణ ఉంటుంది. సాధారణరోజులకంటే గురు, శుక్రవారాల్లో ఉదయం వేళ రెండుమూడుగంటల వరకు స్వామివారి సేవలకు సమయం సరిపోతుంది. అలాంటిది వేసవిసెలవులు నేపథ్యంలో 13వతేదీ శుక్రవారం 75,096మంది భక్తులకు సంతృప్తికరంగా మహాలఘులో వెంకన్న దర్శనం చేయించడంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ, ఏవిఎస్ఒ రాజశేఖర్ స్వయం పర్యవేక్షణ దోహదపడింది. తిరుమలలో భక్తుల తాకిడి విపరీతంగా ఉంది. మేనెల 15వతేదీ నుండి విపరీతంగా భక్తుల రద్దీ కొనసాగుతోంది.ఇలా శుక్రవారం రోజు భక్తులకు దర్శన సమయం కూడా మూడుగంటలు తగ్గుతుంది. కేవలం 60వేలమంది నుండి 65వేలమంది భక్తులకు మాత్రమే దర్శనం చేయించే వీలుకలుగుతుంది. అయితే అదనపు ఇఒ వెంకయ్యచౌదరి నిరంతర పర్యవేక్షణ ఆలయ అధికారులు, సిబ్బంది సమన్వయంతో ఈ ఏడాది మే,జూన్‌నెలల్లోని శుక్రవారం రోజుల్లో దాదాపు 10వేలమందికి పైగా భక్తులకు స్వామివారి దర్శనభాగ్యం కల్పించడం జరుగుతోంది. ఇదే విషయంపై టిటిడి దర్శనగణాంకాలు పరిశీలిస్తే శుక్రవారంరోజులు మే 23వతేదీ 74,374మంది భక్తులకు, మే 30న 71,721మంది, జూన్ 6న 72,174మంది భక్తులకు దర్శనం చేయించారు.కాగా జూన్ 13న(శుక్రవారం)రోజు రికార్డుస్థాయిలో 75,096మంది భక్తులకు శ్రీవారి దర్శనం చేయించడం విశేషం.

## రక్తదాన దినోత్సవాన 34మంది రక్తదానం

**తిరుమల,జూన్ 14ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచరక్తదానదినోత్సవం పురస్కరించుకుని తిరుమలలోని అశ్వనీ ఆస్పత్రిలో శనివారం 34మంది భక్తులు రక్తదానం చేశారు. భక్తులు స్వచ్ఛంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం విశేషం. ఉదయం 10గంటల 2గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. అశ్వినీ ఆస్పత్రి సివిల్ సర్జన్ డాక్టర్ కుసుమకుమారి, డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ సుబ్బారెడ్డి, రక్తనిధి మెడికల్ అధికారి డాక్టర్ శోభారాణి, హెడ్‌నర్స్ సావిత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## 'సద్గమయ' కార్యక్రమం వాయిదా

**తిరుమల,జూన్ 14ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి విద్యాసంస్థల్లో చదువుకునే విద్యార్థులకు దైవభక్తి, నైతిక విలువలు, నిజాయితీ, క్రమశిక్షణ, సమాజంపట్ల బాధ్యతలు ఇతర అంశాలపై అవగాహన కల్పించేందుకు "సద్గమయ"కార్యక్రమం వాయిదాపడింది. కొన్ని పరిపాలన కారణాలతో ఈ కార్యక్రమం వాయిదా వేయడం జరిగిందని, తదుపరి తేదీలు తెలియజేస్తామని టిటిడి తెలిపింది. ఈ కార్యక్రమాన్ని ఈనెల 16వతేదీ ఉండి 19వరకు నాలుగురోజులు టిటిడికి చెందిన 7 పాఠశాల్లో టిటిడి విద్యార్థులకు నిర్వహించాలని నిర్ణయించారు. అయితే వాయిదా పడింది.

## గుడిమల్లం పరశురామేశ్వరాలయాన్ని శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధం చేస్తాం!

### దేవాదాయశాఖ కమిషనర్ రామచంద్రమోహన్



శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం కోసం నిరీక్షిస్తున్న జనం

**శ్రీకాళహస్తి,జూన్ 14 ప్రభాతవార్త** ప్రపంచ ప్రసిద్ది చెందిన గుడిమల్లం పరశురామేశ్వరాలయాన్ని శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా తీసుకునే ప్రతిపాదన త్వరలో రూపకల్పన చేయనున్నట్లు రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ రామచంద్రమోహన్ తెలిపారు.శనివారం శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్న ఆయన జ్ఞాన ప్రసూనాంబసదన్‌లో ఆయన్ను కలసి మీడియాతో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రధానా ఆలయాలకు రోజూ సుమారు 20 నుంచి 25లక్షల మంది దర్శనాలు చేసుకుంటున్నారని ఆయన వివరించారు.వారికి సంతృప్తికర దర్శనం కల్పించుటకు ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఇక అభివృద్ధికి సంబంధించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఓ వైపు మాస్టర్‌ప్లాన్‌లను మరో వైపు భక్తుల సదుపాయాలకు సంబంధించిన బస సౌకర్యాలకు, వచ్చిన ప్రతి భక్తుడు మళ్ళీ మళ్ళీ దేవాలయాలకు రావాలనే విధంగా పరుగులు తీయాలని ఆదేశించారని ఈ నేపథ్యంలో తాము ప్రణాళికలు రూపొందించుకొని అమలు చేస్తున్నామని వివరించారు.భక్తుడు ఆలయానికి వచ్చినపుడు దైవదర్శనం తృప్తిగా చేసుకున్నామనే అనుభూతి కల్గేవిధంగా ఏర్పాట్లు చేయాలని ఆయా దేవాలయాల ఇఓలకు ఆదేశించినట్లు వివరించారు.

## పెన్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సింహాద్రి కృష్ణప్రసాద్, జనరల్ సెక్రటరీగా గరికిపాటి వెంకట సాంబశివరావు (శివ)



పెన్ నూతన కార్యవర్గం

**విజయవాడ, జూన్ 14:** హక్కుల పోరాటాలను అధిగమించి, నిరంతర బాధ్యతాయుతమైన సామాజిక స్పృహతో జర్నలిస్టుల ఐక్యతను పరిరక్షిస్తూ, సమకాలీన ఆధునిక అంశాలపై సమన్వయంతో యూనియన్‌ను ముందుకు తీసుకెళ్తామని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ న్యూస్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (పెన్)రాష్ట్ర కమిటీ వ్యవస్థాపకుడు, రాష్ట్ర అధ్యక్షుడు బడే ప్రభాకర్ తెలిపారు. విజయవాడలోని యూనియన్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన రాష్ట్ర కమిటీ కార్యవర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సంఘ కీర్తిని ప్రతిబింబించేలా సమర్థవంతమైన సేవలను అందించేందుకు కొంతమంది నిబద్ధతగల జర్నలిస్టులకు ప్రధాన బాధ్యతలు అప్పగించారు.ఈ సందర్భంగా నాలుగు దశాబ్దాలుగా పాత్రికేయ రంగంలో విలువలతో కూడిన సేవలందిస్తున్న సింహాద్రి కృష్ణప్రసాద్‌ను రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా, ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో చురుగ్గా దూసుకుపోతున్న గరికిపాటి వెంకట సాంబశివరావు (శివ)ను యూనియన్ జనరల్ సెక్రటరీగా, సీనియర్ జర్నలిస్టు లేబాక నాగేశ్వరరావును రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకుంది.అలాగే, పెన్ కృష్ణా జిల్లా కన్వీనర్‌గా సమాజ హితకరుడిగా పేరుగాంచిన నిబద్ధతగల సీనియర్ పాత్రికేయుడు గడ్డిపాటి సుదీర్‌ను కమిటీ ఏకగ్రీవంగా నియమించింది.నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నేతలను సంఘ రాష్ట్ర అధ్యక్షుడు, నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా), న్యూఢిల్లీ ఉపాధ్యక్షుడు బడే ప్రభాకర్, సంఘ లీగల్ సలహాదారు కొండవీటి ఈశ్వరరావు, మహిళా కార్యదర్శి బద్దం సుమలత, టీవీ రంగారావు , అప్పికట్ల శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు. ఇంకా ఈ కార్యక్రమంలో కోట సుబ్బారావు, బీడీఆర్ ప్రసాద్,జొన్న రవిశంకర్, అన్నం శివరామకృష్ణ తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు.

# పేదవారి సంక్షేమమే టిడిపి అజెండా

## చదువుకునే పిల్లలందరికీ 'తల్లికి వందనం' :మంత్రి కొలుసు పార్థసారథి

**ఏలూరు ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని , కుటుంబంలో చదువుకునే ప్రతీ ఒక్కరికి ఖితల్లికి వందనంఖి పథకం వర్తింపజేస్తోందని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధ శాఖా మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. మంత్రి క్యాంపు కార్యాలయంలో శనివారం "తల్లికి వందనం పథకం" లబ్ధిదారులతో కలిసి మీడియాతో మాట్లాడారు.. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తల్లికి వందనం పథకంలో భాగంగా కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు ఉన్నా కూడా ఇచ్చిన మాటకు కట్టుబడి తెలుగుదేశం ప్రభుత్వం ప్రతి ఒక్కరికి తల్లికి వందనం పథకం ఇచ్చిందని ఈరోజు రాష్ట్రంలో తల్లులందరు సంతోషంగా ఉన్నారని అన్నారు. గత వైసిపి ప్రభుత్వం ఎందరు పిల్లలు ఉన్న అమ్మబడి పథకం ద్వారా కుటుంబంలో ఒకరికి మాత్రమే మాత్రమే అమ్మ ఒడి పథకం వర్తింపజేశారని అన్నారు. ఇప్పటికీ వైసీపీ నాయకులు తమ పథకాన్ని కాపీ కొట్టారు అంటున్నారని పథకాలకు రూపుకర్త అన్న డాక్టర్ నందమూరి తారక రామారావు ని ఆ పథకాలే రూపురేఖలు మార్చుకొని ఈ రకంగా తయారయ్యాయని ఇప్పటికైనా విమర్శలు మానుకుంటే మంచిదని సూచించారు. వైసిపి ప్రభుత్వంలో 42 లక్షల మందికి మాత్రమే అమ్మబడి పథకం వర్తింపజేశారని ఇప్పుడు తల్లికి వందనం పథకం ద్వారా దాదాపు 65 లక్షల మందికి ఈ పథకం ద్వారా న్యాయం చేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులుతో విద్యార్థులతో మంత్రి ముచ్చటించారు. ఈ సందర్భంగా వారు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. నూజివీడు నియోజకవర్గంలో ఒక్కొక్క ఇంట్లో ఇద్దరు,ఒక్కొక్క ఇంట్లో ముగ్గురు చొప్పున తల్లికి వందనం తమ ఖాతాల్లో జమ అయిన కుటుంబాలు చాలా ఉన్నాయని చిన్నారుల తల్లిదండ్రులు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేశారన్నారు. ఆగస్టు 15 తేదీ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అమలు చేస్తున్నామన్నారు, ఇప్పటికే ఉచిత గ్యాస్ పంపిణీ చేశామని మంత్రి తెలిపారు, త్వరలో అన్నదాతా సుఖీభవ కార్యక్రమం కింద రైతులకు ఆర్థిక సహాయాన్ని అందజేస్తామని మంత్రి పేర్కొన్నారు. సూపర్6 లో ఇచ్చిన హామీలన్నీ ప్రజల ఆకాంక్షల మేరకు హామీలన్నీ నెరవేర్చి వారి సంతోషానికి అభివృద్ధికి బాటలు వేస్తున్న ప్రభుత్వం మాది అని మంత్రి అన్నారు.



## పెంచలకోనలో వైభవంగా పెనుశిల లక్ష్మీనృసింహుని కల్యాణం

### దర్శనానికి పోటెత్తిన భక్తులు

**రాపూరు (నెల్లూరు), జూన్ 14, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శనివారం శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి దర్శనానికి పెద్ద ఎత్తున భక్తులు పోటెత్తిపోయారు. బ్రహ్మోత్సవాల అనంతరం వచ్చిన 5వ శనివారం కావడంతో స్వామి వారి ఆలయంలో భక్తుల రద్దీ నెలకొంది. తెల్లవారుజామున 4.30కి స్వామి వారి మూలమూర్తికి అభిషేకం గోపూజ, పూలాంగి సేవ నిర్వహించారు. ఉద యం 9.30కి స్వామి వారి ఆస్థాన మండపంలో స్వామి వారికి ఉభయ దేవేరులైన ఆధిలక్ష్మి, చెంచులక్ష్మి అమ్మవార్లతో వేదపండితులు, వేద మంత్రోచ్ఛరణలతో కళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు.సాయంత్రం స్వామి,అమ్మవార్లను తిరుచ్చిపై వుంచి తిరుచ్చిఉత్సవం నిర్వహించారు. తదుపరి స్వామి అమ్మవార్లకు సహస్ర దీపాలంకరణ మండపంలో ఊంజల్ సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన భోజన,వసతి ఏర్పాట్లను ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి,ఆధ్వర్యంలో సినియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీ నారాయణ, ఎఇ వినోద్, సిబ్బంది నరసింహా, వెంకటసుబ్బయ్య, తదితరులు పర్యవేక్షించారు. స్వామి వారి పూజా కార్యక్ర మాలను శాస్త్రోక్తంగా ఆలయ ప్రధానార్చకులు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, అర్చక స్వాములు గుండ్లూరు శశి స్వామి, మధు స్వామి, వర్ధన్ స్వామి, వెంకట బాలజీ స్వామి, వినోద్ స్వామి, నాగరాజు స్వామి, సాయి స్వామి నిర్వహించారు.

## నీట్-2025 ఫలితాల్లో ఆలిండియాలో శ్రీచైతన్య అగ్రస్థానం




### ఆలిండియా ఫస్ట్ ర్యాంకు శ్రీచైతన్య క్లాస్‌రూమ్ ప్రోగ్రామ్ విద్యార్థిదే

**హైదరాబాద్, జూన్ 14, ప్రభాతవార్త:** శనివారం విడుదలైన నీట్-2025 ఫలితాల్లో ఆలిండియా ఫస్ట్ ర్యాంక్ సాధించి శ్రీచైతన్య తన ఆధిపత్యాన్ని కొనసాగించింది. టాప్ ర్యాంకుల్లోనూ, టోటల్ ర్యాంకుల్లోనూ తిరుగులేని అగ్రస్థానంతో దూసు కెళ్లింది. ఆలిండియా 1వ ర్యాంక్ కవిష్ (జనరల్-ఇడబ్ల్యుఎస్) 5వ ర్యాంక్ దివ్య(ఎస్సీ) 6వ ర్యాంక్ మహమ్మద్ సమీర్(ఒబిసి), 8వ ర్యాంక్ బి.ధీరజ్ కుమార్(ఎస్టీ), 10వ ర్యాంక్ మంగరి వరుణ్ (ఒబి సి-ఎన్‌సిఎల్) ఆలిండియా టాప్-10లోపు 5 ర్యాంకులు శ్రీచైతన్య క్లాస్ రూమ్ ప్రోగ్రామ్ విద్యా ర్థులే. నీట్‌లో ఎప్పటికీ శ్రీచైతన్యదే అగ్రస్థానం అని మరోసారి నిరూపిం చింది.

ఈ సందర్భంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ సుష్మ మాట్లాడుతూ నాణ్యమైన శిక్షణను అందిస్తూ.. అనితర సాధ్యమైన ప్రోగ్రాములు, మైక్రో షెడ్యూల్స్, ఇంటర్నల్ ఎగ్జామ్స్, ర్యాంకింగ్ సిస్టమ్స్, దేశంలోనే టాప్ ఫ్యాకల్టీ కారణంగానే ఇంతటి ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. నీట్-2025 ప్రశ్నపత్రం కష్టంగా ఉన్నా కూడా సీటు సాధించే విద్యార్థుల సంఖ్య గత యేడాది కంటే 15 శాతం పెరగడం అనేది మా కోచింగ్ సామర్థ్యానికి నిదర్శనంగా భావిస్తున్నాం. తెలుగు రాష్ట్రాల నుండి ఆలిండియా ఓపెన్ కేటగిరిలో 100లోపు అత్యధిక ర్యాంకులు శ్రీచైతన్య విద్యార్థులే సాధించటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇన్ఫినిటీ లెర్న్ టెక్నాలజీ సహాయంతో అందించిన అత్యుత్తమ శిక్షణ వల్ల మా లాంగ్‌టర్మ్ విద్యార్థులు కూడా అత్యధిక సంఖ్యలో అత్యుత్తమ ర్యాంకులు సాధించారు. నీట్-2026కి సరికొత్త ఎఐ టెక్నాలజీతో నీట్ వైద్య లాంగ్‌టర్మ్ శిక్షణ ఇస్తు న్నట్లు, అందువల్లే నీట్ ప్రవేశాల కోసం దేశ వ్యాప్తంగా విద్యార్థులు శ్రీచైతన్యనే కోరుకుంటు న్నారని వివరించారు. ఇటీవల విడుదలైన ఐఐటీ అడ్వాన్స్‌డ్‌లోనూ శ్రీచైతన్య విద్యార్థులు సత్తా చాటుకుంటారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందిని ఆమె అభినందించారు.

## రాష్ట్ర జనాభా గణన విభాగం డైరెక్టర్‌గా జె.నివాస్

**విజయవాడ,జూన్14,ప్రభాతవార్త ప్రతినిధి** ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక శాఖలో అదనపు కార్యదర్శి హోదాలో పనిచేస్తున్న 2010 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి జె.నివాస్ ఏపీకి సంబంధజంచిన జనాభా గణన విభాగం/సిటిజెన్ రిజిస్ట్రేషన్ విభాగం డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ఆయన 2025 డిసెంబరు 31 వరకు లేదా తదుపరి ఉత్తర్వులు వెలువడేంత వరకు ఆ పోస్టులో కొనసాగ నున్నారు. రిజిస్ట్రేషన్‌లు స్టాంపుల విభాగం ఐజీగా పనిచేస్తున్న 2011 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి ఎం.హరినారాయణన్ కేంద్ర ప్రభుత్వ మంచినీరు,పారిశుధ్ధ విభాగం డైరెక్టర్‌గా నియమితులయ్యారు.

వైద్య,ఆరోగ్య శ్రాఖ కమీషనర్ జి.వీరపాండ్యన్‌కు రిజిస్ట్రేషన్‌లు,స్టాంపుల శాఖ ఐజీగా పూర్తి అదనపు భాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు.

## వైకాంగ్రెస్ హయాంలో శ్రీనిధి మళ్లింపుపై విచారణ: మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**విజయవాడ,జూన్14,ప్రభాతవార్తప్రతినిధి:**వైకాపా ప్రభుత్వంలో స్త్రీ నిధి నిధుల మళ్ళింపుపై విచారణ చేసి, భాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను సెర్ప్ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదేశించారు. రాష్ట్ర స్థాయి కార్యాలయం నుంచి క్షేత్రస్థాయి వరకు గత ప్రభుత్వంలో జరిగిన అవకతవకలు గుర్తించి, ఇందుకు బాధ్యులైన అధికారులపై జిల్లా/మండల స్థాయిల్లో కేసులు నమోదు చేయించాలని స్పష్టం చేశారు. విజయవాడ లోని కార్యాలయంలో స్త్రీ నిధి మొదటి త్రైమాసిక సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...2025-26 ఏడాదికి గాను స్త్రీ నిధి ద్వారా రూ.5,700 కోట్ల రుణం మంజూరు లక్ష్యంగా పెట్టుకున్నాం. అర్హులైన మహిళలకు రూ.50వేల నుంచి రూ.లక్ష వరకు వారి అవసరాలకు అనుగుణంగా తక్కువ వడ్డీకి రుణాలు అందించాలి. డిజిటల్ ఫైనాన్స్ దిశగా మహిళలను ముందుకు నడిపించాలి. డిజిటల్ రికవరీ యాప్‌పై అవగాహన కల్పించాలి. సీఐఎఫ్ రుణాలను ఇకపై స్త్రీ నిధి ద్వారానే అందించాలి.వాటి రికవరీ కూడ పర్యవేక్షించాలి' అని వెల్లడించారు. సెర్ప్ సిఈఓ వాకాటి కరుణ మాట్లాడుతూ సభ్యులు రుణాల కోసం ధరఖాస్తు చేసుకున్న 48 గంటల్లో మంజూరు చేయాలని పేర్కొన్నారు.

# నీట్-2025 ఫలితాల్లో రికార్డులతో కొనసాగిన నారాయణ విజయపరంపర!




### తెలుగు రాష్ట్రాల్లో 1 ర్యాంక్(ఓపెన్ కేటగిరీ)నారాయణ క్లాస్‌రూమ్ విద్యార్థిదే!

### ఆల్ కేటగిరిలో టాప్ 10లోపు 8 ర్యాంకులు నారాయణవే!

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,జూన్13:** వైద్యవిద్య ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్-2025 ఆలిండియా ఆల్ కేటగిరీలలో నారాయణ విద్యార్థులు విజయదుందుభి మోగించారు. ఆలిండియా ఓపెన్ కేటగిరీలో మృణాల్ కిషోర్ ఝా(హెచ్‌టి నెం. 2313103182) 4వ ర్యాంక్,కేశవ్ మిట్టల్(హెచ్‌టినెం. 250410409767) 7వ ర్యాంక్, సౌమ్యశర్మ (హెచ్‌టి నెం. 250410231562) 14వ ర్యాంక్, కె.జీవన్ సాయికుమార్(హెచ్‌టినెం.250410773906) 18వ ర్యాంక్,రూపయన్ పాల్ (హెచ్‌టినెం. 2504100 13768) 20వ ర్యాంక్‌తో సంచలన విజయం అందుకు న్నారు.

వీటితోపాటు 35,47,49,59, 66,70, 71,73,75,77,80,87,93,94,95 వంటి 100 లోపు22 ర్యాంకులు, 1000లోపు 85 ర్యాంకులు నారాయణ విద్యార్థులు కైవసం చేసుకున్నారు. అలాగే ఆలిండియా అన్ని కేటగిరీల్లో 1,2,3,3,4,4,7,10 వంటి 10 లోపు 8 ర్యాంకులు,100 లోపు 65 ర్యాంకులు,1000 లోపు 216 ర్యాంకులు సాధింపజేసే సరికొత్త రికార్డు నెలకొల్పి ఆలిండియా అగ్రగామిగా నిలిచిందని నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్స్ డా.సి.సింధూర నారాయణ,పి.శరణి నారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా డా.పి.సింధూర నారాయణ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో ఓపెన్ కేటగిరీల్లో ఫస్ట్ ర్యాంక్ సాధించటం తెలుగు వారికి ఎంతో గర్వకారణమన్నారు.

విశిష్టమైన ప్రణాళికలతో రూపొందించిన స్టార్ సీఓ బ్యాచ్,ఎన్-40 ప్రోగ్రామ్‌ల ద్వారా మాత్రమే టాప్ ర్యాంకుల సాధన నిరంతరాయంగా కొనసాగుతోందని పేర్కొన్నారు. సీబీఎస్‌ఈ సిలబస్ ఆధారంగా చేసుకుని నిర్వహించబడుతున్న నీట్ పరీక్ష కోసం అత్యంత వినూత్న విద్యాప్రణాళిక వలనే ఈ టాప్ ర్యాంకులు సాధించగలిగామని తెలిపారు. సీబీఎస్‌ఈ బయాలజీ సబ్జెక్టులో తెలుగు విద్యార్థులు ఎటువంటి అసౌకర్యానికి లోనుకాకుండా,ఫిజిక్స్ కెమిస్ట్రీలలో సిబిఎస్ఈ వారు తాయరు చేసే ప్రశ్నా పత్రాలకు అనుగుణంగా అకడమిక్ ప్రోగ్రామ్‌ను తయారు చేసి కాన్సెప్ట్ బేస్‌డ్ విద్యావిధానాన్ని పరిగణనలోకి తీసుకోవటం వలనే అత్యధిక సంఖ్యలో టాప్ ర్యాంకులు సాధించగలిగామని ఈ సందర్భంగా చెప్పారు.

శరణినారాయణ మాట్లాడుతూ జాతీయ స్థాయి నీట్‌లో నారాయణ జైత్రయాత్ర నిర్విరామంగా కొనసాగుతోందని ఆనందం వ్యక్తం చేశారు. గత 46 సంవత్సరాలుగా పోటీ పరీక్షలన్నింటా విజయ ప్రస్థానాన్ని నారాయణ విద్యాసంస్థదే అని గుర్తు చేశారు. ఇంతటి ఘనవిజయం సాధించిన విద్యార్థులకు,తల్లిదండ్రులకు,అధ్యాపకులకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పునీత్ కొత్తప అభినందనలు తెలియజేశారు.

## శ్రీసిటీకి రెడ్‌క్రాస్ పురస్కారం

**సత్యవేడు, జూన్ 14 ప్రభాతవార్త:** శ్రీసిటీ నిర్వహించిన రక్తదాన శిబిరం రాష్ట్రంలో అత్యుత్తమ రక్తదాన శిబిరాల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. ఈ మేరకు 2025 ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా ఇండియన్‌రెడ్‌క్రాస్ సొసైటీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖచే ఉత్తమ పురస్కారం అందుకుంది. గుంటూరులోని భారతీయ విద్యాభవన్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌ఈ అవార్డును ప్రదానం చేశారు. శ్రీసిటీ ఫౌండేషన్ సీనియర్ మేనేజర్ సురేంద్ర కుమార్, ఇసుజు మోటార్స్ ఇండియా, యాక్సెలెంట్, ఫార్మాసైన్స్ ప్రతినిధులు అవార్డును స్వీకరించారు.పై కార్యక్రమంలో పలువురికి పురస్కారాలు పంపిణీ చేయగా 2023-24 సంవత్సరానికి ఒకే శిబిరంలో సేకరించిన అత్యధిక రక్త యూనిట్లు విభాగంలో శ్రీసిటీ ద్వితీయ స్థానంలో నిలిచింది. ఇది సామాజిక బాధ్యత, ప్రజారోగ్యం పట్లశ్రీసిటీ నిరంతర నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. రెడ్‌క్రాస్ అవార్డు పట్ల సంతోషం వ్యక్తం చేసిన శ్రీసిటీ డైరెక్టర్(సీఎస్ఆర్) నిరీషా సన్నారెడ్డి,ఈ గుర్తింపు పారిశ్రామిక అభివృద్ధి సామాజిక నిబద్ధతతో కలసి నడవాలనే తమ నమ్మకాన్ని పునరుద్ఘాటిస్తుందన్నారు. ప్రాణాలను కాపాడే లక్ష్యంతో చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమంలో చేతులు కలిపిన తమ ఉద్యోగులు, పరిశ్రమల కార్మికులందరికి కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్ర వ్యాప్తంగా వికసిత్ భారత్ సంకల్ప సభలు

### బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి



**విజయవాడ, జూన్ 14:** వికసిత్ భారత్ సంకల్ప సభలు రాష్ట్ర వ్యా ప్తం గా ఉన్న అన్ని మండలాల్లో నిర్వహించ నున్నట్లు బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటి పురంధేశ్వరి ప్రకటించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 11సం.పరిపాలనలో అభివృద్ధి, సంక్షేమం క్షేత్ర స్థాయిలో వివరించేందుకు ఈ సభలు ఉద్దేశంగా పురంధేశ్వరి వెల్లడించారు. ఈమేరకు మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి నేతలతో ఆడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ ఆడియో కాన్ఫరెన్స్ లో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి మాట్లాడుతూ మండలాల్లో సభలకు జిల్లా స్థాయి లో ముందు గా కార్యాచరణ యోజన చేయాలని పార్టీ శ్రేణులు కు వివరించారు. నరేంద్ర మోడీ పరిపాలనలో నే అభివృద్ధి ఫలాలు ప్రజలకు చేరువ అయ్యాయని చెప్పారు. బిజెపి ప్రజా ప్రతినిధులు, జిల్లా, రాష్ట్ర స్థాయి నేతలు ఈసభల్లో ముఖ్య వక్తలు గా హాజరు అవుతారన్నారు.ఆడియో కాన్ఫరెన్స్ లో బిజెపి రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్ జీ పలు సూచనలు చేశారు.బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గారపాటి సీతారామంజనేయ చౌదరి (తపన. ఫౌండేషన్), సన్నపురెడ్డి దయాకర్ రెడ్డిలు కార్యక్రమం యోజన వివరించారు.

## టీంవర్క్‌తో భక్తులకు సేవలందించాలి: అధికారులతో ఇఒ



దాతలందించిన హారం

**ఇంద్రకీలాద్రి, జూన్ 14, ప్రభాతవార్త** బెజవాడ దుర్గమ్మవారిని దర్శించుకోడానికి వచ్చే భక్తుల సౌకర్యాలను టీం వర్క్‌తో పనిచేసి భక్తుల సంతృప్తే ప్రధాన ధ్యేయంగా పనిచేస్తూ అందుకోసం క్షేత్రస్థాయిలో నిరంతరం పరిస్థితులను గమనిస్తుండాలని శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ వికె శీనా నాయక్ అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. శనివారం బదిలీపై వచ్చి దుర్గమ్మవారి ఆలయంలో విధుల్లో చేరిన సిబ్బందితో ఆయన సమావేశమయ్యారు. ప్రభుత్వ ఆదేశానుసారం అందరం కలిసికట్టుగా పనిచేస్తూ భక్తులకు సౌకర్యాలందించాలన్నారు. పనిచేయని వారిని ఉపేక్షించబోనని హెచ్చరించారు. ప్రతివారం దేవాలయాల ర్యాంకింగ్‌ను ప్రభుత్వం పరిశీలిస్తుందని, సిబ్బంది పనితీరు పైనే దుర్గమ్మవారి ఆలయ ర్యాంకింగ్ ఆధార పడి వుంటుందని స్పష్టం చేశారు. ఎఇఓలు, సూపరింటెండెంట్లు, గుమాస్తాలు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ ఉపయోగంలో లేని / పనికిరాని వస్తువులను వెంటనే అక్కడినుండి తొలగించి దేవస్థానం పరిశుభ్రంగా వుంచాలన్నారు. శానిటేషన్, సెక్యూరిటీ తదితర వ్యవస్థలన్నింటిని నిరంతరం పరిశీలిస్తు భక్తులకు ఇబ్బంది రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. భక్తులనుండి ప్రభుత్వానికి పంపాల్సిన బాధ్యత మనపై వుందన్నారు. ఆ ఫీడ్‌బ్యాక్‌లో దుర్గమ్మ ఆలయం ఎల్లప్పుడు మంచి స్థానం సాధించాలని సూచించారు. వృద్ధుల, వికలాంగుల వాహనాలు సరిగా సేవలందించాలని, పబ్లిక్‌ట్రాన్స్‌పోర్టు సిబ్బందిలో ఖచ్చితమైన మార్పు రావాలన్నారు. దేవస్థానం లాండ్స్ కౌలు, లీజులు స్టేటస్ లను సక్రమంగా సమర్పించాలన్నారు. దేవస్థానం స్థలాలు కొన్ని ఇటీవల ఆక్రమణలకు గురయ్యాయని వచ్చిన వార్తలు, వాటిపై పంపిన నివేదికలు పరిశీలించాలని, కోర్టుకేసులు పరిశీలించి న్యాయపరమైన పరిష్కారాలకోసం చర్యలు తీసుకోవాలన్నారు. దుర్గాఘాట్లో షాపుల వారికి ఇచ్చిన లైసెన్సు లు పరిశీలించి అద్దెబకాయిలపై నివేదిక ఇవ్వాలన్నారు.

## డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం: మంత్రి నారాయణ

**రామచంద్రాపురం, జూన్ 14 ప్రభాతవార్త:** ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయడానికి కృషి చేస్తున్నట్లు పురపాలక శాఖ మంత్రి నారాయణ తెలిపారు. శనివారం సి.రామాపురంలోని డంపింగ్ యార్డును ఆయన నగరపాలక సంస్థ అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలను ఒకటి తరువాత మరొకటి అమలు చేయనున న్నట్లు తెలిపారు. మునిసిపల్ శాఖ ద్వారా ప్రజలకు అందాల్సిన సేవలను, సౌకర్యాలను పారదర్శక ంగా అమలు చేస్తామన్నారు. గత ప్రభుత్వం వదలివెళ్ళిన 85 లక్షల టన్నుల లెగసిని, ఆర్థిక అవకతవకలతో రూ.10 లక్షల కోట్ల అప్పులను వారసత్వంగా వదలి వెళ్ళినట్లు తెలిపారు. విజన్ కలిగిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు క్లీన్ అండ్ గ్రీన్ చేపట్టి లెగసిని శుభ్రం చేసే కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన మంచినీటిని అందించే ఏషియన్, ఇన్వెస్ట్‌మెంట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రోగ్రామ్ ద్వారా రూ.5,350 కోట్ల కార్యక్రమం గత ప్రభుత్వం వైఫల్యం కారణంగా ఆగిపోయిందన్నారు. ఈ కార్యక్రమాన్ని పునరుద్ధరించడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, యాదవ కార్పోరేషన్ చైర్మన్ నరశింహ యాదవ్, నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ అమరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్ నేరం నిరూపించగలరా, లేకపోతే క్షమాపణ చెబుతారా?: మంత్రి సవిత



**విజయవాడ,జూన్14,ప్రభాతవార్తప్రతినిధి:** తల్లికి వందనం పథకం అమలుతో పేద విద్యార్థుల ఇళ్లలో ఆనందం వ్యక్తమవుతోందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చడంతో, జగన్ రెడ్డి, ఆయన పార్టీ నాయకులకే ఓర్వలేకపోతున్నారని, మంత్రి నారా లోకేశ్ పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. మంత్రి లోకేశ్ పై చేసిన ఆరోపణలు నిరూపిస్తే తాను మంత్రి పదవితో పాటు ఎమ్మెల్యే పదవికి కూడా రాజీనామా చేస్తానని, లేకుంటే పులివెందుల ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తారా..? అని జగన్ ను మంత్రి సవిత సవాల్ విసిరారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. సూపర్ సిక్స్ పథకాల అమలులో భాగంగా ముఖ్యమైన తల్లికి వందనం పథకాన్ని సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. ముందుగానే చెప్పిన విధంగా పాఠశాలలు ప్రారంభం రోజున ఈ పథకానికి సీఎం చంద్రబాబునాయుడు శ్రీకారం చుట్టారన్నారు. ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికి ఈ పథకం వర్తింపజేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తల్లికి వందనం పథకం కింద అర్హులైన 67,27,164 మంది విద్యార్థులను గుర్తించామన్నారు. వారందరికీ రూ.10,091 కోట్లు వెచ్చించామన్నారు. ఒక్కో విద్యార్థికి రూ.13 వేల చొప్పున రూ.8,745 కోట్లను నేరుగా వారి తల్లుల ఖాతాలో జమచేశామన్నారు. మిగిలిన రూ.2 వేలు చొప్పున రూ. రూ.1,346 కోట్లను పాఠశాలల అభివృద్ధికి కేటాయించామన్నారు.తల్లి ప్రేమకు జగన్ పరిమితి పెడితే, తమ ప్రభుత్వం తల్లి ప్రేమకు హద్దుల్లేకుండా తల్లికి వందనం పథకం అమలు చేస్తోందని మంత్రి సవిత వెల్లడించారు. 2019 ఎన్నికల్లో ఇద్దరు పిల్లలకు అమ్మఒడి పథకం అందజేస్తామని జగన్ రెడ్డి హామీ ఇచ్చి, మాటతప్పారని మండిపడ్డారు. ఇంట్లో ఇద్దరకు ముగ్గరు పిల్లలున్నా కేవలం ఒకరికి మాత్రమే అమ్మఒడి పథకం కింద రూ.13 వేలు అందజేశారన్నారు. 2022 - 23లో 42,61,965 మంది విద్యార్థులకు మాత్రమే అమ్మఒడి పథకం కింద వర్తింపజేశారన్నారు. వారందకీ అప్పట్లో రూ.5,540 కోట్లు మాత్రమే ఇచ్చారన్నారు.

# పట్టణ స్థానిక సమగ్రాభివృద్ధి లక్ష్యంగా జిఐఎస్ ఆధారిత బృహత్తర ప్రణాళికలు

### -అమృత్ పథకం ద్వారా నిధులు - కీలకం కానున్నమాస్టర్ ప్లాన్

**విజయవాడ,జూన్14,ప్రభాతవార్తప్రతినిధి:** భౌగోళిక సమాచార వ్యవస్థ(జీఐఎస్) ఆధారిత బృహత్తర ప్రణాలికలు(మాస్టర్ ప్లాన్లు) పట్టణ స్థానిక సంస్థల్లోరాబోతున్నాయి. నగరాలు, పట్టణాల్లో ప్రజల భవిష్యత్తు అవసరాలు,అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఆధునిక సాంకేతికతకు అనుసంధానించి వీటిని రూపొందిస్తున్నారు. దశాబ్దాల క్రకితం నాటి ఆటో క్యాడ్ మాస్టర్ ప్లాన్ల స్థానంలో జీఐఎస్ ఆధారిత మాస్టర్ ప్లాన్లు ప్రవేశపెట్టి అమలు చేయనున్నారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం అమృతల్ పథకంలో 65 నగరాలు,పట్టణాలకు రూ.96 కోట్లు కేటాయించింది. తొలి విడతగా 26 పట్టణ స్థానిక సంస్థలకు జీఐఎస్ ఆధారిత మాస్టర్ ప్లాన్లు సిద్ధమ య్యాయి. మిగిలిన చోట్ల పనులు వివిధ దశల్లో ఉన్నాయి. సీఆర్‌డీఏ మినహా మిగిలిన 20 పట్టణాభివృద్ధి సంస్థలకు (యుడీఏ)కూడడా జీఐఎస్ ఆధారిత బృహత్తర ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఇందుకయ్యే ఖర్చును పట్టణాభివృధజ్ఞ సంస్థలు తమ సొంత నిధుల నుండి భరించనున్నాయి. విశాఖపట్నం,తిరపతి,కడప,అనంతపురం,క ర్నూలు పట్టణాభివృద్ధి సంస్థలకు సంబంధించి మాస్టర్ ప్లాన్లు సిద్ధమయ్యాయి. మిగిలిన చోట్ల పనులు వివిధ దశల్లో ఉన్నాయి. డ్రోన్ల ద్వారా ఆయా ప్రాంతాల్లో చిత్రాలు తీసి ఆధునిక సాంకేతికతను అనుసంధానించడం వంటి ప్రక్రియ చేపడుతున్నారు. ముసాయిదా మాస్టర్ ప్లాన్‌ను తయారుచేసి ప్రజల నుండి అభ్యంతరాలు స్వీకరించాక తుది ప్లాన్‌ను ఆమోదిస్తున్నారు. నగరాలు, పట్టణాల్లో కొత్త నిర్మాణాలకు అనుమతులు మొదలుకొని వివిధ అభివృద్ధి పనుల నిర్వహణ వరకు మాస్టర్ ప్లానే ముఖ్యమైన ఆధారం. రాష్ట్రం లోని 123 పుర,నగరపాలక సంస్థల్లో నగర పంచాయితీల్లో అనేక ఏళ్ళ క్రితం నాటి ఆటో క్యాడ్ మాస్టర్ ప్లాన్లపైనే ఇప్పటికీ ఆధారపడుతున్నారు. దీవల్ల క్షేత్రస్థాయి పరిశీలన తప్పనిసరి కావడంతో అనుమతుల్లో జాప్యమవుతోంది.

## ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి కొత్త ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ నియామకం

**విజయవాడ,జూన్14,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి కొత్త ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ. ఎనిమిది మంది వైద్యానికి పనులతో కమిటీ ఏర్పాటు. సభ్యులుగా జి సుబ్బారావు, విష్ణు మహేష్ బాబు, సిహెచ్ సుధాకర్, వరుణ్ రెడ్డి వై సాయి కిషోర్ ఎస్ సురేష్ బాబు ఎం జై చంద్ర నాయుడు కే మాధవి. మరో ఐదుగురు ఎక్స్ అఫీషియల్ సభ్యులుగా నియమించారు.

## హాథీరాంజీబావాజీ మఠంలో తెలుగుబంజరాలకు అవకాశం కల్పించండి

### - టిటిడికి బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత లేఖ

**తిరుమల,జూన్ 14ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడితో అనుబంధం ఉన్న హాథీరాంజీబావాజీ మఠంలో తిరుమలలో పూజలు, నిర్వహణ బాధ్యతలను తెలుగురాష్ట్రాల్లోని బంజారాలకు అవకాశం కల్పించాలని బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవిత కోరారు. ఈ మేరకు ఆమె టిటిడి ఛైర్మన్ నాయుడుకు, ఇఒ శ్యామలరావుకు లేఖరాశారనేది సమాచారం. తిరుమలకొండపై ఉన్న హాతీరాంజీమఠంలో ఆంధ్రప్రదేశ్,తెలంగాణాకు చెందిన బంజారా పీఠాధిపతులు మాత్రమే పూజలుచేసే అవకాశం ఇవ్వాలని కోరారు. ఇతరరాష్ట్రాల బంజారావాళ్ళకు అవకాశం ఇచ్చారని,దీన్ని మార్పుచేస్తే బావుంటుందని ఆమె కోరారు. ఆమె ఫోన్‌లో కూడా ఛైర్మన్‌తో సమాచారం అందించి కోరారు. దీనిపై త్వరలోనే బోర్డులో చర్చించి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు బిఆర్ఎస్ వర్గాలు తెలిపాయి.

## అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు మంచి పోషకాహారం - బాలామృతంలోను కొన్ని మార్పులు

**విజయవాడ జూన్14, ప్రభాతవార్త ప్రతినిధి:** అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు మంచి పోషక ఆహారం ఇవ్వాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.ఈ దిశలో ఇప్పటికే చర్యలు చేపట్టింది. పోషకాహారాన్ని రుచి కరమైనది అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం.ఆహారంలో ఎక్కువ పోష కాలుంటే చిన్నారులు ఆరోగ్యంగా ఎదుగుతారనే ప్రభుత్వం అభిప్రాయం, అందుకే డైటిషియన్స్, న్యూట్రిషన్‌తో చర్చించి కీలక నిర్ణయం తీసుకుంది. అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే 3-6 వయసున్న పిల్లలకు మధ్యాహ్న భోజనం మెనూలో మార్పులు చేయనుంది. వారంలో ఉడికించిన శనగలు అందించనుంది. అన్ని కూరలు, పప్పులో మునగ పొడిని వినియోగించ నుంది. బాలామృతంలోనూ చక్కెర స్థాయిని తగ్గించి మార్పులు చేసింది. బాలామృతంలో పోషకాలు పెంచేందుకు చేయాల్సిన మార్పులపై యుని సెఫ్, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూట్రీషన్ సెంట్రల్ ఫుడ్ టెక్నలాజికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ టాటా ట్రస్ట్ మంగళగిరి ఎయిమ్స్ ప్రతినిధుల బృందంతో కమిటీని వేసి మహిళా శిశు సంక్షేమ శాఖ సంక్షేమ శాఖ అధికారులు పలు దఫాలు చర్చించారు.

# దాడులు కొనసాగితే.. టెహ్రాన్ శిథిలం

## ఇజ్రాయెల్ రక్షణమంత్రి హెచ్చరిక

**టెల్అవీవ్, జూన్ 14:** ఆపరేషన్ 'రైజింగ్ లయన్' పేరుతో ఇరాన్ అణుస్థావరాలపై ఇజ్రాయెల్ దాడులు చేస్తున్న విషయం తెలిసిందే. దీంతో ఇరాన్ సైతం ఇజ్రాయెల్‌పై ప్రతిదాడులు చేస్తోంది. తొలుత భారీసంఖ్యలో డ్రోన్లను టెల్ అవీవ్‌పైకి పంపిన టెహ్రాన్ ఆ తర్వాత వందల సంఖ్యలో క్షిపణులను ప్రయోగించింది. దీంతో ఆగ్రహానికి గురైన ఇజ్రాయెల్ రక్షణమంత్రి కాట్జ్ ఇరాన్‌పై తీవ్రంగా మండిపడ్డారు. ఇరాన్ తమ దేశంపై క్షిపణులను ప్రయోగించడం కొనసా గిస్తే టెహ్రాన్ తగలబడిపోతుందని హెచ్చరించారు. పౌర నివాసాలపై దాడులు చేసి వారికి హాని తలపెట్టాలని చూస్తే ఆ దేశం తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ఖమేనీ తన చర్యలతో తన దేశంలోని ప్రజలను ప్రమాదంలోకి నెట్టేస్తున్నారని అన్నారు.

**టెహ్రాన్‌పై దాడులకు వైమానిక దళం సిద్ధం : ఐడిఎఫ్** ఇరాన్‌లోని పలు లక్ష్యాలపై తిరిగి దాడులు చేయడానికి తమ దేశ వైమానిక దళం సిద్ధంగా ఉందని ఐడిఎఫ్ తెలిపింది. ఈ మేరకు ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొంది. ఇందుకోసం ఐడిఎఫ్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ లెఫ్టినెంట్ జనరల్ ఇయాల్ జమీర్, ఇజ్రాయెల్ వైమానిక దళ చీఫ్ మేజర్ జనరల్ టోమర్ బార్ పరిస్థితులను అంచనా వేస్తున్నట్లు సమాచారం. కాగా టెల్‌అవీవ్‌పై టెహ్రాన్ చేస్తున్న దాడుల్లో ముగ్గురు ఇజ్రాయెల్ పౌరులు ప్రాణాలు కోల్పోయారు.



**అమెరికా, ఫ్రాన్స్, యుకె స్థావరాలపై దాడులు చేస్తాం : ఇరాన్:** తాము ఇజ్రాయెల్‌పై చేస్తున్న దాడులను ఆపడానికి అమెరికా, యుకె, ఫ్రాన్స్ వంటి దేశాలు ఇజ్రాయెల్‌కు సహకరిస్తే పశ్చిమాసియాలోని ఆయా దేశాల స్థావరాలను, నౌకలను లక్ష్యంగా చేసుకుంటామని ఇరాన్ హెచ్చరించింది. తమపై దాడులకు పాల్పడుతున్న టెల్‌అవీవ్‌కు వాషింగ్టన్ మద్దతునిస్తుందని ఇప్పటికే ఇరాన్ అధికారులు ఆరోపించిన విషయం తెలిసిందే. కాగా అవన్నీ తప్పుడు ప్రచారాలని అగ్రరాజ్యం కొట్టిపడేసింది.

ఆపరేషన్ 'రైజింగ్ లయన్' పేరుతో ఇరాన్‌పై ఇజ్రాయెల్ గురువారం అర్ధరాత్రి భీకరమైన దాడులు చేసింది. ఈ దాడుల్లో ఇరాన్‌కు చెందిన పలు కీలక మిలిటరీ అధికారులు, అణుశాస్త్రవేత్తలు మృతి చెందారు. దీనికి ప్రతీకారంగా ఇరాన్ కూడా భారీ దాడులకు దిగింది. శుక్రవారం అర్ధరాత్రి టెల్అవీవ్, జెరూసలేం లక్ష్యంగా ఇరాన్ క్షిపణులతో విరుచుకుపడింది. ఆయా ప్రాంతాల్లో డజన్ల కొద్దీ క్షిపణి దాడులు చేసింది. శనివారం ఇరుదేశాలు మళ్లీ ఒకదానిపై ఒకటి డ్రోన్లతో విరుచుకుపడ్డాయి.

**అయతుల్లా ఖమేనీ నివాస సమీపంలో వైమానిక దాడులు:** ఇజ్రా యెల్-ఇరాన్ మధ్య నెలకొన్న భీకర యుద్ధంలో పశ్చిమాసియా భగ్గుమంది. మిలిటరీ స్థావరాలే లక్ష్యంగా శుక్రవారం రాత్రి ఇరు దేశాలు పరస్పర దాడులకు దిగాయి. ఈ క్రమంలో ఓ అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీఖమేనీ నివాస సమీపం లోనూ వైమానిక దాడులు జరిగినట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన విడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. టెహ్రాన్‌లోని మోనిరియాలో ఈ వైమానిక దాడులు జరిగాయి. అక్కడే ఖమేనీ నివాసంతో పాటు ఇరాన్ అధ్యక్ష కార్యాలయం ఉంది. ఈ క్రమంలోనే అక్కడ దాడులు చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. స్థానిక మీడియా దీనికి సంబంధించిన విడియోను విడుదల చేసింది.




**మిలిటరీ చీఫ్‌గా అమీర్ హతామీ:** ఇదిలా ఉండగా ఇరాన్ మిలిటరీ చీఫ్‌గా అమీర్ హతామీని నియమించినట్లు ఖమేనీ పేర్కొన్నారు. ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడుల్లో ఇరాన్ మిలిటరీ చీఫ్ మహమ్మద్ బాఘేరి మృతి చెందిన విషయం తెలిసిందే. 2013 నుంచి 2023 వరకు హతామీ దేశ రక్షణ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. ఆపరేషన్ 'రైజింగ్ లయన్' పేరుతో గురువారం అర్ధరాత్రి నుంచి ఇరాన్‌పై ఇజ్రాయెల్ పెద్దఎత్తున దాడులకు దిగింది. ఈ దాడిలో టెహ్రాన్ పలు కీలకమైన మిలిటరీ అధికారులను, అణుశాస్త్రవేత్తలను కోల్పోయింది. దీనికి టెహ్రాన్ ప్రతిదాడులను కూడా చేసింది. టెల్అవీవ్ చేసిన దాడుల్లో 78 మంది ఇరాన్ పౌరులు మృతి చెందగా, 329 మంది గాయపడ్డారు.

# యేళ్లతరబడి చేసిన గూఢచర్యంతోనే విజయం

## అణుస్థావరాలు, శాస్త్రవేత్తల హత్యలపై ఇజ్రాయెల్ సైన్యం

**జెరూసెలెం, జూన్ 14:** ఇరాన్ అణు కార్యక్రమానికి చెందిన కీలక వ్యక్తులపై ఇజ్రాయెల్ ఏళ్ల తరబడి రహస్యంగా నిఘా పెట్టింది. డజన్ల కొద్దీ ఇంటెలిజెన్స్ పరిశోధకులు అత్యంత రహస్యంగా సాగించిన ఈ ఆపరేషన్‌లో భాగంగా, ఇరాన్ అణు శాస్త్రవేత్తలను ట్రాక్ చేసి, వారిలో తొమ్మిది మందిని హతమార్చినట్లు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడీఎఫ్) శనివారం ప్రకటించింది. ఇరాన్ అణు కార్యక్రమం లక్ష్యంగా శుక్రవారం తెల్లవారుజామున ప్రారంభించిన సైనిక చర్య తొలి దశలోనే ఈ కీలక విజయం సాధించినట్లు వెల్లడించింది. ఈ ఆపరేషన్ వివరాలను వెల్లడిస్తూ, ఇరాన్ అణు ఆశయాలకు ఇది చాలా పెద్ద దెబ్బ అని ఐడీఎఫ్ వివరించింది. హతమైన తొమ్మిది మంది శాస్త్రవేత్తలు ఇరాన్ అణుబాంబు తయారీలో అత్యంత కీలక పాత్ర పోషించారని,



చంపబడిన శాస్త్రవేత్తలు, నిపుణులు అందరూ ఇరాన్ అణు ప్రాజెక్టులో ముఖ్యమైన జ్ఞాన వనరులు. వీరికి అణ్వాయుధాల అభివృద్ధిలో దశాబ్దాల అనుభవం ఉందని సైన్యం తెలిపింది. ఈ దాడుల్లో మరణించిన వారిలో అణు ఇంజనీరింగ్ నిపుణుడు ఫెరెయిదూన్ అబ్బాసీ, భౌతిక శాస్త్రవేత్త మొహమ్మద్ మెహదీ తెహ్రాంచీ, రసాయన ఇంజనీరింగ్ నిపుణుడు అక్బర్ మొతలేబి జాదే, మెటీరియల్స్ ఇంజనీరింగ్ నిపుణుడు సయీద్ బర్జీ, భౌతిక శాస్త్రవేత్త అమీర్ హసన్ ఫఖాహీ, రియాక్టర్ ఫిజిక్స్ నిపుణుడు అబ్ద్ అల్‌హామీద్ మినోషెహ్ర్, భౌతిక శాస్త్రవేత్త మన్సూర్ అస్గరీ, అణు ఇంజనీర్ అహ్మద్ రెజా జోల్ఫాఘరీ దర్యాణీ, మెకానికల్ నిపుణుడు అలీ బఖౌయి కతిరిమీ ఉన్నట్లు గుర్తించారు. వీరిలో చాలా మంది, 2020లో హత్యకు గురైన ఇరాన్ అణు ప్రాజెక్టు పితామహుడుగా పరిగణించబడే దివంగత అణు శాస్త్రవేత్త మొహ్సెన్ ఫక్రిజాదేకు వీరంతా వారసులని ఐడీఎఫ్ పేర్కొంది. శుక్రవారం ఉదయం టెహ్రాన్‌పై జరిపిన వైమానిక దాడుల్లో ఈ శాస్త్రవేత్తలను హతమార్చినట్లు ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది. ఇదే దాడుల్లో ఆరుగురు ఉన్నత స్థాయి అధికారులతో సహా డజన్ల కొద్దీ సీనియర్ సైనిక కమాండర్లు కూడా మరణించినట్లు పేర్కొంది. ఇరాన్ అగ్రశ్రేణి అణు శాస్త్రవేత్తలపై ఏళ్ల తరబడి సాగించిన రహస్య గూఢచర్య సమాచార సేకరణ ఫలితంగానే ఈ దాడులు సాధ్యమయ్యాయని ఐడీఎఫ్ వెల్లడించింది. వర్గీకరించిన, రహస్య ఐడీఎఫ్ ప్రణాళికలో భాగంగా గత ఏడాది కాలంలో మరింత తీవ్రతరం చేసిన లోతైన ఇంటెలిజెన్స్ పరిశోధనల అనంతరమే ఈ శాస్త్రవేత్తల నిర్మూలన సాధ్యమైందని ఐడీఎఫ్ తెలిపింది. డజన్ల కొద్దీ ఇంటెలిజెన్స్ పరిశోధకులు ఇరాన్ అణు వ్యవస్థలోని కీలక వ్యక్తులను ట్రాక్ చేస్తూ సంవత్సరాల తరబడి ఈ రహస్య ఆపరేషన్‌పై పనిచేశారని పేర్కొంది.

# ఎయిర్ ఇండియా విమానాల్లో తనిఖీలు

## భద్రతా ఆడిట్ నిర్వహణకు ఆదేశం!

**న్యూఢిల్లీ, జూన్ 14:** గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిరిండియా విమాన ప్రమాదం ఎన్నో కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపింది. ఈ ఘటనపై యావత్ ప్రపంచం దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తోంది. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ఉండేందుకు ఎయిరిండియా బోర్డు అప్రమత్తమైంది. ఎయిరిండియాకు చెందిన అన్ని విమానాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. విమాన ప్రమాదంలో 274 మంది ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో అంతర్గత ఆడిట్ నిర్వహించాలని ఎయిరిండియా నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. విమానాల కండిషన్, వాటి నిర్వహణ పద్ధతులు, ఇలా వివిధ శాఖలపై సమీక్ష కూడా చేయించడంపై ఎయిరిండియా చైర్మన్, సిఇఒ సిద్ధమయ్యారు. భద్రతా ఆడిట్ నిర్వహణకు ఎయిరిండియా బోర్డును ఆదేశించారని తెలుస్తోంది. అంతేకాకుండా ఈ ఘటనపై మరో విచారణ చేపట్టనుంది. ఉద్యోగుల నైపుణ్యాలను మెరుగుపరచడం, వారికి సమగ్ర శిక్షణ ఇచ్చేందుకు ప్రణాళికలు రూపొందించడంపై దృష్టి పెట్టింది. విమాన ప్రమాదంపై అన్ని దర్యాప్తు సంస్థలకు సహకరిస్తామని ఎయిరిండియా పేర్కొంది. కాగా అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు నుంచి లండన్ బయల్దేరిన ఎయిరిండియా ఫ్లయిట్ నెంబర్ ఎఐ-171 విమానం ఇటీవల కూలిపోయిన సంగతి తెలిసిందే. రన్‌వే నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ప్రమాదానికి గురైంది. మేఘానినగర్ ఘోడాసర్ క్యాంప్ ప్రాంతంలో విమానం ఒక్కసారిగా కూలిపోయింది. ఈ ప్రమాదంలో 274 మంది మృతి చెందారు. అయితే ఈ ప్రమాదంపై స్వయంగా దర్యాప్తు చేపట్టేందుకు ఎయిరిండియా సిద్ధమైంది. ఇలాంటి ప్రమాదాలను నివారించేందుకు సమగ్ర తనిఖీలు చేపడుతోంది.

# మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో ఎన్ఐఎ విస్తృత సోదాలు!

**న్యూఢిల్లీ,జూన్ 14:** మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో జాతీయ దర్యాప్తుసంస్థ ఎన్ఐఎ దాడులు ముమ్మరం చేసింది. నిషేధితసంస్థ హిజబ్ ఉత్ తహ్రీర్(హెచ్‌యుటి) కార్యకలాపాలు ముమ్మరంగా సాగిస్తున్నట్లు సమాచారం అందడంతో దాడులు ముమ్మరం చేసింది. అంతేకాకుండా ముస్లిం యువతను ఉగ్రవాదంవైపు మళ్లిస్తోందన్న ఆరోపణలున్నాయి. భోపాల్‌లోని రెండుప్రాంతాల్లోను, రాజస్థాన్‌లోని ఝలావార్‌లోను దాడులు నిర్వహించింది. దేశవ్యాప్తంగా ఇలాంటి ఉగ్రకార్యకలాపాలు నిర్వహిస్తున్న సంస్థలను కట్టడిచేసే లక్ష్యంతోనే గతనెలలో కొన్ని అనుమానాస్పద సంస్థలపై కేసులు నమోదుచేసి దాడులు సోదాలు ప్రారంభించింది. భారత్‌లోప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాన్ని హింసద్వారా కూలదోయాలన్న బలమైన సిద్ధాంతంతో ఉగ్రవాదాన్ని విస్తృత ప్రచారం చేస్తున్న ఇలాంటి సంస్థలపైనే చర్యలు తీసుకునేందుకు ఎన్ఐఎకు ప్రత్యేక అధికారాలున్నాయి. షరియాలా అధ్వర్యంలోని ఇస్లామిక్ రాజ్య స్థాపన కావాలన్న ఉగ్రవాద సిద్ధాంతాలను సమూలంగా నిర్మూలించే లక్ష్యంతో ఈ దాడులు జరుపుతున్నారు.

### ఇరాన్, ఇజ్రాయెల్ ఉద్రిక్తతల నేపథ్యంలో

# అంతర్జాతీయ విమానసర్వీసుల దారిమళ్లింపు

## సూచనలు జారీచేసిన ఇండిగో, ఎయిరిండియా

**న్యూఢిల్లీ,జూన్ 14:** ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య తీవ్రమవుతున్న ఉద్రిక్తతలు విమాన ప్రయాణాలపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతున్నాయి. భద్రతా కారణాల దృష్ట్యా ఇరాన్ తన గగనతలాన్ని మూసివేయడంతో పొరుగున ఉన్న కొన్ని ప్రాంతాలలో కూడా విమాన రాకపోకలపై ఆంక్షలు విధించారు. ఈ పరిణామాల నేపథ్యంలో భారత్‌కు చెందిన ప్రముఖ విమానయాన సంస్థలు ఎయిర్ ఇండియా, ఇండిగో తమ ప్రయాణికుల కోసం కీలకమైన సూచనలు జారీ చేశాయి. ఇరాన్ సైనిక స్థావరాలపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు చేయడం, దానికి ప్రతిగా ఇరాన్ బాలిస్టిక్ క్షిపణులతో దాడులకు దిగడంతో ఇరు దేశాల మధ్య సంఘర్షణ తీవ్రస్థాయికి చేరింది. ఫలితంగా ఇరాన్, ఇరాక్, జోర్డాన్, ఇజ్రాయెల్ మీదుగా ఉన్న గగనతలాలను మూసివేయాల్సి వచ్చింది. ఇది ఆసియా, యూరప్ మధ్య నడిచే కీలకమైన సుదూర విమాన మార్గాలను ప్రభావితం చేస్తోంది. దీంతో భారత్ నుంచి



పశ్చిమ దేశాలకు వెళ్లే విమాన సర్వీసులకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ముఖ్యంగా అమెరికా, ఉత్తర అమెరికా, యూరప్ వెళ్లే పలు విమానాలను ఎయిర్ ఇండియా దారి మళ్లించింది. గగనతల మూసివేత కారణంగా భద్రతాపరమైన ఆందోళనలతో విమానాలను దారి మళ్లించడం లేదా అవి బయలుదేరిన ప్రాంతానికే తిరిగి వచ్చే అవకాశం ఉందని తెలిపింది. లండన్ హీత్రో నుంచి ముంబయి వస్తున్న విమానాన్ని వియన్నాకు మళ్లించినట్లు సమాచారం. మరోవైపు, ఇండిగో కూడా ప్రయాణికులకు ఒక సూచన జారీ చేసింది. విమానాల మార్గాలను సర్దుబాటు చేయడం వల్ల ప్రయాణ సమయం పెరగవచ్చని, కొన్ని విమానాలు ఆలస్యం కావచ్చని పేర్కొంది. ఈ పరిస్థితుల దృష్ట్యా ప్రయాణికులు ఎయిర్‌పోర్ట్‌కు బయలుదేరే ముందు తమ విమాన ప్రస్తుత స్థితిని ఎప్పటికప్పుడు విమానయాన సంస్థల వెబ్‌సైట్లు లేదా మొబైల్ యాప్‌లలో తనిఖీ చేసుకోవాలని రెండు సంస్థలూ కోరాయి. పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నామని, అవసరమైనప్పుడు తదుపరి సూచనలను జారీ చేస్తామని అధికారులు తెలిపారు. ముఖ్యంగా మధ్యప్రాచ్యం మీదుగా భారత్ నుంచి యూరప్ వెళ్లే ప్రయాణికులపై విమానాల దారి మళ్లింపు, ప్రయాణ సమయం పెరగడం వంటివి గణనీయమైన ప్రభావాన్ని చూపనున్నాయి. ఉద్రిక్తతలు మరింత పెరిగితే, విమానయాన సంస్థలు, ప్రయాణికులు మరిన్ని అంతరాయాలకు సిద్ధంగా ఉండాల్సి వస్తుందని విశ్లేషకులు చెబుతున్నారు.

ఇరాన్ఇజ్రాయెల్ సంఘర్షణ విమాన ప్రయాణాలకు సవాళ్లను విసురుతుండగా ప్రయాణికుల భద్రతను నిర్ధారించడానికి ఎయిర్ ఇండియా, ఇండిగో ముందుజాగ్రత్త చర్యలు తీసుకుంటున్నాయి. ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని, తమ విమానయాన సంస్థల నుంచి వచ్చే తాజా సమాచారాన్ని గమనిస్తూ ఉండాలని సూచించాయి.

# విమాన దుర్ఘటనను తీవ్రంగా పరిగణిస్తున్న కేంద్రమంత్రి

## నా తండ్రి ప్రమాదంలోనే మరణించారు: రామ్మోహన్ నాయుడు

**న్యూఢిల్లీ, జూన్ 14:** అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన దుర్ఘటనను పౌరవిమానయానశాఖ అత్యంత తీవ్రంగా పరిగణిస్తోందని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు తెలిపారు. విమానయాన భద్రతపై శనివారం ఆయన ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. ప్రమాదం జరిగిన వెంటనే ఘటనాస్థలిలో సహాయ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గుజరాత్ ప్రభుత్వం, పౌరవిమానయాన శాఖ సంయుక్తంగా స్పందించినట్లు పేర్కొన్నారు. ఘటన జరిగిన వెంటనే మంటలార్పి మృతదేహాలను అక్కడి నుంచి తరలించాం. దుర్ఘటనపై విచారణకు తక్షణమే అయిదుగురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేశాం. అవసరమైతే మరికొంతమంది



సభ్యులను బృందంలో చేరుస్తాం. ఘటనాస్థలిలో బ్లాక్‌బాక్స్ దొరికింది. దానిని విశ్లేషించిన తర్వాత ఏం జరిగిందనేది పూర్తిగా తెలుస్తుంది. అందులో ఏముందో తెలుసుకునేందుకు మేమూ ఆతృతగా ఎదురుచూస్తున్నాం. దుర్ఘటనలో మరణించిన వారి కుటుంబాల బాధను అర్థం చేసుకోగలను. నా తండ్రి కూడా ప్రమాదంలోనే మరణించారు. ఆ బాధ నాక్కూడా తెలుసు. హోంశాఖ సెక్రెటరీ ఆధ్వర్యంలో మరో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశాం. ప్రత్యేక అధికారులతో, వివిధ రంగాలకు చెందిన నిపుణులతో ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేశాం. సంపూర్ణ దర్యాప్తు జరిపేందుకు ఈ కమిటీ సభ్యులు దోహదపడతారు. నిపుణుల విచారణ పూర్తయిన తర్వాత తగిన సమయంలో మీడియాకు సమాచారమిస్తాం. రెండు నెలల్లోగా విచారణ పూర్తవుతందని భావిస్తున్నాం. అంతేకాకుండా బోయింగ్ 787 సిరీస్‌ను తరచూ తనిఖీలు చేయాలని ఆదేశించామని రామ్మో హన్ నాయుడు మీడియాకు తెలిపారు.

# ఉచిత ఆధార్ అప్‌డేట్ గడువు పొడిగింపు

**న్యూఢిల్లీ,జూన్ 14:** ఆధార్ కార్డు వినియోగదారులకు భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ) ఉపశమనం కలిగించింది. ఆధార్ వివరాలను ఉచితంగా అప్‌డేట్ చేసుకునేందుకు ఇచ్చిన గడువును మరోసారి పొడిగించింది. ఈ ఉచిత సేవలకు వాస్తవానికి శనివారంతో గడువు ముగియాల్సి ఉండగా, దానిని మరో ఏడాది పాటు, అంటే 2026 జూన్ 14వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు యూఐడీఏఐ 'ఎక్స్' వేదికగా ప్రకటించింది. ఆధార్‌ను అప్‌డేట్‌గా ఉంచేందుకు డాక్యుమెంట్లను ఉచితంగా అప్‌లోడ్ చేసుకునే అవకాశాన్ని మరోసారి కల్పిస్తున్నామని, దీనివల్ల లక్షలాది మందికి ప్రయోజనం చేకూరుతుందని యూఐడీఏఐ వెల్లడించింది. ఆధార్ కార్డులోని వివరాలను ఎప్పటికప్పుడు తాజాగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. ఇందుకోసం గుర్తింపు ధృవీకరణ పత్రం (పీఓఐ), చిరునామా ధృవీకరణ పత్రం (పీఓఏ)లను ఆన్‌లైన్‌లో ఉచితంగా అప్‌లోడ్ చేసుకునే సౌకర్యాన్ని కల్పిస్తోంది. వివాహం, ఉన్నత చదువులు లేదా ఉద్యోగ రీత్యా నివాసం మారిన వారికి ఈ అవకాశం ఎంతగానో ఉపయోగపడుతుంది. అలాగే, ఆధార్ కార్డు పొంది పదేళ్లు పూర్తయిన ప్రతి ఒక్కరూ తమ వివరాలను తప్పనిసరిగా అప్‌డేట్ చేసుకోవాలని యూఐడీఏఐ గతంలోనే స్పష్టం చేసింది. ఈ ఉచిత అప్‌డేట్ సేవలను 'మై ఆధార్' పోర్టల్ ద్వారా పొందవచ్చు. గతంలో ఆధార్ కేంద్రాలకు వెళ్లి వివరాలను మార్చుకోవాలంటే రూ. 50 రుసుము చెల్లించాల్సి ఉండేది. ఇప్పుడు ఆన్‌లైన్‌లో ఎటువంటి ఖర్చు లేకుండానే ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చు. ముందుగా యూఐడీఏఐ అధికారిక వెబ్‌సైట్‌లోకి వెళ్లి, మీ ఆధార్ నంబర్‌తో లాగిన్ అవ్వాలి. మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు వచ్చిన ఓటీపీని ఎంటర్ చేసి లాగిన్ అయిన తర్వాత, మీ ప్రస్తుత వివరాలు తెరపై కనిపిస్తాయి. వాటిని ఒకసారి సరిచూసుకుని, ఏవైనా మార్పులు ఉంటే వాటిని సరిచేయాలి. లేదా అన్నీ సరిగ్గా ఉంటే, ఆ వివరాలను ధృవీకరించి 'నెక్స్ట్' బటన్‌పై క్లిక్ చేయాలి. ఆ




తర్వాత, అవసరమైన డాక్యుమెంట్లను డ్రాప్‌డౌన్ జాబితా నుంచి ఎంచుకోవాలి. వాటి స్కాన్ చేసిన కాపీలను అప్‌లోడ్ చేసి, 'సబ్మిట్' బటన్‌పై క్లిక్ చేయాలి. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత మీకు 14 అంకెల 'అప్‌డేట్ రిక్వెస్ట్ నంబర్' (యూఆర్ఎన్) వస్తుంది. ఈ నంబర్‌తో మీ అప్లికేషన్ స్టేటస్‌ను ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చు.



# అసోంలో ఉద్రిక్తత

## ధుబ్రిలో కనిపిస్తే కాల్చివేత ఉత్తర్వులు

**గువాహతి, జూన్ 14:** మతపరమైన ఉద్రిక్తతలు మరింతపెరగడంతో ధుబ్రి ప్రాంతంలో ఇప్పటి వరకూ 38 మందిని అరెస్టు చేసారని, పరిస్థితులను నియంత్రించేందుకు ఆప్రాంతంలో కనిపిస్తే కాల్చివేత ఉత్తర్వులు కూడా జారీచేసామని అసోం ముఖ్యమంత్రి హిమంతబిశ్వశర్మ చెప్పారు. ఇప్పటికే ఆజిల్లా సీనియర్ ఎస్పీ నవీన్‌సింగ్‌ను బదలీచేసామని, హైలా కండి ఎస్ఎస్‌పి లీనా డోలేను ఆయన స్థానంలో నియమించినట్లు చెప్పారు. గొడ్డుమాంసం తల కనిపించిన వివాదానికి సంబంధించి ధుబ్రిలో తీవ్రస్థాయిలో మతవిద్వేషాలు పెరిగిపోయాయి. ఈద్ సందర్భంగా గొడ్డుమాంసం గోవధ జరిగిందన్న అనుమానాలతో ఘర్షణలు చెలరేగాయి. మరుసటిరోజే ఒక దేవాలయం ముందు గోవు తలను ఉంచడంపై ఘర్షణలు పైకిలేచాయి. ఈనెల 9వ తేదీనుంచి నిషేధపుటుత్తర్వులు అమలులో ఉన్నాయని, మరుసటిరోజు సడలించామని, శాంతిభద్రతలు కొంతమేర మెరుగుపడినట్లు చెప్పారు. ధుబ్రి పర్యటనలో శర్మ మాట్లాడుతూ ఎక్కడయినా సరే నిందితులు ఆందోళన కారులు మళ్లీ ఘర్షణలకు పాల్పడితే కనిపిస్తే కాల్చివేత ఉత్తర్వులు జారీచేసినట్లు చెప్పారు.

ధుబ్రిజిల్లా బంగ్లాదేశ్‌కు సరిహద్దులో ఉండటంతో ఘర్షణలకు ఎక్కువ అవకాశం ఉన్నట్లు చెపుతున్నారు. నబిన్ బంగ్లా పేరిట ఒక సంస్థ ఇప్పటికే జిల్లాలో పోస్టర్లు వేసిందని, ధుబ్రి జిల్లాను బంగ్లాదేశ్‌లో విలీనంచేయాలని డిమాండ్‌తో ఈ పోస్టర్లు వెలిసాయన్నారు.

# చైనా పర్యటనకు రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్

**న్యూఢిల్లీ,జూన్ 14:** చైనా భారత్‌ల మధ్య అన్ని రంగాల్లోను పరస్పర సహకారం మరింత పెంపొందించుకోవడంతోపాటు రక్షణరంగంలో మరింతగా బలపడేవిధంగా భారత్ ప్రయత్నాలు ప్రారంభించింది. ఇందులోభాగంగానే రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఈనెల 24,25 తేదీల్లో చైనాలో పర్యటించనున్నారు. 2020లో తూర్పు లడక్‌లో తీవ్రస్థాయిలో జరిగిన సైనికప్రతిష్టంభన తర్వాత మొట్టమొదటిసారి ఉన్నతస్థాయి కేంద్ర మంత్రిత్వప్రతినిధి బృందం చైనాలో పర్యటిస్తోంది. షాంఘై సహకారసంస్థ రక్షణరంగ మంత్రుల సమావేశంలో పాల్గొనేందుకు రాజ్‌నాథ్‌సింగ్ వెలుతున్నారు. ఇందులో భాగంగానే చైనా రక్షణమంత్రి అడ్మిరల్ డాంగ్‌ఝున్‌తో చర్చలు జరుపుతారు. గతంలో రాజ్‌నాథ్ అడ్మిరల్ డాంగ్‌ను వియంటియేన్ లావో పిడిఆర్‌లో కలుసుకున్నారు. గత ఏడాది నవంబరులో ఆసియా రక్షణ మంత్రుల సమావేశంలో లావోపిడిఆర్‌లోనే వీరిమధ్య చర్చలుజరిగాయి. గత ఏడాది అక్టోబరులో ప్రధాని నరేంద్రమోడీ చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌ల మధ్య జరిగిన



అవగాహన భేటీ అనంతరం ఈ బంధం మరింత బలపడుతుందని రక్షణరంగ నిపుణులు పేర్కొంటున్నారు. విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ చైనా ఉపవిదేశాంగమంత్రి సన్ వీడాంగ్‌తో చర్చలుజరిపారు. రెండువైపులా కూడా ద్వైపాక్షిక సంబంధాలను మరింత పటిష్టంచేసుకోవాలనే నిర్ణయాన్ని వెల్లడించారు. ప్రజామోద యోగ్యమైన సంబంధాలు మరింత పటిష్టంచేసుకోవాలని ఈ భేటీలోనే ఇరుదేశాలు నిర్ణయించాయి. ఇందుకు తోడు ఎస్‌సిఒ సదస్సుకు వెళుతున్న రాజ్‌నాథ్ పర్యటనతో ఈ బంధం మరింత బలపడుతుందని అంచనా.

# ఎయిరిండియా పరిహారం రూ.25 లక్షలు

## ఒక్కో ప్రయాణీకుడి కుటుంబానికి తక్షణ చెల్లింపులు

**న్యూఢిల్లీ,జూన్ 14:** అహ్మదాబాద్‌లో కుప్పకూలిన బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానంలో మృతులకు ఎయిరిండియా ప్రత్యేకించి 25 లక్షల రూపాయలు చొప్పున పరిహారం ప్రకటించింది. టాటాగ్రూప్ అందించే కోటిరూపాయల పరిహారానికి అదనంగా ఈ 25 లక్షలు చెల్లిస్తున్నట్లు ప్రకటించింది. ఈ మొత్తం తక్షణ ఉపశమనంగా చేస్తున్నట్లు ఎయిరిండియా ప్రకటించింది. దీనితో ఇపుడు ప్రతి ప్యాసింజర్‌కుటుంబం 1.25 కోట్లపరిహారానికి అర్హులు అవుతారు. అయితే అంతర్జాతీయంగా మాంట్రియల్ ఒప్పందం మేరకు ఎయిరిండియా టాటాసన్స్ కానీ మొత్తం 1.8 కోట్లరూపాయలమేర పరిహారం చెల్లించాల్సి ఉంటుంది. స్పెషల్‌డ్రాయింగ్‌రైట్స్ ప్రకారంచూస్తే ఒక్కో ఎస్ఇడిఆర్‌రూ.120 వంతున లెక్కిస్తారు. ఈపరిహారం మొత్తం మృతిచెందిన ప్రతి ప్రయాణీకుడి కుటుంబానికి చెల్లిస్తారు. టాటాగ్రూప్ ఒక్కో మృతునికి రూ.కోటిరూపాయలుచొప్పున ప్రకటించింది. పరిహారం మొత్తం ఇపుడు 400 కోట్లు దాటుతుంది. అంతర్జాతీయ మాంట్రియల్ ఒప్పందం నరపకారంచూస్తే ఎయిర్‌ఇండియా 377 కోట్లు చెల్లించాలి. క్రూసిబ్బందిని కూడా కలుపుకుంటే పరిహారం మొత్తం 412 కోట్లు దాటుతుందని అంచనాలు వెలువడుతున్నాయి. మృతుల కుటుంబాల ఆర్థిక అవసరాలకు అనుగుణంగా ముందు ఈ పరిహారం ఎలాంటి జాపనయంలేకుండా చెల్లిస్తారు. అడ్వాన్సు చెల్లింపులు 16వేల ఎస్‌డిఆర్‌లు లేదా 18 లక్షలకు తగ్గకుండా ఒక్కో ప్రయాణీకుడి కుటుంబానికి చెల్లిస్తారు. కొనుగోలు సమయంలో విమానం ధరలు 125 మిలియన్ డాలర్లనుంచి 175 మిలియన్ డాలర్లవరకూ ఉంటుంది. భారత కరెన్సీలో చూస్తే 1040 కోట్లనుంచి 1450 కోట్లవరకూ ఉంటుందని అంచనా. ఎయిర్ ఇండియా ప్రస్తుతం 30 డ్రీమ్‌లైనర్లను నడుపుతోంది. 2012 నాటి విమానాలనుంచి ఆధునిక వెర్షన్లవరకూ అన్నింటినీ నడుపుతున్నట్లు



తేలింది. ఇపుడు విమానం పూర్తిగా ధ్వంసం కావడంతో సుమారు 130 మిలియన్ డాలర్లవరకూ నష్టం చేకూరింది. విమానం ఒక్కటే 80 మిలియన్ డాలర్లు అయితే ఆ విమానం కొనుగోలుకోసంచేసిన అప్పులు కూడా 50 మిలియన్ డాలర్లవరకూ ఉంటాయని బీమారంగ నిపుణులు చెపుతున్నారు.

**274కు పెరిగిన మృతులు:** ఎయిరిండియా బోయింగ్ డ్రీమ్‌లైనర్‌ప్రమాదంలో మృతుల సంఖ్య మొత్తంగా 274కి పెరిగింది. వీరిలో 241 మంది విమానప్రయాణీకులు సిబ్బంది కాగా, నివాస సముదాయంలోని ప్రజలు కొందరు మరణించారు. రెండురోజులక్రితం మధ్యాహ్నం 1.38 గంటలకు అహ్మదాబాద్‌నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిరిండియా బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానం బిజె మెడికల్‌కళాశాల భవనంపై కూలిపోయిన సంగతి తెలిసిందే. దుర్ఘటన సమయంలో విమానంలో 230 మంది ప్రయాణీకులు, 12 మంది సిబ్బంది ఉన్నారు. వీరిలో ఒక్కడు మాత్రమే ప్రాణాలతో బయటపడ్డాడు. 241మంది చనిపోయారు. విమానం కూలిన ప్రాంతంలోని బిజె వైద్యకళాశాల మెడికోల వసతిగృహం సముదాయం ధ్వంసం అయింది. తొలుత 24 మంది మృతిచెందారు. ఇపుడు ఆసంఖ్య 33కి పెరిగింది. దీనితో ఈ దుర్ఘటనలో మొత్తం మృతుల సంఖ్య 274కి చేరింది.

# మణిపూర్‌లో భారీగా ఆయుధాలు, సామాగ్రి రికవరీ

**ఇంపాల్,జూన్ 14:** మణిపూర్‌పోలీసులు, భద్రతా దళాలు సుమారుగా 300 తుపాకులు, భారీ ఎత్తున ఆయుధ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఇంపాల్ లోయలోని ఐదు జిల్లాల్లో ఏకకాలంలో జరిపిన దాడులు, తనిఖీల్లో భారీ ఎత్తున మందుగుండు సామగ్రి లభించింది. మొత్తం 328 తుపాకులు రికవరీచేసారు. వీటిలో ఎస్ఎల్ఆర్ 151, ఇన్సాస్65 తుపాకులు, ఇతరత్రా 73, కార్బైన్లుఐదు, ఎంపి5 రైఫిల్స్ రెండు, ఎల్ఎంజి12, ఎకె సిరీస్ రైఫిల్స్ ఆరు, ఆమోఘ్ రైఫిల్స్ రెండు, మోర్టార్ ఒకటి, పిస్టళ్లు ఆరు, బ్యారెల్స్ రెండు, ఎఆర్15 తుపాకి ఒకటి ఫ్లేర్‌గన్స్ రెండు ఉన్నట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర అదనపు డిజిపి లహరి దోర్జి లాతో మాట్లాడుతూ ఇంటెలిజెన్స్ సమాచారంతో పోలీసులు రంగంలోకి దిగి స్వాధీనం చేసుకోగలిగారన్నారు.

# వద్దనుకున్న సీటే కాపాడింది

## బోయింగ్ 11ఎ సీటుపై ఆసక్తికర చర్చ

**అహ్మదాబాద్,జూన్ 14:** సాధారణంగా విమాన ప్రయాణాల్లో సౌకర్యవంతమైన సీటు కోసం అదనంగా డబ్బు చెల్లించడానికి కూడా ప్రయాణికులు సిద్ధపడతారు. బోయింగ్ విమానాల్లో ప్రయాణించే చాలా మంది 11ఏ సీటును అంతగా ఇష్టపడరు. అయితే, అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదం ఈ సీటుపై ఉన్న అభిప్రాయాన్ని పూర్తిగా మార్చేసింది. బోయింగ్ విమానాల్లో 11ఏ సీటును ఇష్టపడకపోవడానికి మూఢనమ్మకమేమీ కారణం కాదు ఈ సీటు విమానం బాడీకి పక్కనే ఉంటుంది కానీ విండో ఉండదు. సరిగ్గా దీని వెనక ఉండే 12ఏ సీటుకు విండో ఉంటుంది. బోయింగ్ 737, 787 వంటి విమానాల్లో క్యాబిన్ ఎయిర్ కండిషనింగ్ వ్యవస్థకు సంబంధించిన డక్ట్ సరిగ్గా 11ఏ సీటు పక్కగా వెళ్తుంది. దీనివల్ల అక్కడ కిటికీ ఏర్పాటు చేయడానికి వీలుండదు. ఇది ఎమర్జెన్సీ మార్గం పక్కన ఉండే సీటే అయినప్పటికీ, ప్రయాణ సమయంలో చిన్న బ్యాగులను కాళ్ల దగ్గర ఉంచుకోవడానికి వీలుకాకపోవడం కూడా కొందరికి అసౌకర్యంగా అనిపిస్తుంది. వస్తువులు తీసుకోవడానికి పదేపదే లేచి నిలబడాల్సి వస్తుంది. అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో ప్రయాణికులు అందరూ మరణించినా 11ఏ సీటులో కూర్చున్న బ్రిటన్ పౌరుడు విశ్వాస్ కుమార్ రమేశ్ మాత్రమే అద్భుత రీతిలో ప్రాణాలతో బయటపడ్డారు. దీనిపై విమానయాన విశ్లేషకుడు గై లీచ్ అభిప్రాయం ప్రకారం ప్రమాద సమయంలో 11ఏ సీటు విమానం నుంచి బయటకు విసిరేయబడి ఉండవచ్చని, అందుకే రమేశ్‌కు తీవ్ర గాయాలు కాలేదన్నారు.

ఈ ఘటనతో ఒకప్పుడు ఎవరూ వద్దనుకున్న 11ఏ సీటు, ఇప్పుడు ఒక అదృష్టానికి ప్రతీకగా మారిందనే చర్చ మొదలైంది.

ఆట

### ఆసియా జిమ్నాస్టిక్స్ ఛాంపియన్‌షిప్స్‌లో..

# ప్రణతికి కాంస్యం



**న్యూఢిల్లీ:** ఆసియా ఆర్టిస్టిక్ జిమ్నాస్టిక్స్ ఛాంపియన్‌షిప్-2025లో భారత్‌కు చెందిన ప్రణతి నాయక్ వాల్ట్‌లో కాంస్య పతకాన్ని గెలుచుకుంది దక్షిణ కొరియాలోని జెచియోన్ జిమ్నాసియంలో శనివారం జరిగిన ఈ ఈవెంట్‌లో చైనాకు చెందిన యిహాన్ జాంగ్ మెదటి స్థానంలోను, వియత్నాంకు చెందిన న్గుయెన్ థి క్విన్హ్ రెండో స్థానంలో నిలిచింది. పశ్చిమ బెంగాల్‌కు చెందిన ప్రణతి అథ్లెట్ మొత్తం 13.466 స్కోరు సాధించి మూడో ప్లేస్ దక్కించుకుంది. దీంతో ప్రణతికి ఆసియా ఆర్టిస్టిక్ జిమ్నాస్టిక్స్ ఛాంపియన్‌షిప్‌లో మూడో కాంస్య పతకం లభించింది. ఈ పోటీలో ఉన్న మరో భారతీయ క్రీడాకారిణి ప్రొటిష్ట సమంత మొత్తం 13.016 స్కోరుతో నాల్గవ స్థానంలో నిలిచి పోడియం స్థానాలకు చేరుకోలేక పోయింది. కాగా ఈ ఈవెంట్‌లో ప్రణతి కాంస్య పతకాన్ని సాధించడంతో, కాంటినెంటల్ ఛాంపియన్‌షిప్‌లలో అత్యధిక పతకాలు సాధించిన భారతీయురాలిగా నిలిచింది, 2016 రియోడి జనీరో ఒలింపిక్స్ స్టార్ దీపా కర్మాకర్ రెండు పతకాలు గెలుచుకున్న రికార్డును అధిగమించింది. గత సంవత్సరం 2024 పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించలేక పోయిన ప్రణతి ఈ సంవత్సరం మంచి ఫామ్‌లో ఉంది. ఫిబ్రవరిలో టర్కీలోని అంటాల్యాలో జరిగిన 2025 సీఏబి ప్రపంచ కప్‌లో ఆమె మూడవ స్థానంలో నిలిచింది.

# వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌గా దక్షిణాఫ్రికా

### 5 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియా చిత్తు




**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికా ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్-2023-25 విజేతగా నిలిచింది. ఫైనల్‌లో ఆస్ట్రేలియా అందించిన 282 పరుగుల లక్ష్యాన్ని ఛేదించిన సౌతాఫ్రికా, ఎట్టకేలకు ఐసీసీ ట్రోఫీల్లో బ్యాడ్ లక్ ముద్రను చెరిపేసుకుంది. ఈ క్రమంలో తొలిసారి డబ్ల్యూటీసీ టైటిల్‌ను దక్షిణాఫ్రికా సొంతం చేసుకుంది. శనివారం సౌతాఫ్రికా డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియాను 5 వికెట్ల తేడాతో ఓడించింది. దీంతో సౌతాఫ్రికా 27 సంవత్సరాల తర్వాత ఐసీసీ టోర్నమెంట్‌ను గెలుచుకుంది. అంతకుముందు సౌతాఫ్రికా జట్టు 1998లో ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకుంది. లండన్‌లోని లార్డ్స్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో 282 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన సౌతాఫ్రికా 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని అందుకుంది. సఫారీ బ్యాటర్లలో ఐడెన్ మార్క్రమ్ (136) పరుగులతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. కెప్టెన్ టెంబా బవుమా (66) హాఫ్ సెంచరీ బాదగా, డేవిడ్ బెడింగ్‌హామ్ (21 నాటౌట్) రాణించాడు. ఆసీస్ బౌలర్లలో మిచెల్ స్టార్క్ మూడు వికెట్లు తీశాడు. పాట్ కమిన్స్, జోష్ హేజిల్‌వుడ్‌లు చెరో ఓ వికెట్ తీశారు.

282 పరుగుల లక్ష్య ఛేదనలో మూడో రోజు ఆట ముగిసే సమయానికి రెండో ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా రెండు వికెట్ల నష్టానికి 213 పరుగులు చేసింది. మార్క్రమ్ (102), బవుమా(65) క్రీజులో ఉన్నారు. దక్షిణాఫ్రికా విజయానికి మరో 69 పరుగులు చేయాల్సి ఉంది. ఈ క్రమంలో విజయమే లక్ష్యంగా నాలుగో రోజు ఆటను 213/2 స్కోరు వద్ద కొనసాగించిన దక్షిణాఫ్రికాకు ఆరంభంలోనే షాక్ తగిలింది. ఓవర్ నైట్ స్కోరుకు మరో పరుగు మాత్రమే జత చేసిన కెప్టెన్ టెంబా బవుమా కమిన్స్ బౌలింగ్‌లో అలెక్స్ కేరీ క్యాచ్ అందుకోవడంతో పెవిలియన్‌కు చేరుకున్నాడు. జట్టు విజయానికి మరో 6 పరుగులు అవసరమైన దశలో మార్క్రమ్, హేజిల్‌వుడ్ బౌలింగ్‌లో ట్రావిస్ హెడ్ క్యాచ్ అందుకోవడంతో ఔట్ అయ్యాడు. మార్క్రమ్, డేవిడ్ బెడింగ్‌హామ్ జోడి ఐదో వికెట్‌కు 35 పరుగులు జోడించారు. వికెట్ కీపర్ కైల్ వెర్రెయిన్ (7 నాటౌట్) జతగా డేవిడ్ బెడింగ్‌హామ్ జట్టుకు విజయాన్ని అందించాడు. ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 212 పరుగులు చేసింది. ఆ తరువాత దక్షిణాఫ్రికా మొదటి ఇన్నింగ్స్‌లో 138 పరుగులకే కుప్పకూలింది. ఆసీస్‌కు 74 పరుగుల ఆధిక్యం లభించింది. రెండో ఇన్నింగ్స్‌లో 207 పరుగులకు ఆసీస్ ఆలౌట్ కాగా, సఫారీల ముందు 282 లక్ష్యం నిలిచింది. ఈ లక్ష్యాన్ని దక్షిణాఫ్రికా ఛేదించి డబ్ల్యూటీసీ విజేతగా నిలిచింది.

# మహిళల హాకీ ప్రో లీగ్‌లో ఆస్ట్రేలియా గెలుపు

### 2-3 తేడాతో భారత్ మహిళా జట్టు ఓటమి



న్యూఢిల్లీ: ఎన్ఐహెచ్ మహిళల ప్రో లీగ్‌లో భారత్ మహిళా హాకీ జట్టు ఓటమి పాలైంది. భారత్ జట్టు ఆస్ట్రేలియాపై ధైర్యంగా పోడాడినా ఫలితం లేకుండా పోయింది. ఈ లీగ్ మ్యాచ్‌లో టీమిండియా 2-3 తేడాతో పరాజయం చెందింది. లండన్‌లో శనివారం జరిగిన మ్యాచ్‌లో కోర్ట్నీ స్కోనెల్ (16వ నిముషం), లెక్సీ పికరింగ్ (26వ నిముషం) ఫీల్డ్ గోల్స్, టాటమ్ స్టీవర్ట్ (35వ నిముషం) పెనాల్టీ స్ట్రోక్ కన్వర్షన్ ద్వారా ఆస్ట్రేలియా 3-0 ఆధిక్యంలో నిలిచింది. అయితే దీపిక, నేహా రెండు పెనాల్టీ కార్నర్ గోల్స్ చేయడం ద్వారా ఎండ్స్ మారిన తర్వాత భారత్ తిరిగి పుంజుకుంది. భారత్ ప్లేయర్లు ప్రారంభంలోనే గోల్స్ మార్చిడికి ప్రయత్నించినప్పటికీ దృఢమైన ఆస్ట్రేలియన్ రక్షణను ఛేదించడంలో విఫలమైంది. 9వ నిముషంలో ఆస్ట్రేలియాకు తొలి పెనాల్టీ కార్నర్ లభించినా, కానీ భారత్ దాన్ని గట్టిగా అడ్డుకుంది. 13వ నిముషంలో ఆస్ట్రేలియా కీపర్ అలీషా పవర్ చేసిన అద్భుతమైన డబుల్ సేవ్ ద్వారా భారత్ గోల్ చేయడంలో వెనుకబడింది. రెండవ క్వార్టర్ ప్రారంభమైన ఒక నిముషంలో భారత్ చేసిన డిఫెన్సివ్ లాప్ తర్వాత స్కోనెల్ గోల్ చేశాడు. 6 నిముషాల తర్వాత పికరింగ్ గోల్ చేయడంతో ఆసిస్ ఆధిక్యం రెట్టింపైంది. మొదటి, రెండు క్వార్టర్లలో ఆసిస్ 2-0తో ఆధిక్యాన్ని పొందింది. మూడో క్వార్టర్ ప్రారంభైన 5 నిముషాల్లో ఆస్ట్రేలియా పెనాల్టీ కార్నర్‌ను సాధించడంతో స్కోరు 3-0కు చేరింది. అయితే చివరి క్వార్టర్‌లో భారత్‌కు చెందిన దీపిక ఆస్ట్రేలియాపై తీవ్రంగా వత్తిడి తెచ్చి, వారి మొదటి పెనాల్టీ కార్నర్ నుండి ఆధిక్యాన్ని తగ్గించింది. చివరిగా గోల్ చేసిన 8 నిముషాల తర్వాత భారత్‌కు మరో పెనాల్టీ కార్నర్ లభించడంతో 3-2కు స్కోరు చేసింది. ఈసారి నేహా రీబౌండ్ ద్వారా గోల్ చేసింది. సమయానికి 2 నిముషాల ముందు పెనాల్టీ కార్నర్ ద్వారా గోల్‌ను సమం చేసే గొప్ప అవకాశం వచ్చినా భారత్ దాన్ని వృధా చేసుకుంది.

### పురుషుల హాకీ ప్రో లీగ్‌లో వరుసగా ఐదోసారి

# భారత్ ఓటమి

### 2-3 తేడాతో ఆస్ట్రేలియా గెలుపు



**న్యూఢిల్లీ:** ఎఫ్ఐహెచ్ హాకీ ప్రో లీగ్ 2024-25 యూరోపియన్ లెగ్ తొలి మ్యాచ్‌లో వరుసగా ఐదోసారి భారత్ ఓటమి చెందింది. బెల్జియంలోని అంట్వెర్ప్ వేదికగా శనివారం జరిగిన తొలి మ్యాచ్‌లో భారత్ పురుషుల జట్టు 2-3 తేడాతో తన చిరకాల ప్రత్యర్థి ఆస్ట్రేలియా చేతిలో పరాభం చెందింది. అంతకు ముందు వరుసగా నాలుగు పరాజయాలు మూటగట్టుకున్న టీమిండియా తాజాగా మరోసారి ఓటమి పాలైంది. మ్యాచ్ ప్రారంభంలో ఆస్ట్రేలియామొదటి 5 నిమిషాల్లోనే ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. మొదటిక్వార్టర్‌లో ఆస్ట్రేలియా దూకుడుగా కనిపించినప్పటికీ, భారత డిఫెన్స్ మంచి మ్యాన్‌మార్కింగ్‌ను ప్రదర్శించి, ప్రత్యర్థికి ఎటువంటి అవకాశం ఇవ్వలేదు. 8వ నిముషంలో 1-0తో భారత్‌కు తొలి ఆధిక్యాన్ని అందించాడు. రెండు జట్ల నుండి ఎండ్ టు ఎండ్ దాడితో భారత్ స్వల్ప ఆధిక్యంతో మొదటి అర్ధభాగం ముగిసింది. 35వ నిముషంలో అభిషేక్ బ్రేస్ గోల్స్‌తో భారత్ ఆధిక్యాన్ని రెట్టింపు చేయడంతో 2-0 స్కోరు నమోదైంది. అయితే 42వ నిముషంలో నాథన్ ఎఫ్రామస్ సులభంగా గోల్ చేసి లోటును 1కి తగ్గించడంతో మూడో క్వార్టర్ ముగిసే సమయానికి ఆస్ట్రేలియా 2-1కి చేరుకుంది. 55వ నిముషంలో జో రింటాలా సూరజ్‌పై శక్తివంతమైన డ్రాగ్‌ఫ్లిక్ కొట్టడంతో ఆస్ట్రేలియా తన ఆరో ప్రయత్నంలో పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మార్చుకోవడంతో స్కోరు 2-2తో సమమైంది. ఇదే స్ఫూర్తితో 60వ నిముషంలో హేవార్డ్ పెనాల్టీ కార్నర్‌లో టామ్ క్రెయింగ్ చైసిన కీలకమైన డిఫ్లెక్షన్ సూరజ్ కార్కెరాను ఔట్ చేసి, చివరి నిముషంలో ఆస్ట్రేలియాకు 2-3తో ఆధిక్యాన్ని అందించాడు.

# తొలిసారి జైపూర్ విజయం

### 8-7 తేడాతో ఢిల్లీ ఓటమి.. హైదరాబాద్ అమ్మాయి శ్రీజ అద్భుత ప్రదర్శన



**న్యూఢిల్లీ:** దబాంగ్ ఢిల్లీని ఓడించి జైపూర్ పేట్రియాట్స్ తొలిసారిగా అల్టిమేట్ టేబుల్ టెన్నిస్ గ్రాండ్ ఫైనల్‌కు చేరుకుంది. శనివారం జరిగిన చివరి గేమ్‌లో హైదరాబాద్ అమ్మాయి అకుల శ్రీజ అద్భుతమైన ప్రదర్శన చేయడంతో జైపూర్ విజయం సాధించింది. భారత స్టార్ శ్రీజ తన అజేయంగా ఆటను కొనసాగించగా, రైజింగ్ స్టార్ యశాంష్ మాలిక్ ఢిల్లీ కెప్టెన్ సత్యన్ జ్ఞానశేఖరన్‌ను దెబ్బతీశాడు. ఫలితంగా జైపూర్ పేట్రియాట్స్ దబాంగ్ ఢిల్లీ టీటీసీపై 8-7 తేడాతో ఉత్కంఠభరితమైన విజయంతో అల్టిమేట్ టేబుల్ టెన్నిస్ సీజన్ 6 గ్రాండ్ ఫైనల్‌కు చేరుకుంది. కాగా యషాన్ష్ ఢిల్లీ కెప్టెన్ సత్యన్‌పై 2-1 తేడాతో విజయం సాధించి అతిపెద్ద సంచ లనాన్ని సృష్టించగా, శ్రీజ చివరి మ్యాచ్‌లో దియా చిటాలేపై స్వల్ప తేడాతో విజయాన్ని నమోదు చేసింది. సెమీఫైనల్‌లో జైపూర్ పేట్రియాట్స్ తొలి రౌండ్‌ను గెలుచుకుంది. కనక్ ఝా 2-1 తేడాతో ఇజాక్ క్వెక్‌పై విజయం సాధించి, తన తొలి రోజు ఓటమికి ప్రతీకారం తీర్చుకున్నాడు. క్వెక్ తొలి ఆటను 11-7తో కైవసం చేసుకుని ఆరంభ వేగాన్ని నియంత్రించాడు. కానీ ఝా గోల్డెన్ పాయింట్‌లో ఫోర్‌హ్యాండ్ విజేతతో ఉత్కంఠభరితమైన రెండవ గేమ్‌ను సాధించి, నిర్ణయాత్మక ఆటను పూర్తి చేశాడు. ఫామ్‌లో ఉన్న బ్రిట్ ఈర్లాండ్ ఇచ్చిన బలమైన ఆరంభాన్ని అధిగమించి 2-1 తేడాతో గెలిచిన మరియా జియావో ద్వారా ఢిల్లీ త్వరగా సమం చేసింది. ఆ తర్వాత ఢిల్లీ ద్వయం సత్యన్ మరియు జియావో జీత్ చంద్ర మరియు ఈర్లాండ్‌లను ఓడించి తమ జట్టును ముందుకు తీసుకెళ్లే యత్నం చేశాడు. గోల్డెన్ పాయింట్‌పై గెలిచేందుకు ఓపెనర్‌లో మూడు గేమ్ పాయింట్లను సేవ్ చేసిన తర్వాత, రెండవ గేమ్‌లో మళ్ళీ వెనుకబడి 11-9 తేడాతో ఆ జట్టును కైవసం చేసుకున్నాడు. మూడవ గేమ్‌లో సత్యన్ 11-6 తేడాతో విజయం సాధించి, టైను 6-6తో సమం చేశాడు. అత్యంత ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో, దియా 1-5 తేడాతో వెనుకబడినప్పటికీ, శ్రీజ తొలి గేమ్‌ను 11-9 తేడాతో కైవసం చేసుకుంది. దబాంగ్ ఢిల్లీ టీటీసీ ఆశలు సజావుగా సాగుతుండగా, దియా 2వ గేమ్‌లో 11-6 తేడాతో బలమైన విజయం సాధించింది. చివరి గేమ్ హోరాహోరీగా సాగింది, ఇద్దరు ప్యాడర్లు 8-8తో సమంగా నిలిచారు, ఆ తర్వాత శ్రీజ జైపూర్‌ను ఫైనల్‌కు చేరుకునేలా చేసింది.

# తగ్గేదేలే అంటున్న పసిడి ధరలు..

**ముంబై, జూన్ 14:** ఇజ్రాయెల్-ఇరాన్ ఉద్రిక్తతల మధ్య బంగారం ధరలు పెరిగాయి. గత మూడు నాలుగు రోజులుగా ఎగబాకుతున్నాయి బంగారం ధరలు. శనివారం ధరలు కూడా పెరుగుతూనే ఉన్నాయి. జూన్ 13న ఉన్న ధరలతో పోలిస్తే జూన్ 14న ఉదయం6 గంటల సమయానికి దాదాపు తులం బంగారంపై ఏకంగా 2 వేల రూపాయలకునే పెరిగింది. ఇరాన్‌పై ఇజ్రాయెల్ సైనిక దాడి తర్వాత పెరుగుతున్న ఉద్రిక్తతల మధ్య దేశ రాజధానిలో బంగారం రూ.2,200 పెరిగి రికార్డు స్థాయిలో 10 గ్రాములకు రూ. 1,01,680కి చేరుకుంది. 10 గ్రాములకు రూ. లక్ష దాటిన తర్వాత ఇప్పుడు ప్రశ్న ఏమిటంటే, రాబోయే 12నెలల్లో బంగారం 1.25లక్షలకు పెరుగుతుందా లేదా అంతకంటే ఎక్కువ ఉంటుందా? 12 నెలల్లో బంగారం ధర ఎంత ఉంటుందో బులియన్ మార్కెట్ నిపుణుల ద్వారా తెలుసుకుందాం. దేశీయ ఫ్యూచర్స్ మార్కెట్ మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో బంగారం ధరలు చారిత్రాత్మక రికార్డును సృష్టించాయి. మొదటిసారిగా బంగారం 10 గ్రాములకు రూ.1,00,000 స్థాయిని దాటింది. ఇది ఇప్పటివరకు అత్యంత వేగవంతమైన, అతిపెద్ద పెరుగుదలగా పరిగణిస్తున్నారు నిపుణులు. ఈ పెరుగుదల వెనుక అంతర్జాతీయ పరిణామాలు, ఆర్థిక సూచికలు ముఖ్యమైన పాత్ర పోషించాయి. ముఖ్యంగా ఇరాన్ అణు కేంద్రంపై ఇజ్రాయెల్ దాడి తర్వాత మధ్యప్రాచ్యంలో పెరుగుతున్న ఉద్రిక్తతల కారణంగా ప్రపంచ మార్కెట్లలో చాలా అనిశ్చితి నెలకొంది. అటువంటి సమయాల్లో పెట్టుబడిదారులు సురక్షితమైన పెట్టుబడి ఎంపికల వైపు మొగ్గు చూపుతారు. బంగారాన్ని ఎల్లప్పుడూ సురక్షితమైన స్వర్గధామంగా పరిగణిస్తారు. దీని కారణంగా బంగారం డిమాండ్‌లో అకస్మాత్తుగా పెరుగుదల కనిపించింది. ఇది ధరల పెరుగుదలకు దారితీసింది. దీనితో పాటు అమెరికాలో విడుదలైన తాజా ద్రవ్యోల్బణ గణాంకాలు ఊహించిన దానికంటే తక్కువగా ఉన్నాయి. దీని వలన ఫెడరల్ రిజర్వ్ భవిష్యత్తులో వడ్డీ రేట్లను తగ్గించవచ్చనే ఊహాగానాలు వచ్చాయి. వడ్డీ రేట్లలో కోత డాలర్‌ను బలహీనపరుస్తుంది.



# ఐఆర్‌సిటిసి ఖాతాకు ఆధార్ లింక్ చేయాల్సిందే..




**ముంబై, జూన్ 14:** మీరు ఐఆర్‌సిటిసి నుండి రైలు టిక్కెట్లు బుక్ చేసుకుంటే ఈ వార్త మీకు చాలా ముఖ్యమైనది. తత్కాల్ టికెట్ బుకింగ్ విషయంలో రైల్వేలు పెద్ద మార్పులు చేశాయి. రైల్వే ప్రతినిధి దిలీప్ కుమార్ మాట్లాడుతూ, ఇప్పుడు ఐఆర్‌సిటిసి ఖాతాను ఆధార్‌తో అనుసంధానించి ధృవీకరించిన ప్రయాణికులు మాత్రమే తత్కాల్ టిక్కెట్లను బుక్ చేసుకోవచ్చు. జూలై 1, 2025 నుండి తత్కాల్ టిక్కెట్లను ఆధార్ ధృవీకరించబడిన ఖాతాల నుండి మాత్రమే బుక్ చేసుకోవచ్చు. జూలై 15 నుండి బుకింగ్ సమయంలో ఒటిపి ఆధారిత వ్యవస్థ అమలు చేస్తారు. మీ ఆధార్ లింక్ చేయబడిన మొబైల్ నంబర్‌కు వచ్చిన ఒటిపిని సిస్టమ్‌లోకి నమోదు చేసినప్పుడు మాత్రమే టికెట్ బుక్ ఉత్పత్తి అవుతుంది. టికెట్ కౌంటర్లలో కూడా ఇదే ఒటిపి ధృవీకరణ వ్యవస్థ అమలు చేయనున్నారు. కౌంటర్ నుండి టికెట్ కొనుగోలు చేసేటప్పుడు ఆధార్ లింక్ చేయబడిన మొబైల్ నంబర్‌కు ఒటిపి అందుతుంది. మీ ఆధార్ నంబర్‌ను మీ ఐఆర్‌సిటిసి ఖాతాకు ఎలా లింక్ చేయాలో దశలవారీగా తెలుసుకుందాం. ముందుగా ఐఆర్‌సిటిసి వెబ్‌సైట్ ఓపెన్ చేసి మీ యూజర్‌నేమ్, పాస్‌వర్డ్‌ను నమోదు చేయడం ద్వారా లాగిన్ అవ్వండి. మీ ప్రొఫైల్ లేదా ఖాతా విభాగంలో మై అకౌంట్ ఆప్షన్‌ను ఎంచుకోండి. మై అకౌంట్‌లోకి వెళ్లి లింక్ యువర్ ఆధార్ లేదా ఆథంటికేట్ యూజర్ ఆప్షన్ పై క్లిక్ చేయండి. మీరు ఆధార్ నంబర్ లేదా వర్చువల్ ఐడి, పేరు (ఆధార్ లో ఉన్నట్లు) నమోదు చేయవలసిన చోట కొత్త పేజీ తెరుచుకుంటుంది. తత్కాల్ టికెట్ బుకింగ్ మరొక నియమం మార్చింది. ఎసి క్లాస్ బుకింగ్ ఉదయం 10 గంటలకు ప్రారంభమైతే, ఏ ఏజెంట్ కూడా మొదటి 30 నిమిషాలు (అంటే 10:00 నుండి 10:30 వరకు)టిక్కెట్లు బుక్ చేసుకోలేరు. ఈ సమయం సాధారణ ప్రయాణికులకు మాత్రమే. గతంలో ఈ సమయం 10 నిమిషాలు మాత్రమే ఉండేది. అదేవిధంగా ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే నాన్‌ఏసీ క్లాస్ బుకింగ్‌లో 11:00 నుండి 11:30 వరకు సమయం వ్యక్తిగత ప్రయాణికులకు మాత్రమే కేటాయిస్తారు. ఈ సమయంలో ఏజెంట్లు టిక్కెట్లు బుక్ చేసుకోలేరు.

# బంగారం బాటలోనే వెండి..




**ముంబై, జూన్ 14:** వెండి ధర ఇటీవల 13 సంవత్సరాల గరిష్ట స్థాయికి చేరుకుంది. 2025లో ఇప్పటివరకు పెట్టుబడిదారులకు ఊహించని రాబడిని అందించింది. పెరుగుతున్న పారిశ్రామిక డిమాండ్, సురక్షితమైన ఆకర్షణ, భౌగోళిక రాజకీయ అనిశ్చితులు వంటి అనేక అంశాలు ఈ పెరుగుదలకు కారణమని నిపుణులు చెబుతున్నారు. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల సమయంలో వెండి కొంతవరకు బంగారంతో పాటు సురక్షితమైన పెట్టుబడికి ఎంపికగా ఉంటుంది. ప్రస్తుతం బంగారం కూడా రికార్డు స్థాయికి చేరుకుంది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.లక్ష మార్కును తాకింది. ఇటీవల వెండి ధరల పెరుగుదల రిటైల్ పెట్టుబడిదారులను ఆకర్షించిందని, అలాగే వెండి నిధులలోకి పెట్టుబడులు పెరిగాయని నిపుణులు చెబుతున్నారు. సిల్వర్ ఈటీఎఫ్‌లు, సిల్వర్ ఎఫ్ఓఎఫ్‌లు వంటి నిధులు భౌతిక యాజమాన్యం లేకుండా వెండిలో పెట్టుబడి పెట్టడానికి అనుకూలమైన మార్గాన్ని అందిస్తున్నాయని చెబుతున్నారు. ముంబైలో వెండి ధర కిలోకు రూ.1,08,900గా ఉంది. గత రెండు వారాల్లో వెండి ధర దాదాపు 9శాతం పెరిగి, కిలోకు రూ.1 లక్ష నుంచి రూ.1.09 లక్షలకు చేరుకుంది. అలాగే వెండి ఫ్యూచర్స్ 36 డాలర్ల వద్ద ట్రేడవుతున్నాయి. ముఖ్యంగా సౌరశక్తి, ఎలక్ట్రానిక్స్‌లో బలమైన పారిశ్రామిక డిమాండ్, నిరంతర సరఫరా లోటు, ప్రపంచ అనిశ్చితుల మధ్య విలువైన లోహాల వైపు పెట్టుబడిదారుల మనోభావాలు మారడం వంటి అంశాల కలయిక వల్ల రేట్లు పెరుగుతున్నాయని చెబుతున్నారు. ఈ కాలంలో పెట్టుబడిదారులు జాగ్రత్తగా ఉండాలని నిపుణులు సలహా ఇస్తున్నారు. ప్రస్తుత వెండి ధరలు 13 సంవత్సరాల గరిష్ట స్థాయిలో ఉన్నాయని ఈ స్థాయిల్లో పెట్టుబడి పెట్టడం వల్ల అవకాశా లు, నష్టాలు రెండూ ఉంటాయనే గమనించాలని సూచిస్తున్నారు. ప్రస్తుత మార్కెట్ వాతావరణం, పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, డిమాండ్ సరఫరా పరిమితులు, పెరుగుతున్న పారిశ్రామిక డిమాండ్, ద్రవ్యోల్బణ ఆందోళనలు, దీర్ఘకాలంలో వెండి ధరల పెరుగు దలకు మద్దతు ఇస్తాయని నిపుణులు చెబుతు న్నారు. అంచనాలు సాను కూలంగా ఉన్నా లాభాల విషయంలో జాగ్రత్త వహించాల్సిన అవసరం ఉందని వివరిస్తున్నారు.

# మార్కెట్‌కు కొత్త 'ఇవి' స్కూటర్లు..

**ముంబై, జూన్ 14:** కొత్త ఎలక్ట్రిక్ స్టార్టప్‌లు మాత్రమే కాదు.. పెద్ద ఆటో కంపెనీలు కూడా కొత్త మోడళ్లతో ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన విభాగంలో సందడి చేస్తున్నాయి. ఒకటి లేదా రెండు కాదు, నాలుగు కొత్త ఎలక్ట్రిక్ స్కూటర్లు త్వరలో భారత మార్కెట్లోకి ప్రవేశించబోతున్నాయి. ప్రస్తుతం ఎలక్ట్రిక్ వాహనాల హవా కొనసాగుతున్న నేపథ్యంలో కంపెనీలు సరికొత్త మోడళ్లతో ఈవీలను అందుబాటులోకి తీసుకువస్తున్నాయి. ఈ మోడల్స్ ఏవి, అవి ఎప్పుడు మార్కెట్లోకి విడుదల అవుతాయని తెలుసుకుందాం. హోండా తన మొదటి ఎలక్ట్రిక్ స్కూటర్‌ను లాంచ్ చేసినప్పుడు సుజుకి ఎలా వెనుకబడి ఉంటుంది. అందుకే సుజుకి కూడా ఒక అడుగు ముందుకేసింది. ఇది కాకుండా ఈ స్కూటర్ గరిష్ట వేగం గంటకు 71 కి.మీ. హీరో మోటోకార్ప్ ఈ కొత్త ఎలక్ట్రిక్ స్కూటర్ వచ్చే నెల జూలై 1న లాంచ్ కానుంది. ఈ స్కూటర్‌ను చిన్న గినీగి డిస్‌ప్లే, 12 అంగుళాల చక్రాలతో లాంచ్ చేయవచ్చు. ఈ స్కూటర్ వి2 మోడల్ మాదిరిగానే బ్యాటరీ ఎంపికను కలిగి ఉంటుందని భావిస్తున్నారు. కానీ ప్రస్తుతం కంపెనీ దీనిని ఎలాంటి వివరాలు ధృవీకరించలేదు. బజాజ్ చేతక్ చౌక వేరియంట్ నివేదికల ప్రకారం.. బజాజ్ త్వరలో భారత దేశంలో కస్టమర్ల కోసం సరసమైన ఎలక్ట్రిక్ స్కూటర్లను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తోంది. కంపెనీ ఈ రాబోయే స్కూటర్ 3503 వేరియంట్ కంటే చౌకగా ఉండవచ్చు. ఈ కొత్త స్కూటర్ కంపెనీ బెస్ట్ సెల్లింగ్ వేరియంట్ అయిన చేతక్ 2903 ఆధారంగా ఉండ వచ్చని తెలుస్తోంది. స్కూటర్ కస్టమర్లలో బాగా ప్రాచుర్యం పొందింది. ఇప్పుడు కంపెనీ ఈ మోడల్ కంటే చౌకైన స్కూటర్‌ను మార్కెట్లోకి విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తోంది. కంపెనీ రాబోయే స్కూటర్ పేరు ఆర్బిటర్ కావచ్చు.



## వాణిజ్యం

# వరల్డ్ బిలియనీర్లలో రెండోస్థానం కోల్పోయిన జెఫ్ బెజోస్

**వాషింగ్టన్, జూన్ 14:** అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ ప్రపంచ కుబేరుల జాబితాలో రెండో స్థానాన్ని కోల్పోయారు. ఆ స్థానాన్ని ఒరాకిల్ సహ వ్యవస్థాపకుడు లారీ ఎల్లిసన్ సొంతం చేసుకున్నారు. 243 బిలియన్ డాలర్ల సంపదతో ఎల్లిసన్ రెండో ధనవంతుడిగా నిలిచారు. ఈ విషయాన్ని ఫోర్బ్స్ వరల్డ్ బిలియనీర్స్ జాబితాలో తెలిపింది. మేతో ముగిసిన త్రైమాసికంలో ఒరాకిల్ అంచనాలను మించి ఆదాయం, లాభాలు సాధించింది. మెరుగైన వృద్ధిని సొంతం చేసుకుంది. దీంతో కంపెనీ షేర్లు పుంజుకున్నాయి. గురువారం ట్రేడింగ్ సెషన్‌లో ఏకంగా 13 శాతం పెరిగి, మొదటిసారిగా 200 డాలర్లకు చేరాయి. ఒక్క రోజులో ఎల్లిసన్ సంపద 26 బిలియన్ డాలర్లు పెరిగింది. దీంతో ఆయన మొత్తం సంపద 243 బిలియన్ డాలర్లకు చేరింది. ఫోర్బ్స్ వరల్డ్ బిలియనీర్స్ జాబితా ప్రకారం.. బెజోస్ సంపద 228 బిలియన్ డాలర్లు, మెటా సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్ సంపద 239 బిలియన్ డాలర్లుగా ఉంది. వీరిని అధిగమించి ఎల్లిసన్ రెండో స్థానం సొంతం చేసుకున్నారు. ఈ జాబితాలో టెస్లా అధినేత ఎలాన్ మస్క్ 407 బిలియన్ డాలర్లతో అగ్రస్థానంలో కొనసాగుతున్నారు.



# ఈక్విటీ మార్కెట్లో ఐపిఒల సందడి

**ముంబై, జూన్ 14:** దలాల్ స్ట్రీట్‌లో ఐపీఓల సందడి కొనసాగుతోంది. స్టాక్ మార్కెట్ నుంచి నిధులు సమీకరించేందుకు వచ్చే వారంలో ఆరు కంపెనీలు పబ్లిక్ ఇష్యూకి వస్తున్నాయి. ప్రధాన బోర్డు నుంచి ఒక కంపెనీ, ఎస్ఎంఈ విభాగం నుంచి ఐదు సంస్థలురానున్నాయి. ఇక ఇప్పటికే సబ్‌స్క్రిప్షన్ పూర్తి చేసుకున్న ఐదు కంపెనీలు వచ్చే వారంలో లిస్ట్ కానున్నాయి. అరిస్ఇన్‌ఫ్రా సొల్యూషన్స్ ప్రధాన బోర్డు నుంచి అరిస్ఇన్‌ఫ్రా సొల్యూషన్స్ పబ్లిక్ ఇష్యూకి వస్తోంది. ఈ ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ జూన్ 18న ప్రారంభమైన 20న ముగుస్తుంది. ధరల శ్రేణి రూ.2102.22గా కంపెనీ నిర్ణయించింది. ఐపీఓ ద్వారా రూ.499.60 కోట్లు సమీకరించాలని భావి స్తోంది. జేఎం ఫైనాన్షియల్, ఐఐఎఫ్ఎల్ క్యాపిటల్ సర్వీ సెస్, నువామా వెల్త్ మేనేజ్‌మెంట్ బుక్ రన్నింగ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నారు. పాటిల్ ఆటోమేషన్ ఎస్ఎంఈ విభాగం నుంచి పాటిల్ ఆటోమేషన్ ఐపీఓకు వస్తోంది. పబ్లిక్ ఇష్యూ ద్వారా మొత్తం రూ.69.61 కోట్లు సమీకరించాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రక్రియ మొత్తం తాజా షేర్ల జారీ ద్వారా నిర్వహించనుంది. 58 లక్షల షేర్లు జారీ చేయనుంది. ధరల శ్రేణి రూ.114-120గా నిర్ణయించారు. ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ జూన్ 16న ప్రారంభమై 18న ముగియనుంది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.